నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
బుధవారం
3-4-2024
పేజీలు 21
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

## స్టీల్‌ప్లాంట్‌లో రూ. 23.129 కోట్ల
# విక్రయాల టర్నోవర్
### డోర్-డెలివరీ పద్ధతిలో 90 వేల టన్నుల స్టీల్ పంపిణీ
### స్టీల్ సీఎండీ అతుల్ భట్ వెల్లడి



విశాఖపట్నం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్ :విశాఖ స్టీల్ ప్లాంట్‌లో గత ఆర్థిక సంవత్సరం ఉద్యోగులు చూపిన అద్భుత ప్రదర్శనతో అమ్మకాలు గణనీయంగా పెరిగాయని రాష్ట్రీయ ఇస్పాత్ నిగాం లిమిటెడ్ ఛైర్మన్-కమ్-మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ భట్ మంగళవారం తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం లో 7,30,000 టన్నుల వైర్ రాడ్ కాయిల్స్ (గత సంవత్సరంతో పోలిస్తే ఇది 43% వృద్ధి) మరియు 5,08,000 టన్నుల స్ట్రక్చరల్స్ ( గత సంవత్సరం ఇదే సమాయంతో పోలిస్తే 11 వృద్ధి) అమ్మకాలను నమోదు చేసిందని స్పష్టం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం లో సాధించిన 13,24, 000 టన్నుల విలువ ఆధారిత ఉక్కు అమ్మకాలు "ప్రారంభం నుండి ఏ ఆర్థిక సంవత్సరానికైనా ఇదే వేల్యూ ఆధారిత ఉక్కు అత్యుత్తమ విక్రయాలు (" ఇది దేశీయ విక్రయాలలో 31% భాగం మరియు ఒక గత సంవత్సరం ఇదే సమాయంతో పోలిస్తే (2022-23 ఆర్థిక సంవత్సరం కంటే మిగతా 2లో

# టీడీపీలోనే శ్రీభరత్‌పై నిరసన గళం
### లోలోన అంతర్మథనంలో పార్టీ శ్రేణులు లోకల్..నాన్ లోకల్‌పై ఫోకస్



**విశాఖపట్నం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్ :** టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్‌పై నిరసన గళం పెల్లుబుకుతోంది. టీడీ పీలో శ్రేణుల్లోనే ఆయనపై భిన్న స్వరాలు వినిపిస్తు న్నాయి. ఎక్కడి నుంచో వచ్చి విశాఖలో రాజకీయం చేయడం ఏంటంటూ పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఎన్నికల వేళ టీడీపీ శిబిరంలో ఉత్సాహం సంగతి దేవుడెరుగు...అసలు ఈయన గెలుస్తాడా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత ఎన్నికల్లో ఓటమి చవి చూసిన ఈయన తాజాగా కూడా ఆనాటి తప్పిదాలను సరి చేసుకోకుండా పార్టీ నేతలను దూరం పెట్టడంపై ఆయన సొంత అనుచరగణమే మండిఎడుతు న్నారు. లోకల్ ...నాన్ లోకల్ అం టూ రెండు వర్గాలుగా విడిపోయి టీడీపీకి ఈ ఎన్నికల్లో ఎసరు పెట్టేలా దారులు వెతుకుతున్నారు. విశాఖ ఎంపీ బరిలో గీతం విద్యా సంస్థల అధినేత ఎం. శ్రీ భరత్ ఉన్నారు. ఈయనకు పార్టీలో ఎలాంటి అనుబ వనం లేకపోయినా ఆయన తాత ఎంవీవీఎస్ మూర్తి, సినీ నటుడు బాల కృష్ణ మిగతా 2లో

## ఎన్నికల్లో దివ్యాంగులకు
# ప్రత్యేక సౌకర్యాలు
### సదుపాయాల కల్పనకు సాక్ష్యం యాప్-బ్రెయిలీలో నమూనా బ్యాలెట్ పేపర్, ఓటర్ స్లిప్పులు-జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



2 లో

## సముద్రంలో గల్లంతైన
# ఆరుగురు మత్స్యకారులు
### గల్లంతైన మత్స్యకారులను సురక్షితంగా తీసుకొస్తాం- బాధిత కుటుంబాల పరామర్శ- అండగా ఉంటామని హామీ - ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖపట్నం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్ :** విశాఖ సముద్రంలో ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం మిగతా 2లో



## ఎమ్మెల్యే, ఎంపీ గెలుపునకు సహకరించాలి
గుడివాడ అమర్‌నాథ్



3 లో

## వాలంటీర్ల పై చంద్రబాబుకు ఎందుకు అంత కక్ష



12 లో

## గేలుపే ధ్యేయం..
# జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి
- ఫ్యాన్ గుర్తుకు మీ ఓటు సంక్షేమ పాలనకు బాట
- పారశెల్లి, తెలగవలస పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం - రెట్టింపు ఉత్సాహంతో ఉరకలు వేస్తూ శ్రేణుల ప్రచారం



**నరసన్నపేట ఏప్రిల్ 2 మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో దాసన్న గెలుపే ధ్యేయంగా రెట్టింపు ఉత్సాహంతో ఉరకలు వేస్తూ వైయస్సార్సీపి శ్రేణులు నాయకులు ధర్మాన కృష్ణ దాస్ నాయకత్వంలో ముమ్మర ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రానికి మళ్లీ మిగతా 2లో

## పోలింగ్ విజవంతం చేసే
# బాధ్యత సెక్టర్ అధికారులదే
### జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత



**పాడేరు,ఏప్రిల్ 2మేజర్ న్యూస్ :**సార్వత్రిక ఎన్నికలను విజయ వంతం చేసే బాధ్యత సెక్టర్ అధికారులపైనే ఉందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అరకు నియోజక వర్గం సెక్టర్ అధికారులకు నియోజవర్గం స్థాయి మాస్టర్ ట్రైనీలకు పోలింగ్ ప్రక్రియ, ఈ వి ఎంలు ఏర్పాటు, సెక్టర్ అధికారుల బాధ్యతలు, విధులుపై మంగళవారం మూడవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగుకు ముందు, పోలింగ్ తరువాత నిర్వహించ వలసిన ప్రక్రియలో సెక్టర్ అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. పోలింగ్ రోజు ఈ వి ఎంల నిర్వహణ, అనంతరం ఈ వి ఎంలను స్ట్రాంగ్ రూమ్ లకు చేర వేయవలసిన బాధ్యతలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మిగతా 2లో



# గేలుపే ధ్యేయం.. జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి

మొదటిపేజీ తరువాయి

జగనన్నే ముఖ్యమంత్రిని నినదిస్తూ ప్రచార పర్వంలో ఆటపాటలతో ముందుకు సాగుతున్నారు. నరసన్నపేట మండలంలో పొరసెల్లి, తెలగవలస పంచాయితీలో మంగళవారం ఉదయం ప్రచారం నిర్వహించిన దాసన్న రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీ ఓటుతో మద్దతు పలకాలని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్లలో పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు . పేద ప్రజలకు మేలు చేసిన జగనన్నకు దాసన్నకు అండగా నిలవాలన్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ధర్మాన కృష్ణ దాస్ కు, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు లకు బ్రహ్మ రథం పట్టారు. ఇంటింటా నుదుట కుంకుమ తిలకాలు, కర్పూర హారతులతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ పాలన కావాలంటే అందరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచారం లో మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు ప్రచార రథం ముగ్గు దాన్సులు చేశారు. ఒక ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కు మరో ఓటు మన ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ కి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, పిఏసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి కుమార్, ఉపాధ్యక్షుడు బగ్గు రమణయ్య, యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, జిల్లా ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మహిళా అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మి, స్థానిక సర్పంచ్ ఆడంగి సూర్యనారాయణ, పూలసారి అప్పన్న, సర్పంచులు ఎంపీటీసీలు, పంగ శ్రీరాములు, కొంక్యాణ నర్సింహా మూర్తి, మల్లా విశ్వనాథం, అల్లు అసిరినాయుడు, మాజీ పిఎ సిఎస్ అధ్యక్షులు పాగోటి ప్రభాకర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు పతివాద గిరీశ్వరరావు , పట్టణ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయిప్రసాద్, కోఆప్షన్ సభ్యులు రమణ సాహూ, పోలాకి నర్సింహామూర్తి, దోల గోవిందరావు,, కింతలి చలపతి రావు, మొయ్యి లక్ష్మునాయుడు, మంతిన రాము, డేవిడ్, అంధవరపు పాపారావు ,పెదిరెడ్ల రాము, రువ్వ వాసు సురవరం పాపినాయుడు, అంపోలు సుధ, పాగోటి భరద్వాజ్, సతివాడ రామినాయుడు, తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ విజవంతం చేసే బాధ్యత సెక్టర్ అధికారులదే

మొదటిపేజీ తరువాయి

అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో బాధ్యతా రాహిత్యం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి లోటు పాట్లుంటే జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించి సరిచేయాలని చెప్పారు. పోలింగ్ నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సెక్టర్ అధికారి పరిధిలో సుమారు 8 పోలింగ్ కేంద్రాలు ఉంటాయని ప్రతీ పోలింగ్ కేంద్రం, రూటులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు.

**ఓటింగ్ యంత్రాలు పరిశీలన**

డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో చెక్ లిస్టు ప్రకారం ఈ వి ఎం యంత్రాలు సక్రమంగా పోలింగ్ అధికారులకు అందిందినది లేనిది క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. కంట్రోల్ యూనిట్, వివి పాట్, బ్యాలెట్ యూనిట్లను సంబంధిత పోలింగ్ కేంద్రానికి మ్యాపింగ్ చేసిన యంత్రాలు వచ్చింది లేనిది సరిచూసుకోవాలని అన్నారు.అనంతరం ఎన్నికల సిబ్బందిని సంబంధిత నిర్దేశించిన వాహనంలో ఎక్కించి పోలింగ్ కేంద్రానికి తరలించాలని సూచించారు.

**ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్**

పోలింగ్ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించాలని స్పష్టం చేసారు. పోలింగ్ ఏజెంట్లకు ముందుగానే సమాచారం అందించాలని చెప్పారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోలింగ్ విజయవంతమైతే పోలింగ్ విజయవంతం అవుతుందన్నారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని పేర్కొన్నారు. ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి పోలింగ్ అధికారుల నుండి పార్లమెంటుకు,అసెంబ్లీకి ఓటు హక్కు వినియోగించి బయటకు వెళ్లే విధానం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.పోల్ డే బాధ్యతలుపోలింగ్ రోజు పోలింగ్ అధికారులకు సెక్టర్ అధికారులు సహాయ కారిగా వ్యవహరించాలని అన్నారు. అవసరమైన చోట ఈ వి ఎంలు మార్చడం, ఓటర్ల సంఖ్య, జరుగుతున్న సంఘటనలు, ప్రతీ రెండు గంటలకు పోలింగ్ పర్సంటేజ్ వివరాలు, పోలింగ్ జరుగుతున్న తీరుపై జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించడం, పోలింగ్ అనంతరం ప్రణాకా బద్ధంగా ఎన్నికల యంత్రాలను, పోలింగ్ పార్టీలు తిరిగి వచ్చేలా చూసుకోవాలన్నారు.ఓటింగ్ పర్వం దేశానికే గర్వంసార్వత్రిక ఎన్నికలో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఓటింగ్ శాతం పెంచాలని అన్నారు. ఓటింగ్ పర్వం దేశానికే గర్వం అని ముందుగా జిల్లా కలెక్టర్ చెప్పి అనంతరం అధికారులతో చెప్పించారు.ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట్, అరకు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, డి ఆర్ ఓ, పద్మావతి, ఎస్ సిలు వివి ఎస్. శర్మ, పి.అంబేద్కర్, అరకు నియోజక వర్గం సెక్టర్ అధికారులు, ఎ ఎల్ ఎం టీలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు

విజయనగరం బ్యూరో ఏప్రిల్ 02 :(మేజర్ న్యూస్): ఎన్నికల్లో పాల్గొనే విభిన్న ప్రతిభావంతులకు ఎన్నికల కమిషన్ పలు ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని జిల్లాలోని దివ్యాంగులంతా శతశాతం తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్లో డిఎంసిఏఇ సమావేశం మంగళవారం జరిగింది. ఎన్నికల్లో దివ్యాంగులకు కల్పించనున్న సౌకర్యాలపై ఈ సమావేశంలో చర్చించారు. దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ దివ్యాంగులకు కల్పిస్తున్న ప్రత్యేక సదుపాయాలను వివరించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలతోపాటు, దివ్యాంగుల సౌకర్యం కోసం ర్యాంపులను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలను గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేదని, వారు నేరుగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లవచ్చునని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల కోసం ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సక్ష్యం యాప్, వారికి ఎంతో సహాయకారిగా ఉంటుందని, దీనిని ప్రతీఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఓటరు జాబితాలో దివ్యాంగులుగా నమోదై ఉండి, సదరం ధృవపత్రం ప్రకారం తమకు 40 శాతంపైబడి వికలాంగత్వం ఉంటే, వారు ఇంటివద్దనుంచే ఓటు వేసే అవకాశం ఉందన్నారు. సక్ష్యం యాప్ ద్వారా హోమ్ ఓటింగ్ కోసం ముందస్తుగా ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రానికి చేరుకోవడానికి తమకు రవాణా సౌకర్యం కావాలన్నా, ఓటరు జాబితాలో పేరు తెలుసుకోవాలన్నా, తమ పోలింగ్ కేంద్రం వివరాలను తెలుసుకోవాలన్నా, వీల్‌ఛైర్, వలంటీర్ సౌకర్యం కావాలనుకున్నా ఈ యాప్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వాయిస్ అసిస్టెంట్, టెక్స్ టు స్పీచ్ తదితర సదుపాయాలు కూడా ఈ యాప్‌లో ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 580 వీల్ ఛైర్లను ఎన్నికల రోజు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. వలంటీర్లుగా 18 ఏళ్ల లోపు వయసు గల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ కేడెట్లను నియమిస్తామని తెలిపారు అంధులకు బ్రెయిలీ లిపిలో ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 10,550 మంది అంధులు ఓటర్ల జాబితాలో నమోదై ఉన్నారని చెప్పారు. అలాగే ప్రతీ పోలింగ్ కేంద్రం వద్దా బ్రెయిలీ లిపిలో నమూనా బ్యాలెట్ పేపర్‌ను ఏర్పాటు చేస్తామని, దాని ద్వారా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయవచ్చునని తెలిపారు. ఇవిఎంలపైనా బ్రెయిలీ లిపిలో నంబర్లు ఉంటాయన్నారు. లేదా వలంటీర్‌ను ఉపయోగించుకొని తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చునని సూచించారు. చూపు తక్కువగా ఉన్నవారికోసం భూతద్దాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. ఐదు దశల్లో ఓటు వేసే ప్రక్రియ పూర్తి అవుతుందని, ఇది కూడా చాలావరకు విభిన్న ప్రతిభావంతులకు అనుకూలంగానే రూపొందించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఎడి జివిబి జగదీష్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, సాంఘిక సంక్షేమాధికారి రామానందం, విద్యాశాఖ ఎడి బి.గౌరీశంకర్, కమిటీ సభ్యులు, సంక్షేమశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీలోనే శ్రీభరత్‌పై నిరసన గళం

మొదటిపేజీ తరువాయి

అల్లుడు అనే ఒకే ఒక్క కారణంతో టీడీపీ టికెట్ కైవసం చేసుకున్నారు. ఈయన కన్నా పార్టీలో తల పండిన ఎంతో మందికి టికెట్లు లేక పోటీకి దూరంగా ఉసూరుమంటున్నారు. మరి కొందరైతే రాజకీయాల నుంచి దూరంగా ఉంటామని ప్రకటనలు చేశారు. అంతటి ఘనత ఉన్న టీడీపీలో అంతా తానే అనే మితిమీరిన కావరంతో శ్రీభరత్ పార్టీని ఏలుతున్నారని స్థానిక టీడీపీ నేతలు భగ్గుమంటున్నారు. విద్యా సంస్థలను నడుపుతూ...వచ్చే ఆదాయంతో విశాఖ ప్రజలకు అప్పుడప్పుడు వైద్య శిబిరాల పేరిట ఉచిత మందులను అందిస్తూ ఎన్నికల్లో అదే గొప్పగా ప్రచారం చేస్తూ నగర వాసులను మభ్య పెడుతున్నారనే అపవాదు మూటగట్టుకుంటున్నారు. మరో పక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ సతీమణి బొత్స ఝాన్సీ విశాఖ ఆడపడుచుని అంటూ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తోంది. వీరిద్దరి మధ్య పోటీ హోరాహోరీగా సాగుతోంది. అయితే ఇక్కడే అసలు ట్విస్టులు విశాఖ వాసులను కలవరపెడుతున్నాయి. వీరిద్దరిలో ఎవరు లోకల్...ఎవరు నాన్ లోకల్ అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బొత్స ఝాన్సీ పట్ల స్థానిక ముద్ర ఎక్కువగా ఉన్నట్టు సర్వేలు తేటతెల్లం చేస్తున్నాయి. అదే స్థాయిలో శ్రీ భరత్‌కు అంత ఊపు కనిపించడం లేదు. పైగా ఆయన చేస్తున్న ప్రచారం పట్ల కూడా విశాఖ వాసుల్లో నమ్మకం కలగడం లేదు. ఎన్నికల పుణ్యమాని అప్పుడప్పుడు మొక్కుబడిగా దర్శనమిస్తున్నాడనే అపవాదు మూటగట్టుకుంటున్నాడు. టీడీపీ ఎమ్మెల్యే సీట్ల విషయంలో కూడా ఆయన కారణంగా నష్టపోయిన ఆశావహులు కూడా శ్రీభరత్ పట్ల గుర్రుగా ఉన్నారు. అంతా శ్రీ భరత్‌పై చూపించాలని లక్ష్యంగా చేసుకుని ఎన్నికల్లో ఎలా బుద్ది చెప్పాలోనని ప్రణాళికలు రూపొంది స్తున్నారు. గత ఎన్నికల్లో దారుణంగా ఓటమి చవి చూసిన శ్రీ భరత్ కు ఈ సారి కూడా గండం తప్పేలా లేదని ఆ పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# స్టీల్‌ప్లాంట్‌లో రూ. 23.129 కోట విక్రయాల టర్నోవర్

మొదటిపేజీ తరువాయి

అధితమైన 37% వృద్ధి".గా నమోదయ్యిందని వెల్లడించారు. మార్కెట్ మందగ మనం, ముడి పదార్థాలు అందుబాటులో లేకపోవడం, ముడి పదార్థాల అధిక ధరలు ఉన్నప్పటికీ, 2023-24 లో రూ.23,129 కోట్ల విక్రయాల టర్నో వం "ను నమోదు చేసిందని వెల్లడించారు. ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 2 శాతం వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు.తృప్తిని మెరుగుపరచడానికి ఈ ఆర్థిక సంవత్సరం లో డోర్-డెలివరీ ప్రాతిప దికన 15 వేల టన్నుల పంపిణీ కంటే 6 రెట్లు వృద్ధి సాధించిందని వివరించారు. .

# సముద్రంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారులు

మొదటిపేజీ తరువాయి

ముక్కం గ్రామానికి చెందిన ఆరుగురు మత్స్యకారులు సోమవారం సాయంత్రం విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి దక్షిణ దిశగా గంగవరం వైపు చేపల వేటకు వెళ్లారు. వైజాగ్ హార్బర్ నుంచి 2736 నెంబర్ బోట్‌లో పయనమయ్యారు. రాత్రి గడిచినా వారు ఇంటికి చేరకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు మంగళవారం కోస్ట్‌గార్డు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన కోస్ట్‌గార్డు పోలీసుల సాయంతో మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గల్లంతైన మత్సకారుల స్వస్థలం విజయనగరం జిల్లా భోగాపురం మండలం ముక్కం గ్రామానికి చెందినవారిగా పోలీసులు నిర్ధారించారు. ఇదిలా ఉండగా గల్లంతయిన మత్స్యకారులు సురక్షితంగా బయటికి వస్తారని అధైర్య పడవద్దని ఆందోళన చెందుతున్న కుటుంబాలకు విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ లు ఓదార్చారు. ఫిషింగ్ హార్బర్ మత్స్యశాఖ సహాయ సంచాలకుల కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబాలను మంగళవారం సాయంత్రం పరామర్శించారు. వారికి ధైర్యం కల్పిస్తూ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇప్పటికే గాలింపు చర్యలు చేపట్టారని తప్పకుండా తిరిగి తీసుకువచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ అభ్యర్థి ఝాన్సీ మాట్లాడుతూ మైక్రో బోట్లు కు జిపిఎస్ ఉండకపోవడం వలన రెండు కోస్ట్ గార్డు లు, హెలికాప్టర్ గాలింపు చర్యలు చేపట్టిన ఆలస్యం అయిందన్నారు. ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుంది అన్నారు. గతంలో వారం రోజులైనా గల్లంతయిన మత్స్యకారులు తిరిగి సురక్షితంగా వచ్చారన్నారు. వారి దృఢ సంకల్పం కచ్చితంగా తిరిగి వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ గాలింపు చర్యలు పైకలెక్టర్ తో మాట్లాడటం జరిగిందన్నారు. మత్స్యకారులు ఎంతో ధైర్యవంతులని, వెళ్లిన వారందరూ యువకులు కావడంతో ఎలా అయినా వస్తారని మత్స్యకారుడుగా నమ్మకం ఉందన్నారు. ఇప్పటికే వైవి సుబ్బారెడ్డి ద్వారా సీఎం క్యాంప్ ఆఫీస్ కి తెలియజేయడం జరిగిందన్నారు. మత్స్యకారులంటే ముందుండే జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని చెప్పారు. చీకటి పడటం వలన హెలికాప్టర్ గాలింపు చర్యలు ఆగినప్పటికి, మరో ఆరు కోస్ట్ గార్డులు బయలుదేరుతున్నాయన్నారు. వారిని క్షేమంగా తిరిగి తీసుకువచ్చే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుందని వాసుపల్లి తెలిపారు. జిపిఎస్ లు ఉండుంటే ఈపాటికే గుర్తించే వాళ్ళమని, భవిష్యత్తులో ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ చెప్పినట్లు ఫైబర్ బోట్లకు కూడా జిపిఎస్ లు ఏర్పాటు చేసే చర్యలు వైసిపి ప్రభుత్వం తీసుకుంటుందని వెల్లడించారు.

# ఎమ్మెల్యే, ఎంపీ గెలుపునకు సహకరించాలి

## : గుడివాడ అమర్ నాథ్

గాజువాక, మేజర్ న్యూస్గాజువాక నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గుడివాడ అమర్ నాథ్, ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ పోటీ చేస్తున్నారని ఇద్దరి గెలుపునకు సహకరించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ కోరారు.గాజువాక బెస్ట్ వెస్టన్ హోటల్ లో జరిగినవిలేకరుల సమావేశంలో అమర్ నాథ్ మాట్లాడుతూఇచ్చిన హామీ ప్రకారం ప్రజలకు అన్ని సంక్షేమాలు అమలు చేసిన దేశములోనే ఏకైక ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి అని అన్నారు.గాజువాక నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ళు గా మరుగునపడిన సమస్యలు పరిష్కరించిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి అని గాజువాక అభివృద్ధి పథంలో నడిపించుకోవడానికి ఎమ్మెల్యేగా తననీ గెలిపించేందుకు ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు సహకరించాలని అభ్యర్థించారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటి కరణకు1150 రోజుల నుంచి చేస్తున్న పోరాటానికి పూర్తిగా సహ కరించిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు.స్టీల్ కార్మికులు, పోరాట కమిటీ నాయకులు చేసిన వివిధ రూపాలలో ఆందోళనలు, రాస్తారోకోలు, నిరసనలు చేసిన ఒక్క కేసు లేకుండ రాష్ట్ర ప్రభుత్వం సహకరించిందని తెలిపారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు కారణమైన బీజేపీ తో పొత్తు పెట్టుకున్న టీడీపీ జనసేన. కూటమికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. గాజువాక అభ్యర్థిగా నన్ను, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే లు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతల పూడి వెంకటరామయ్య, తిప్పల దేవన్ రెడ్డి, ఊరుకుటి అప్పారావు, గుడివాడ లతీష్, మొల్లి చిన్న, గాజువాక నియోజకవర్గం ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చండి



### ఎం.శ్రీ భరత్, గండి బాబ్జిలకు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వినతి

విశాఖపట్నం, ఏప్రిల్ 2 మేజర్న్యూస్:రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి భరోసా కల్పించాలని జర్నలిస్టు సంఘాల నేతలు కోరారు.ఈ మేరకు నగరంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ దగ్గర టిడిపి కార్యాలయంలో మంగళవారం విశాఖ లోక్ సభ టీడీపీ అభ్యర్థి ఎం శ్రీ భరత్, జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీలకు వినతి పత్రాలు అందజేశారు జర్నలిస్టుల సమస్యలను వారితో చర్చించారు.సుదీర్ఘకాలంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పెండింగ్ లో ఉందని నాలుగు నెలల కిందట జీవో నెం.535ను విడుదల చేసి కూడా ప్రక్రియను పూర్తి చేయలేదని వారి దృష్టికి తెచ్చారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగానే జర్నలిస్టులకు నెలకు రూ.10వేలు చొప్పున పెన్షన్లు , కోవిడ్ తో చనిపోయిన జర్నలిస్టులకు జీవో ప్రకారం రూ.5లక్షల పరిహారం, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపర్ కమిటీలు, మీడియా కమిషన్ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డులు ఉచితంగా జారీ, ప్రమాద బీమా సౌకర్యం సమస్యల పరిష్కారానికి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి భరోసా ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని , విడుదలైన జీవోల అమలుకు హామీ ఇచ్చారు. టిడిపి నేతలను కలిసిన వారిలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(ఎల్ ఎంఏ) అధ్యక్షుడు పి.సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె. చంద్రమోహన్, అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్ , ఎల్ఎన్ ఏ ప్రతినిధులు ఆర్ అబ్బాస్, ఎం శ్రీహరి ,నరేంద్ర కుమార్ తదితరులు ఉన్నారు

# సీతారామ కళ్యాణ మహోత్సవం కరపత్రం అవిశ్కరణ.



అనకాపల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణం మెయిన్ రోడ్ లో చిన్న బజార్ వద్ద కొలువైన శ్రీ సీతారామ ఆలయంలో మంగళవారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కరపత్రాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈనెల 15న సీతారామస్వామి పెళ్లిరాట, ఈనెల 17 సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని ప్రత్యేక కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు కొణతాల జగన్నాధ రావు నాయుడు (జగన్), కొణతాల నారాయణరావు మాస్టారు. కార్యదర్శి సిరసపల్లి సూరిబాబు, కోశాధికారి దాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కామధేనువు ప్రసాద్ (శిల్పి), కార్యదర్శి సిరసపల్లి రాజు, కోశాధికారి విన్నకోట నీలేష్ గుప్త, కన్వీనర్ పచ్చర్ల వెంకట అప్పారావు (బాబు) ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకు విమర్శలు తప్ప అభివృద్ధి చేతకాదు

నర్సీపట్నం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ : నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కు విమర్శలు చేయడం తప్ప అభివృద్ధి చేతకాదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. మంగళవారం విలేకరుల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నర్సీపట్నం ఎమ్మెల్యే పై తీవ్ర విమర్శలు చేశారు. అనవసరంగా ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే ప్రజల చేతిలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఎంపీ అభ్యర్థిగా అధిష్టానం నిర్ణయించిన వ్యక్తికి పని చేయడం మా బాధ్యత అని మేము వేరొక పార్టీకి పనిచేస్తే అది అమ్ముడుపోవడం అంటారనే కనీస పరిజ్ఞానం కూడా ఎమ్మెల్యేకు లేదన్నారు. తూతూ మంత్రంగా మెయిన్ రోడ్డు విస్తరణ పనులు నిర్వహించి మధ్యలో ఆపేసారని ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు వెడల్పు చేయడానికి ప్రభుత్వం నుండి నిధులు తెచ్చామని చెప్పి, ప్రజలు చెల్లించిన ఇంటి పన్నులతో మెయిన్ రోడ్డు విస్తరణ పేరిట అడ్డగోలుగా దోచేశారని విమర్శించారు. వెంకటేశ్వర స్వామి గుడి నుండి పెద్దబొడ్డేపల్లి వరకు రోడ్డు వేయాల్సింది పోయి, కేవలం 500 మీటర్ల రోడ్డు వేసి గొప్పలు చెప్పుకోవడం రోడ్డు పూర్తికాకుండానే ప్రారంభోత్సవాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రారంభోత్సవం నాడు చిన్నపిల్లలను ఎండలో ఇబ్బందులకు గురి చేశారన్నారు. నర్సీపట్నంలో బస్సు యాత్ర సందర్భంగా అధిష్టానం నుండి డబ్బులు తెచ్చుకొని వెనకేసుకున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు పెద్ద నాయకుడని ఆయనపై గెలవాలంటే డబ్బు ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తుందని అధిష్టానం కాళ్లు పట్టుకొని డబ్బులు తెచ్చుకున్నాడన్నారు. డాక్టర్ సుధాకర్ మరణానికి ఎమ్మెల్యే కారణమని ఆయన తల్లి స్వయంగా చెప్పిందని, ఈ విషయంపై ఎప్పుడు స్టేట్మెంట్ ఇవ్వలేదన్నారు. ఏరియా ఆసుపత్రిలో కొవ్వొత్తులతో డెలివరీ చేసినా కనీసం రివ్యూ కూడా పెట్టని ఎమ్మెల్యే అని విమర్శించారు. గొలుగొండ ఆరిలోవ రోడ్డు నిర్మించేశామనుకొని కలలు కని, స్వీట్లు పంచుకున్న ఎమ్మెల్యే ఆ రోడ్డు ఇప్పుడు ఏమైందో చెప్పాలని అన్నారు. ఉమ్మడి ప్రభుత్వం రాగానే సారిక మల్లవరంలో మా దగ్గర ఉన్నాయన్నారు . తాండవ జలాశయానికి సంబంధించి గేట్లు గ్రంధాలు పడిపోతే రైతులు ఎంతో నష్టపోయారని, పంటలు పండక ఇబ్బందులు పడ్డారని, గేట్లు కూడా బాగు చేయించలేని ఎమ్మెల్యే అని విమర్శించారు. డబ్బులు ఆశ చూపి వైసిపి కండువాలు కప్పి పార్టీలో చేరారని ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. పేద ప్రజల నుండి రిజిస్ట్రేషన్ పేరుతో వసూలు చేసిన డబ్బులు ఏమయ్యాయని ప్రశ్నించారు. నాతవరంలో జూనియర్ కళాశాల, మాకవరపాలెంలో మెడికల్ కళాశాలకు సంబంధించి జీవోలే లేవని అదంతా పెద్ద బూటకమన్నారు. ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా టిడ్కో ఇళ్ల తాళాలు ఎన్నికల ముందు అప్పగించి ఎన్నికల జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు.

## 1000 లీటర్ల నాటు సారా పులుపు ధ్వంసం.



పాయకరావుపేట ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు పాయకరావుపేట ఎస్.ఐ జోగారావు తమ సిబ్బందితో దాడులు నిర్వహించి పాయకరావుపేట శివారు దార్లకొండ వద్ద వెయ్యి లీటర్ల నాటు సారా పులుపును స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. పోలీసుల రాకను పసిగట్టిన సారా తయారీదారులు అక్కడి నుంచి పరారవ్వగా జరిగిన సంఘటన పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వయోవృద్ధులు ,వికలాంగుల పెన్షన్లు ఇళ్ల వద్ద ఇవ్వాలంటూ ఎంపీడీవోకు టిడిపి నాయకుల వినతి



చోడవరం, ఏప్రిల్ 2 ,మేజర్ న్యూస్ – ప్రభుత్వం వయోవృద్ధులు, వికలాంగులకు అందిస్తున్న పెన్షన్ వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఇవ్వాలని టిడిపి నాయకులు స్థానిక ఎంపీడీవో రామామణి కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో గ్రామ వాలంటీర్లను విధుల నుండి తప్పించడంతో, వారికి ప్రత్యామ్నాయంగా గ్రామ సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సెక్రటరీలతో పింఛన్ పంపిణీ జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, టిడిపి సీనియర్ నాయకులు ఏడువాక లక్ష్మణ్ కుమార్, ఎంపిటిసి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెసు పేట పార్టీ అభ్యర్థిగా డాక్టర్ బోని

నక్కపల్లి:పాయకరావుపేట నియోజకవర్గం కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ బోని తాతారావు కు కేటాయించారు.కాంగ్రెసు పార్టీ పిసిసి చీఫ్ వైఎస్ షర్మిళ పాయకరావుపేట తాతారావును అభ్యర్థిగా ప్రకటించారు. డాక్టర్ బోని తాతారావుకు నియోజకవర్గంలో పరిచయాలు,సేవా కార్య జక్రమాలు పేరుతో వైద్యం నియోజకవర్గ ప్రజలకు పరిచయం ఉన్న వ్యక్తి బోని తాతారావు,ఇదివరకే సమాఖ్యాంధ్ర పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు.

## డిజిటలైజేషన్ వ్యూహాన్ని విస్తరించినున్న స్కోడా

విశాఖపట్నం: మేజర్ న్యూస్ అభివృద్ధి పథంవైపు దూసుకుపోయేందుకు డిజిటలైజేషన్ వ్యూహాన్ని మరింతగా స్కోడా ఆటఇండియా విస్తరించనున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు అందరికి ఆదర్శప్రాయంగా నిలిచే కస్టమర్ ఎంగేజ్ మెంట్ కార్యక్రమాలు 'నేమ్ యువర్ స్కోడా' క్యాంపెయిన్ లో భాగంగా డిజిటల్ క్యాంపెయిన్లో రాబోయే కాంపాక్ట్ ఎస్ యు వి కోసం ఇప్పటి వరకు 1,50,000 పేరు సూచనలను పొందిందని భారతదేశంలో 24 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంగా తొలిసారిగా 24 గంటల ఆన్లైన్ సేల్స్ ప్రోగ్రామ్లో 709 కార్ల బుకింగ్లను సాధించిందన్నారు డైనమిక్ ఎన్ ఫ్ టీ ఆధారిత డిజిటల్ కమ్యూనిటీ అయిన స్కోడా గేర్హెడ్స్ ను ప్రారంభించిందని ఇప్పటికే అమలులో ఉన్న సర్వీస్లో ఉన్న కార్లను రిమోట్గా పర్యవేక్షించడానికి కస్టమర్ల కోసం సర్వీస్ కామ్ విధాన భారతదేశంలోని పూర్తిగా డిజిటలైజ్ చేయబడిన షోరూమ్లుతన సరికొత్త కాంపాక్ట్ ఎస్ యు వి యొక్క ప్రకటనతో కొత్త యుగానికి సరికొత్తగా నాంది పలికిందన్నారు యూజర్ ఎంగేజ్ మెంట్, కస్టమర్ ప్రమేయం, డిజిటలైజేషన్తో కొత్త యుగంలోకి అడుగు ముందుకు వేస్తూ, కంపెనీ 360-డిగ్రీల డిజిటల్ కార్యకలాపాలను ప్రారంభించిందని . దీనిద్వారా అత్యద్భుతమైన అమ్మకాలను సాధించి.. కస్టమర్లు అభిమానులకు మరింతగా దగ్గరైందన్నారు ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ డిజిటల్ ల్యాండ్ స్కేప్ లో ఎప్పటికప్పుడు సరికొత్త మార్పులు వస్తున్నాయని . వీటిని ఎప్పటికప్పుడు అనుసంధానిస్తూ.. వినియోగదారులకు మరింత మెరుగైన సేవల్ని అందించేందుకు కొత్త మార్గాలను రూపొందించడం ఇప్పుడు చాలా అత్యవసరమని అన్నారు.డిజిటల్ వ్యూహాలు ఉత్పత్తులు సేవలు కస్టమర్లు అభిమానులకు వారి ఎంపికకు తగిన భాషలో చేరేలా ఉండేలా రూపొందించబడ్డాయన్నారు

సూర్య 17
శ్రీకాకుళం

# ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి

## : మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**నరసన్నపేట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం శ్రీరాం పురం గుండువిల్లి పేట, రావుల వలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించిన బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి పాలన లోసంక్షేమం పేరుతోప్రజలను మభ్యపెట్టి దోపిడీ పాలన జరిగిందని అభివృద్ధి జాడేలేని అవినీతి పాలనతో ఐదు సంవత్సరాల పాటు కాలం వెలబుచ్చిన వైసీపీ ప్రభుత్వా పాలనకు చరమగీతం పాడాలని రమణ మూర్తి విజ్ఞప్తి చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధికి మీ ఓటుతో చంద్రన్న పాలనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. తెలుగుదే శం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల అభివృద్ధికి మార్గాన్ని చూపుతాయని సంపద సృష్టితో ఈ పథకాలను అమలుపరిచి రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి మార్గంలో నడిపే శక్తి సామర్థ్యం



చంద్రబాబుకి మాత్రమే ఉందని రమణమూర్తి అన్నారు. చంద్రబాబు నాయక త్వంలో గతంలో అభివృద్ధి పథంలో నడిచిన రాష్ట్రం నేడు పాతాళంలోకి వెళ్లిపోయిందని విజ్ఞులైన ఓటర్ గమనించి అభివృద్ధికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని రమణమూర్తి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో తెలుగుదేశం శ్రేణులతో పాటు, బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పచోరి కాలనీలో పోలీసు కార్డెన్ సెర్చ్..



**నరసన్నపేట, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణ పరిధి లోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురు గా ఉన్న పచోరి కాలనీ లో మంగళ వారం తెల్లవారుజామున నరసన్నపే ట సిఐ బి ప్రసాదరావు ఆధ్వర్యంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ బాబు నేతృత్వంలోపోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వాహ నాలను, వ్యక్తులను గుర్తించేందుకుఈ కార్యక్రమా న్ని నిర్వహించినట్లుసిఐ ప్రసాదరావు తెలియజేశారు. రానున్న ఎన్నికల నేపథ్యంలోఅపరిచిత వ్యక్తులను గుర్తుపట్టేందుకు, అనుమానిత వాహనాలను తనిఖీ చేసి గుర్తించేందుకు ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని అనుమానిత వా హనాలను స్వాధీనంచేసుకోవడం జరుగుతుందని,అందువల్ల వాహనదారు లుతమ వాహన పత్రాలనుకలిగి ఉండాలని అశోక్‌బాబు విజ్ఞప్తి చేశారు.

# ఖాళీ ఖజానా వల్లే పింఛన్ ఆలస్యం

### - తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ది పొందాలనే ఆలోచనలో వైకాపా
### - ఎంపీడీఓకు వినతిపత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే బగ్గు

**నరసన్నపేట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్లు, ఒంటరి మహిళా పింఛన్లు, వికలాంగ పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత చర్యతో డబ్బులు విడుదల చేయకుండా తెలుగుదేశం వల్లే 1వ తేదీన పింఛన్లు పంపిణీ జరగలేదని దుష్ప్రచారం చేస్తూ ఎన్నికల స్టంట్ గా ఉపయోగించుకోవడాన్ని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా మార్చి నెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు వైకాపా ప్రభుత్వ తమ అనుయాయ కాంట్రాక్టు దారులకు బిల్లులు చెల్లింపులు చేసి ఖాళీ ఖజానాను మిగిల్చిన ప్రభుత్వం. తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు మేరకే చెల్లింపులు చేయలేదని అనడం కుట్ర పూరిత చర్యగా అభివర్ణించారు. కనీస అవసరాలైన వేతనాలు, పెన్షన్లు, వృద్ధాప్య సామాజిక పెన్షన్లు చెల్లించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, దానిని కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై నేరారోపణ చేయడం నిందలు వేయడం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని రమణమూర్తి అన్నారు. పెన్షన్ దారులను గ్రామ సచివాలయా లకు రప్పించకుండా సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పెన్షన్



అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకుల విజ్ఞప్తి చేయడం జరిగిందని, దానికి తగ్గట్టు సూచనలు జారీ చేస్తామని చీఫ్ సెక్రటరీ హామీ ఇచ్చారని రమణమూర్తి గుర్తు చేశారు. ప్రభు త్వమే తప్పుడు జీవోలు ఇచ్చి తెలుగుదేశం పార్టీ వల్లే సామాజిక పింఛన్లు అందలేదని లబ్ధిదారుల దగ్గర చెప్పి లబ్ధి పొందాలని వైకాపా నీచ రాజకీ యాలు చేస్తుందని రమణమూర్తి దుయ్యబట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి చేరుకునిఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. వృద్ధాప్య పెన్షన్లు, ఒంటరి మహిళ పెన్షన్లు, వికలాంగ పెన్షన్లను సచివాలయ సిబ్బందితో ఇంటి వద్దే పంపిణీ చేసే ఏర్పాట్లు చేయాలని వినతి పత్రంలో సూచించారు. నెలవారీ పింఛన్ పొందుతున్న లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండాఏర్పాటు చేయాలని రమణమూర్తి విజ్ఞప్తి చేశారు.

## పోస్టల్ సూపరింటెండెంట్‌గా హరిబాబు




**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పోస్టల్ సూపరిం టెండెంట్‌గా వం దాన హరి బాబు బాధ్యతల స్వీకరిం చారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ప్రతి ఒక్కరికి పూర్తిస్థా యిలో తపాలా శాఖ ద్వారా అందించే సేవలను, పొదు పు పథకాలను, తపాలా బీమా, మరియు ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సేవలను అందించేందుకుతన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు ఎన్నికల ప్రచారం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం, రూరల్ మండలం, సింగుపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి ప్రచారంలో పాల్గొన్న యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ కార్యక్రమా లు, నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలు ఎంతగానో అభివృద్ధి చెందారు, మళ్లీ ఇటువంటి అభివృద్ధి ప్రభుత్వం పేద ప్రజల పట్ల మక్కువ చూపే ప్రభు త్వం, అవ్వ తాతలకు సంక్షేమ ప్రభుత్వం, రావాలంటే అక్కా చెల్లెలు అన్నద మ్ములు పెద్దలు మీరందరూ కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అండగా ఉండి ధర్మాన ప్రసాద్ రావు మీ అందరూ తోడుగా ఉండి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకే వేయాలని మాట్లాడిన యువ నేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెటిరోకు 14 మంది కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ విద్యార్థుల ఎంపిక

### - ప్రతీ విద్యార్థికీ, ఉద్యోగమే మా అంతిమ లక్ష్యం
### - కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్
### - డైరెక్టర్ బి. ఎస్. చక్రవర్తి

**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్డు లో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రముఖ ఫార్మా కంపెనీ హెటిరో డ్రగ్స్ క్యాంపస్ ఇంటర్వ్యూ లు నిర్వహించింది. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూనకు సుమారు 300 మంది విద్యార్థులు హాజరవ్వగా 14 మంది తమ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎన్. వి. వేణుగోపాల్ మంగళవారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రతీ యేడాది విద్యార్థులకు అత్యుత్తమ కంపెనీల నుండి అత్యధిక క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు ఈ విద్యాసంవత్సరంలో సుమారు 45 కంపెనీలలో వివిధ క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా సుమారు 4 వేల ఆదిత్య విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించామనీ తెలిపారు. తమ శ్రీకాకుళం బ్రాంచీల నుండి 450 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని తెలిపారు. డిగ్రీ అయిదవ సెమిస్టర్ నుండే విద్యా ర్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామనీ, శ్రీకాకుళంలో తమ ఆదిత్య డిగ్రీ కళాశాల క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలు కల్పించడంలో అందరికంటే ముందున్నామనీ తెలిపారు. ఈ



సందర్భంగా కళాశాల అకడెమిక్ డైరెక్టర్ శ్రీ బి యి వి ఎల్ నాయుడు మాట్లాడుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరం నుండే క్యాంపస్ ఇంటర్వ్యూలకు తగు శిక్షణ అందిస్తున్నామని, తద్వారా వారు వివిధ క్యాంపస్ ఇంటర్వ్యూలలో అత్యధిక విద్యార్థులు ఎంపిక కాగలుగుతున్నారని తెలిపారు. ఈ హెటిరో డ్రగ్స్ క్యాంపస్ ఇంటర్వ్యూ లలో ఎంపికయిన విద్యార్థులకు 2.74 లక్షల వార్షిక వేతనం లభిస్తుందనీ తెలిపారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూ లలో ఎంపికయిన విద్యార్థులును కళాశాల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ సుగుణరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బియివిఎల్ నాయుడు, డైరెక్టర్ బి. యస్.చక్రవర్తి, కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# కోటిగా పరిధిలో గిరిజన సమస్యలు పరిష్కారం చేస్తా

## : ఎంపీ అభ్యర్థి గీత

**సాలూరు, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** అరకు పార్లమెంటు అభివృద్ధిగా బిజెపి పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని సాలూరు నియోజకవర్గం కుటియా పరిధిలో ఉన్న గిరిజన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని కొత్తపల్లి గీత తెలిపారు బంజిదేవ్ నివాస గృహము వద్ద విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎంపీగా గెలిచిందానని నా మీద నమ్మకంతో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా ఎంపీ సీటు నరేంద్ర మోడీ అరకు పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ఇవ్వడం జరిగిందని అన్నారు అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న నియోజకవర్గాలన్నీ అనుభవం ఉందని ఒకసారి అవకాశం ఇస్తే పార్లమెంట్ పరిధిలో హరిజన గిరిజన బిసి మైనార్టీ అన్ని కులాల వారికి ఎంపీ నిధులతో అభివృద్ధి చేస్తాను అన్నారు జనసేన టిడిపి బిజెపి కూటమి పత్రపక్షాలు త్రివేణి



సంగం మాదిరిగా కలిశారని కచ్చితంగా అందరి సహకారంతో విజయం సాధిస్తామని తెలిపారు ఈ కార్యక్రమానికి బొంజు టిడిపి కార్యకర్తలు జనసేన నాయకులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం





**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు ఓటు హక్కు ఎంతో కీలకమని ఇది వారి చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని దీన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని స్థానిక తాసిల్దారు కె ఆనందరావు అన్నారు. పట్టణంలోని కొత్తవలస ఉన్నత పాఠశాలలో స్వీప్ ఆక్టివిటీ పై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఎన్నికలవేళ నాయకులు ఇచ్చే ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ప్రతి ఓటరు వారి యొక్క ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నచ్చిన వ్యక్తిని ఓటు వేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని, దీంట్లో ఎవరికీ లొంగాల్సిన అవసరం లేదన్నారు .అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ ఓటు అన్నది కేవలం సరదాకి ఏసేది కాదని, దీంతో విద్యార్థుల దేశ రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని అందరూ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భాస్కర్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# అనాథ పిల్లలను గుర్తించాలి

## సిడిపిఓ సుగుణ కుమారి

**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో అనాథ బాలబాలికలు ఉంటే వారిని గుర్తించి ప్రభుత్వానికి అప్పగించాల్సిన బాధ్యత ప్రతి అంగన్వాడీ కార్యకర్తపై ఉందని సిడిపిఓ సుగుణకుమారి అన్నారు. మంగళవారం కొమరం మండల కేంద్రంలో సూపర్వైజర్లకు, అంగన్వాడి టీచర్లకు బేటి బచావో బేటి పడావో అనే కేంద్ర ప్రభుత్వం యొక్క పథకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సుగుణ కుమారి మాట్లాడుతూ పిల్లల లేని తల్లిదండ్రులకు పిల్లలను దత్తత తీసుకొనుటకు కావలసిన అర్హతలు మరియు డాక్యుమెంట్స్ అప్లికేషన్ ఆన్లైన్లో ఎలా చేసుకోవాలి సూచించారు. అనాథ పిల్లలు మరియు పేదరికము మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల యొక్క పిల్లలను చిల్డ్రన్ హోమ్ లో జాయిన్ చేయటం నిమిత్తం 6 నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు గల ఆడపిల్లలకు కావలసిన అర్హతలు గురించి క్లుప్తంగా అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు మరియు మంచి స్పర్శ చెడిస్పర్శ



గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ బాలల సంరక్షణ అధికారి ఎంఏ నాయుడు, పివో ఐ సి. యన్.ప్రసాద్ రావు గారు, యల్ సి పి ఓ. పి. శ్రీధర్, కౌన్సిలర్ తవిటి నాయుడు, సోషల్ వర్కర్ దేవి, ఔట్ రీచ్ వర్కర్ -1 ఆర్.హరిక్రిష్ణ, ఔట్ రీచ్ వర్కర్ -2 బి.అనిల్,చిల్డ్రన్ హోమ్ ఇంఛార్జి, జి. అన్నపూర్ణ, అకౌంటెంట్ కమ్ స్టోర్ కీపర్ ప్రవల్లిక,శిశు గృహ సోషల్ వర్కర్ రమ్య పాల్గొన్నారు.

# గొట్టివలసలో చలివేంద్రం ప్రారంభం

**- పలు గ్రామాల బస్ షెల్టర్లు వద్ద చలివేంద్రాలు ఏర్పాటు**
**- ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి భాస్కర రావులు వెల్లడి**

**గరుగుబిల్లి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రధాన రహదారుల పరిధిలోని బస్సు షెల్టర్లు వద్ద మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం అధికారుల ఆధ్వ ర్యంలో చలివేంద్రముల ను ఏర్పాటు చేస్తున్నారు. ఈమేరకు మంగళ వారం మండల పరిధిలోని గొట్టివలస బస్సు షెల్టర్ వద్ద మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావులు చలివేంద్రమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ ఓపిఆర్ డి గోపాల రావు, గ్రామపం చాయతీ కార్యదర్శి భాస్కరరావులు మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రయాణి కులకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చలివేంద్ర ములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవికాలం ఆఖరి వరకు



చలివేంద్రమును కొనసాగిం చడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మరుపెంట గ్రామపంచాయతీ కార్యదర్శి కేతిరెడ్డి భార్గవరావు , గ్రామ సచివాలయ సిబ్బంది గంట జనార్ధనరావు, రెడ్డి కుంతి తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మోహన్ రావు



**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** పార్వతీపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా బత్తిన మోహన్రావును ఆ పార్టీ అధినా యకత్వం ప్రకటించింది. దీంతో మంగళవారం అయినా పట్టణంలోని బైపాస్ రోడ్ లో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు .పార్టీ గెలుపు కోసం తన సాయి శక్తులుగా కృషి చేస్తానని, ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విశ్వాసాన్ని మరింత పెంచుతానని అన్నారు. పట్టణ అధ్యక్షులు చౌక్కా వెంకటరమణ, కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మోహన్ రావు కు శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సాయి శక్తుల పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని ,తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతలను పూర్తిగా అమలు చేస్తానని తెలిపారు.

## రెండవరోజు ప్రతిష్ట మహోత్సవాల్లో

# భాగంగా ప్రత్యేక పూజలు

### ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీకాశీవిశ్వే శ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్స వముల్లో భాగముగా రెండవరోజు మంగళవారం పలు పూజా కార్యక్ర మాలను నిర్వహించా రు. మండప దేవతార్చనలు, వేద పారాయణం, కుంకు మార్చనలు, సూర్య నమస్కారములు, లక్ష్మీ గణపతి దుర్గ రుద్ర హో మములు, దాన్యాధివాసము, పంచశయ్యాది వాసములు, తదితర పూజా కార్యక్ర మాలను నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ట మహోత్సవములు ముగింపు రోజైన బుధవారం ఉదయం మండప దేవతా అర్చనలు, ప్రతిష్టాంగ హోమ ములు, విఘ్నేశ్వర, పార్వతిదేవి సమేత కాశీ విశ్వేశ్వ రస్వామి, వల్లీదేవసేన సహిత సుబ్రమణ్య స్వామి, నాగబంధ, నవగ్రహ సమేత యంత్రము ,శిఖర విగ్ర హధ్వజ ప్రతిష్టాపనలు, మహా పూర్ణాహుతి, తదితర పూజాకార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిష్ట కార్యక్రమం అనంతరం శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి వారి శాంతి కళ్యాణమును అంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుం దన్నారు. శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలు రుత్వికులు శ్రీపతి దుర్గాప్రసాద్ శర్మ, మణికంఠ శర్మల, ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్నారు. అదే విధముగా ప్రతిష్ట మహోత్స వములు ముగింపు రోజు ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమంను నిర్వ హించడం జరుగు తుందన్నారు. శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహో త్సవం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదము లు స్వీకరించాలని కోరారు.

# ఘనంగా అల్లంపల్లి రాజబాబు జన్మదిన వేడుకలు



ఆరిలోవ, ఏప్రిల్ 02, (మేజర్ న్యూస్ ) విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎస్సీ విభాగం జోనల్ ఇంఛార్జి అల్లంపల్లి రాజుబాబు పుట్టిన రోజు వేడుకులను ఘనంగ జరిపి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమములో విశాఖ జిల్లా పార్టీ అద్యక్షులు కోలా గురువులు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రవిరెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నడింపల్లి కృష్ణంరాజు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి పి. వి. నారాయణ ఎస్సీ విభాగం అద్యక్షులు బోని శివరామ కృష్ణ, రాష్ట్ర అయ్యారకల కార్పొరేషన్ డైరెక్టర్ కె ఆర్ పాత్రుడు,రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్ , రాష్ట్ర పార్టీ కార్యదర్శి పారిపల్లి రామారావు జిల్లా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు అడ్డాల కృపాజ్యోతి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు మారుతి ప్రసాద్,వాణిజ్య విభాగం అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు, ఎస్టీ విభాగం అధ్యక్షులు అప్పన్న, జిల్లా పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మంచా నాగ మల్లీశ్వరి, పార్టీ సీనియర్ నాయకులు పిల్లా సత్యనారాయణ, నల్లా రవికుమార్, క్రిస్టియన్ విభాగం ప్రధాన కార్యదర్శి రమేశ్, సత్యాల వెంకట్, పాల్గొన్నారు.

# పేదవాడి గుండెచప్పుడు జగన్ కి మాత్రమే తెలుసు!

- అందుకే నేడు ప్రజలు వైసిపి కే బ్రహ్మారథం పడుతున్నారు...
- చంద్రబాబుకి అవ్వ తాతల ఉసురు తగలక తప్పదు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం, ఏప్రిల్ 2 మేజర్న్యూస్ కోట్లాది ప్రజల గుండెచప్పుడు జగనన్నను ఎదుర్కోలేక చంద్రబాబు అవ్వతాతల పెన్షన్ ఇచ్చే వాలంటరీ వ్యవస్థపై కుటిల రాజకీయాలు చేసి అడ్డుపడిన దుర్మార్గుడని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసిలిమెట్ట ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఉదయం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్, ఇతర వైసిపి నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమిపై విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజల కష్టాన్ని తెలుసుకుని ఇచ్చిన హామీలకు మించి అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రెండు లక్షల 50 వేల మంది వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల ముంగిట ప్రభుత్వాన్ని ఉంచారని అన్నారు. కాలు కూడా మోపని అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వృద్ధులకు ఇంటి వద్దకే ఒకటో తారీఖున వాలంటరీలతో పెన్షన్ అందించే ఘనత జగనన్నది అన్నారు. నోటికాడ కూడి లాక్కునే చంద్రబాబు షాడో నిమ్మగడ్డతో ఎలక్షన్ కమిషన్ ద్వారా కేసులు వేయించి పెన్షన్ లో రాకుండా 68 లక్షల వృద్ధుల ఉసురు పోసుకున్నాడని మండిపడ్డారు. పేదలంటే ఎందుకింత కక్ష చంద్రబాబు అంటూ ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలతో నాయకత్వం కలిగి ప్రజల గుండెచప్పుడు తెలిసిన జగనన్నని చూసి నేర్చుకోవలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ మూడు నెలలు మాత్రమే అవ్వ తాతల పెన్షన్ను అడ్డుకట్ట వేయగలవని, వచ్చే మళ్లీ వైసిపి ప్రభుత్వం అక్క చెల్లెమ్మలకు అవ్వ తాతలకు అండగా ఉంటాదని గణేష్ కుమార్ తెలిపారు. కొండా రాజీవ్ మాట్లాడుతూ 2024లో మళ్లీ దక్షిణ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కానున్న వాసుపల్లి గణేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు కుటిల రాజకీయాలపై మాట్లాడుతూ ఒకే ఒక్కడు జగన్మోహన్ రెడ్డి ని ఎదురుకోలేక కూటమితో కక్ష సాధింపులుకు త్వరలో అవ్వా తాతలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పెన్షన్ తీసుకోవాలంటే ఒకప్పుడు పరిస్థితి దారుణంగా ఉండేది అన్నారు. కానీ సూర్యుడు ఉదయించక ముందే వారి ఇంటికి తీసుకువెళ్లి రూ. 3000 అందిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి దే నన్నారు. పైసా కూడా అవినీతి లేకుండా ఐదేళ్లు అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా వైసిపి ప్రభుత్వం మాత్రమే అందించిందని గుర్తు చేశారు. చేతకాని దద్దమ్మలు నోరెత్తలేని చవటలు అవ్వ తాతలపై కూడా ఎలక్షన్ రూలు వర్తించేలా శిఖండిలా ఆట నిమ్మగడ్డ రమేష్ తో ఫిర్యాదులు చేసి అడ్డుకట్ట వేశారన్నారు. చంద్రబాబు, పవన్ లు అధికార దాహంతో నోటి కాడ కూడు లాక్కుంటున్నారని మండిపడ్డారు. ఈ దిక్కుమాలిన పనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. మే 13న ఎన్నికల్లో అవ్వ తాతలు కొట్టిన దెబ్బకి కూటమి తుడిచేపెట్టుకుపోతాదని కొండరాజీవ్ జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కోడూరు అప్పల రత్నం, మేరీ జోన్స్, చెన్నా జానకిరామ్, జేసీఎస్ మండల అధ్యక్షుడు రామానంద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ తూర్పు వైసిపి లో భారీ చేరికలు

- తూర్పులో రికార్డ్ మెజార్టీ ఖాయం కంచర్ల అచ్యుత రావు



ఆరిలోవ , ఏప్రిల్ 02 (మేజర్ న్యూస్ )

విశాఖ తూర్పు వైసిపి నేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యు తరావు ఆధ్వర్యంలో సుమారు 3000మంది టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు వైసిపి లో చేరారు. ఈ మేరకు ఆరిలోవ వద్ద గల ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కార్య కర్తలు భారీగా వైసీపీ లో చేరడం విశేషం. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంవివి సత్యనారాయణ, వైసీపీ నేతగన్నమ నేనీ వేంకటేశ్వర రావు (జీ వి) హాజరయ్యు వారి చేతుల మీదుగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎం వి వి సత్యనారాయణ మాట్లాడుతూ, తూర్పు వైసీపీ నేత కంచర్ల అచ్యుత రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు అభినంద నీయం. అచ్యుత రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఆలయాలకు ఆర్థిక సాయం చేయడం విశేషం. ఇటువంటి సి ఎం జగన్ వుంటేనే ప్రజల సంక్షేమం బాగుంటుంది అన్నారు. వంద శాతం హామీలువమలు చేసి ఎన్నికలకు వెళ్తున్న వైసీపీ గెలుపు ఖాయం అన్నారు. జీ వి మాట్లాడుతూ, జగన్ చేస్తున్న పథకాలు అమలు నచ్చి శ్వచ్చాందంగా వైసీపీ లో చేరడం అభినందనీయం అన్నారు. అచ్యుత రావు స్ఫూర్తి తో వైసీపీ లో చేరికలు పెరగడం సంతోషకరం. తూర్పులో వైసీపీ జెండా ఎగరడం ఖాయం అన్నారు కార్యక్రమంలోఏ పి ఐ ఐ సీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, వైసీపీ యువజన నేతఆళ్ళ శివ గణేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నేను అనకాపల్లి ఎంపీ నైతే నర్సీపట్నానికి పరిశ్రమలు తీసుకువస్తా

## అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ : తాను అనకాపల్లి ఎంపీగా గెలిచిన తర్వాత నర్సీపట్నం నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తానని అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి సి ఎం రమేష్ అన్నారు. స్థానిక స్టార్ హోమ్స్ లో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలతో పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాలుగు మండలాల, మరియు మున్సిపాలిటీ నాయకులను అయ్యన్నపాత్రుడు సీఎం రమేష్ కు పరిచయం చేశారు. మున్సిపాలిటీ టిడిపి నాయకులు ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థులను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే మన నియోజకవర్గంలోని భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దవచ్చున్నారు. ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికలు ఒకేసారి రావడంతో నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీల గుర్తుల గురించి వివరించేలా కృషి చేయాలి అన్నారు. ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడు పార్టీల కలయికతో జగన్మోహన్ రెడ్డి బిక్కు బిక్కుమంటున్నాడని, దిక్కు తోచటం లేదన్నారు. పెత్తందారులకు పేదవారికి పోటీ అంటున్నాడని, నిజంగానే ముఖ్యమంత్రి అనేక ప్యాలస్ లు ఉన్న నిరుపేద అని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని, ముఖ్యంగా అయ్యన్నపాత్రుడు కుటుంబాన్ని అనేక ఇబ్బందులు పెట్టారన్నారు. దేవుడు ఊరికే వదలడని జూన్ 4వ తేదీ సాయంత్రం వైయస్సార్ పార్టీ తుడిచిపెట్టుకుపోతుంది అన్నారు. పది సార్లు పోటీ చేసిన అయ్యన్నపాత్రుడుకు, నీకు పోలికా అని స్థానిక ఎమ్మెల్యేకు చురకలంటించారు. రాష్ట్రమంతా ఎంపీ సీట్లు ప్రకటించిన వైసిపి అనకాపల్లికి సీఎం రమేష్ వస్తున్నాడని తెలిసి ఆ సీటును ప్రకటించలేదన్నారు. తర్వాత బూడి ముత్యాల నాయుడు ను ప్రకటించారని అతనికి నాకు పోలికే లేదని ఎదవ చేశారు. తాను ఎంపీ కాగానే నర్సీపట్నం నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడానికి అవసరమైతే ప్రధానమంత్రితో మాట్లాడి పరిశ్రమలు తీసుకువస్తానన్నారు. అనంతరం స్థానిక బిజెపి నాయకులు సీఎం రమేష్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పి ఎస్ వి మాధవ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టిడిపిలోకి గజపతినగరం కార్యకర్తలు

దేవరాపల్లి, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ : మండలంలోని ఎన్. గజపతినగరంలో టిడిపి,జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి పైలాప్రసాదరావు సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలోకిమంగళవారం 17 మంది కార్యకర్తలు చేరారు. వీరికిఅసెంబ్లీ అభ్యర్థి పైలా ప్రసాద రావు కండువాలు వేసిపార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కార్లిత్రినాథ్,వంటాకు నారాయణరావు, గుంటి గోవింద , కార్లి వర్ధన్, వేచలపు ఏసు, గుంటి వెంకటరమణ, వంటాకుముత్యాల నాయుడు తదితరులు ఉన్నారు.

# మేడిచర్లలో ఉమ్మడి కూటమి అభ్యర్థి పైలా ప్రజాగళం



దేవరాపల్లి / కె. కోటపాడు, ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ : టిడిపి,జనసేన, బీజేపీ పార్టీల మాడుగుల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావు ఆధ్వర్యంలో కె కోటపాడు మండలం మేడిచర్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాగళం – ఇంటింటికి ప్రచారం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. పైలా టిడిపి శ్రేణులతో ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. ముందుగా గ్రామ ప్రజలు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పైలా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే మాడుగుల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మాడుగుల అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు..రాష్ట్రానికి చంద్రబాబు సీఎం అయితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రగతి బాట పట్టించి,మాడుగులను ముందుకు నడిపిస్తానని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం అదోగతి పాలయ్యిందన్నారు ప్రజలు ఎంపీ ఓటు కమల పువ్వుకు, ఎమ్మెల్యే ఓటు సైకిల్ గుర్తుకు వేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రొంగలి మహేష్, మాజీ ఎంపిపి సబ్బవరపు రామునాయుడు, సర్పంచ్ పూడి నారాయణమూర్తి,మండల జనసేన పార్టీ అధ్యక్షులు బాలి బోయిన సంతోష్,మండల బిజెపి అధ్యక్షులు కోటాన ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ టిడిపి యూత్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూడి శ్రీనివాసరావు, ఎ.కోడూరు సర్పంచ్ బొడ్డు అక్కు నాయుడు, స్థానిక నాయకులు ఆదిరెడ్డి నరసింహమూర్తి,బొడ్డు శ్రీనివాసరావు,బొడ్డు దేముడు బాబు, బొడ్డు శేషు, పూడి అప్పలనాయుడు, రొంగలి కుమార్,నాగిరెడ్డి శ్రీరామ మూర్తి, నియోజవర్గ జనసేన పార్టీ కన్వీనర్ రాయపురెడ్డి కృష్ణ, నియోజవర్గ బిజెపి ఇంచార్జ్ మేడపురెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాల్లో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నా!

### ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వలన స్థాయికి వచ్చా

### నా విజయానికి సహకరించండి

### మీడియా సమావేశంలో మంత్రి అమర్నాథ్ వెల్లడి

గాజువాక, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:రాజకీయాల్లో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వలన ఈ స్థాయికి వచ్చానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మంగళవారం ఇక్కడ నిర్వహించిన మీడియా ప్రతినిధుల ఇష్టాగోష్టి సమావేశంలో అమర్నాథ్ మాట్లాడుతూ తన తాత గుడివాడ అప్పన్న, తండ్రి గుర్నాథరావు, ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారని వారి హయాంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. తన తండ్రి మరణం తర్వాత తన తల్లి రాజకీయాలకు వచ్చారని, ఆమె వెంట నడిచి తను కూడా రాజకీయ నాయకుడిగా ఎదిగానని అమర్నాథ్ చెప్పారు. తనకు ఈ ప్రాంతంపై, ఇక్కడి వివిధ అంశాలపై అవగాహన ఉందని చెప్పారు. తన తండ్రి గురునాథరావు గాజువాక నియోజకవర్గంలో అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపారని చెప్పారు. తనను ఈ ప్రాంతం నుంచి గెలిపిస్తే ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య సహకారంతో ఇక్కడ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. గాజువాక ప్రాంతానికి భవిష్యత్తులో చేపట్టాల్సిన



అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఇప్పటికే స్పష్టత ఉందని ఆయన అన్నారు.ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థను చంద్రబాబు నాయుడు చిన్నాభిన్నం చేశారని చెప్పారు. వృద్ధులకు ప్రతినెలా ఒకటో తేదీన ఇంటికి వెళ్లి పెన్షన్ అందించే విధానానికి గండి కొట్టారని ఆయన విమర్శించారు. వృద్ధులను మహిళలను సచివాలయం వద్దకు వెళ్లి పింఛన్ తీసుకునే పరిస్థితి తీసుకు వచ్చాడని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.ఇక స్టీల్ ప్లాంట్ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా నిర్ణయంతో పనిచేస్తుందో%శీ%దని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాము ఎటువంటి ఉద్యమాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని అమర్నాథ్ స్పష్టం చేశారు.

## తూటగి ఆరోగ్య సురక్ష కు స్పందన బేష్



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- ఆరోగ్య సురక్ష నిర్వహణ కార్యక్రమంలో భాగంగా దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల తూటంగి సబ్ సెంటర్ కేంద్రంలోని మంగళవారం హెల్త్ అసిస్టెంట్ శెట్టి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో విడత ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ నేపథ్యంలో హాజరైన వైద్యాధికారులు పాంగి రాంబాబు, అంబికా రమణి లు శిబిరానికి హాజరైన వివిధ రకాల వ్యాధుల బారిన పడ్డ వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందించి అవసరమందులను పంపిణీ చేశారు. అలాగే వైద్య శిబిరానికి రావడానికి ఇబ్బందులు పడ్డ వ్యాధిగ్రస్తుల నివాస గృహాలను సైతం వైద్యాధికారులు సందర్శించి వైద్య సేవలు అందించారు. చికిత్సలు అందిపుచ్చుకుని మందులను తీసుకున్న వ్యాధిగ్రస్తులు సకాలంలో వినియోగించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని వైద్యాధికారి రాంబాబు సూచించారు. అలాగే ఏ ఒక్కరికి ఎటువంటి వ్యాధులు సోకిన నిర్లక్ష్యం వహించకుండా వైద్యులను ఆశ్రయించి అవసర చికిత్సలను అందిపుచ్చుకోవాలని ఆయన చెప్పారు. అనంతరం శిబిరానికి హాజరైన వ్యాధిగ్రస్తులకు ప్రస్తుత సీజన్లో వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహా సూచనలను అందించారు. ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వైద్యాధికారి రాంబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం పీ హెచ్ ఈ ఓ సౌరి, హెల్త్ సూపర్వైజర్ రామారావు,, హెల్త్ అసిస్టెంట్లు శెట్టి స్వామి, కమ్మిడి రవీంద్ర, దామోదర్, సంజీవ్ కుమార్, చిట్టిబాబు, మిల్లన్, లవ రాజు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గైరమ్మ ఉత్సవాలకు పూర్వ వైభవం తీసుకువస్తా

### మాజీ మంత్రి, ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ.




అనకాపల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: పట్టణంలో జరిగే గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలకు పూర్వవైభవం తీసుకువస్తానని మాజీ మంత్రి జనసేన టిడిపి బిజెపి అనకాపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. సోమవారం రాత్రి శతకంపట్టు జంక్షన్లో గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ చైర్మన్ వైసీపీ నాయకులు కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి అశ్లీలత అసభ్యము లేకపోయినా 11 గంటలకు ఉత్సవాన్ని ఆపించి వేయడం పట్ల కుంచా వారి వీధి, వేల్పుల వీధి, గవరపాలెం ఉత్సవ కమిటీలు పడుతున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. గవరపాలెం ఉత్సవాన్ని మూడు దశాబ్దాలుగా సంతోష్ కుటుంబం ఘనంగా జరపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వేల్పుల వీధి, కుంచా వారి వీధి గవరపాలెం ఉత్సవాలు ఇకపై ఘనంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. దానిపై మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. సంతోష్ అప్పారావు నాయుడుకు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు. ఈ ప్రాంతంలో బెట్టింగ్ ఎక్కువగా జరుగుతుందని వాటి కట్టడికి చర్యలు తీసుకుంటానని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటివి యువతను కుదేలు చేస్తున్నయని వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పిలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ సంతోష్ సొంతగూటికి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాబాబు, జోగి నాయుడు, సురేంద్ర, మంగా ఈశ్వర్, గుగ్గిన రమణమూర్తి, పి వి రమణ, బుద్ధ భూలోక నాయుడు, బుద్ధ రాజేష్, గొంతిన శ్రీను, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు అసౌకర్యం లేకుండా పింఛన్ల పంపిణీ



పాడేరు : ఏప్రిల్ 02:- మేజర్ న్యూస్ :ఫించన్ల పంపిణీలో లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యమూ కలుగకుండా ఫించన్ల పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి డిఆర్డిఎ పిడితో కలసి ఎంపిడిఓలతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల మూడవ తేదీన ఉదయం బ్యాంకుల నుండి ఫించన్ డబ్బులను డ్రా చేసి మధ్యాహ్నం నుండి పంపిణీ ప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడిఓలకు దిశానిర్దేశం చేసారు. ఆయా మండలాలలో గల గ్రామాల పరిస్థితిని బట్టి ఇంటిఇంటికి వెళ్లి పంచటం, లేదా ఆయా గ్రామాలలో గల సచివాలయాలు మినహా ఇతర ప్రభుత్వ భవనాల వద్ద లేదా లబ్ధిదారులను సచివాలయాలకు రప్పించి ఫించన్ పంపిణీ చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారని కలెక్టర్ స్పష్టం చేసారు. ఫించను శత శాతం మంది లబ్ధిదారులకు పంపిణీ పూర్తి అయినంత వరకు సచివాలయాల సిబ్బంది ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 07.00 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. ఐతే సచివాలయానికి ఎప్పుడు రావాలి, ఎవరు పంపిణీ చేస్తారు, అదేవిధంగా గ్రామాలలో సచివాలయ సిబ్బంది పర్యటించే సమయాలను ముందుగానే ఆయా గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. పలువురు ఎంపిడిఓలు ఇంటిఇంటికి పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కలెక్టర్ స్పందిస్తూ, ఆథరైజేషన్ ఉన్న వారి ద్వారా మాత్రమే పంపిణీ జరగాలని స్పష్టం చేసారు. రానున్న మూడు నాలుగు రోజులలో ఫించన్ల పంపిణీ పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## జగనన్నతోనే మరింత అభివృద్ధి

### - సంక్షేమం సాధ్యం.- ఎంపిపి సూరిబాబు.

అనకాపల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలో గల మారేడుపూడి- గోపాలపురం గ్రామాల్లో ఉపాధి హామీ లబ్ధిదారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరు దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి మలసాల నివేదిత, గంగుపాం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ఆశీర్వదించాలని అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 2014లో బూటకపు హామీలతో చంద్రబాబు నాయుడు గద్దెక్కారని ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అలాగే ఈసారి కూడా చంద్రబాబు పవన్ దొంగ హామీలతో మీ ముందుకు వస్తున్నారని చెప్పారు. మన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 99% హామీలను నెరవేర్చారని మళ్లీ జగన్మోహన్ రెడ్డి వస్తే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిలో కూడా ముందుకు తీసుకెళ్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి మీ అమూల్యమైన రెండు ఓటు ముద్రలను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఈగల కృష్ణమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## యువతకు ఉద్యోగ అవకాశాలు కలిపిస్తా

### - మలసాల భరత్ కుమార్



అనకాపల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అనకాపల్లి మండలం ఊడేరు పంచాయతీ అల్లిఖానుడు పాలెం, ఒమ్మివాడిపాలెం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపి అభ్యర్థి బూడి ముత్యాల నాయుడును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎమ్మెల్యేగా నాకు ఒక అవకాశం ఇస్తే అనకాపల్లి నియోజకవర్గంలో యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, పలకా రవి, గొల్లవిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి మండల అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్, కలగ గున్నయ్య నాయుడు, సర్పంచ్ సిరిగిరి శెట్టి కృష్ణమోహన్, సకల సంతోష్, మాజీ సర్పంచ్ సకల అప్పారావు, గొల్లవిల్లి శ్రీనివాస్, పలక రవి, మజ్జి వెంకట అప్పారావు, చోప్ప హనుమంతు, పిల్లా రమేష్, ఈశ్వరరావు, సిరిగిరి శెట్టి గోవిందు, ఈల్లప్ప అప్పారావు, బొబ్బది శ్రీను, పల్లా తాతారావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

17 సూర్య
విజయనగరం

# బాడంగి హైస్కూల్లో ఘనంగా ప్రపంచ ఆటిజం దినోత్సవం

**బాడంగి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం టివి లక్ష్మి ,ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆటిజం దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఏప్రిల్ 2న ఆటిజంపై ప్రజలలో అవగాహన కోసం ప్రపంచ వ్యాప్తంగా ఆటిజం దినోత్సవం జరుపుతున్నారని ఆటిజం అనేది వ్యాధికాదు అది ఒక మానసికస్థితి వీరిలో కమ్యూనికేషన్ సమస్యలు,ఒంటరితనం ఎక్కువగా ఉంటుందని ఈ ఆటిజం స్థితి రావటానికి కారణాలు 15-20 శాతం జన్యుపరమైన లోపాలతో పాటు 35 ఏళ్ళు దాటిన వారు పిల్లలను కనటం, పోషకాహార లోపం మిగిలిన 80-85 శాతం సరైన కారణాలను కనుగొనలేదని వీరికి తల్లిదండ్రులే శిక్షకులుగా మారాలని ఆటిజానికి కచ్చితమైన చికిత్స అంటూ ఏమీ లేదు. అయితే ప్రతి ఒక్కరికి వారి లక్షణాలను బట్టి ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ వలన కొంతవరకు పిల్లలకు మానసిక సమస్యలనుండి దూరం చేయొచ్చని పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు సాధారణ విద్యార్థులు అన్ని



కార్యక్రమాలలో సాయపడాలని, పాఠశాలలో కూడా దివ్యాంగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, శంకరరావు, నారెమ్మ, విజయమ్మ కళ్యాణి, రామకృష్ణ,పిడి బంగారునాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థిని



**తెర్లాం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చీకటి పేట గ్రామానికి చెందిన బత్తిన చందన కృతీ జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష లో ఆరో తరగతిలో ప్రేవేశనికి అర్హత సాధించింది. అయితే. ఈమె తలి దండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయులే కావడం విశేషం. బత్తిన సురేష్ అరుణ దంపతుల ముద్దు ల కుమార్తె చందన కృతి ఇటీవల జరిగిన సైనిక స్కూల్ ప్రేవేశ పరీక్షలో 209 మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచింది. ఈమె ఎంపిక పట్ల తలి తండ్రుల తో పాటు గ్రామస్తులు బంధువులు స్నేహితులు అభిమానులు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. భవిష్యత్ లో మరెన్నో విజయాలు సాధించి మరేం దరికో ఆదర్శం కావాలి అని కోరుకుందాం. ప్రస్తుతం చందన కృతి తలిదండ్రులు నెమలాం పాముల వలస గ్రామాల పాఠ శాల లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగాప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి

## - ప్రతి పక్షాల అబద్దాల ను తిప్పి కొట్టాలి
## - ఉత్తరాంధ్ర కన్వీనర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి

**బొబ్బిలి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పనిచేయాలని ఉత్తరాంధ్ర కన్వీనర్ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు.ఈ మేరకు మంగళవారం బొబ్బిలి లో వైఎస్సార్ సీపీ బొబ్బిలి నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి రహిత పరిపాలన ను ప్రజలకు అందించారని చెప్పారు.అలాగే గత అయిదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు కింద సుమారు 2 కోట్ల 70 లక్షలు నేరుగా ఖాతాలోకి జమ చెయ్యడం జరిగిందని చెప్పారు. దీంట్లో ఎలాంటి అవినీతి లేకుండా ప్రజలు కు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్చి మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బొబ్బిలి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని, ఈ ప్రాంత ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించిన ఘనత నాడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి, నేడు ముఖ్యమంత్రి



జగన్మోహన్ రెడ్డి ని తెలిపారు. ఈ ప్రాంత తెలుగుదేశం నాయకులు తాతల, తండ్రులు పేర్లు చెప్పుకునే తిరగడం తప్ప.. గతంలో వారు మంత్రిగా చేసే ఈ ప్రాంతానికి ఏం అభివృద్ధి చేశారో స్థానిక శాసనసభ్యులు చినప్పలనాయుడు గారి ఆధ్వర్యంలో మా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై చర్చికి మేము సిద్ధం అని సవాల్ చేశారు. సీఎం జగన్ వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి రాష్ట్రంలో అవినీతి రహిత పరిపాలన సాగిస్తూ.. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ పరిశీలకలు మావుడి శ్రీనువాసునాయుడు, పార్వతీపురం నియోజకవర్గ పరిశీలకులు తూముల భాస్కరరావు, బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, నియోజకవర్గ గృహ జెసిఎస్ కన్వీనర్ శంభంగి వేణుగోపాల్ నాయుడు, బాడంగి మండలం వైఎస్సార్ సీపీ పరిశీలకులు శంభంగి శ్రీకాంత్, వైస్ చైర్మన్లు చెలికాని మురళి, గొలగాని రమాదేవి,ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరావు, నియోజకవర్గంలో గల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛను అంశంపై ప్రభుత్వ వైఖరిని
# తీవ్రంగా ఖండించిన బేబీ నాయనా
## 5వ తేదీ లోపు పింఛన్లు మంజూరు చేయాలి



**బొబ్బిలి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** పింఛన్ల పంపిణీలో వ్యవహారంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తున్నారని, టీడీపీకి చెడ్డపే రు తెచ్చేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారని బేబినాయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయ న మీడియాతో మంగళవారం మాట్లా డుతూ పింఛన్ల పంపిణీపై సీఈవో ఇదివరకే స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చింద ని, ఈసీ ఉత్తర్వులు అమలుచేసే బాధ్యత ప్రభుత్వానిదే అని, అలా చేయకుం డా చంద్రబాబునాయుడు పై పెన్షన్లు ఇవ్వకుండా అడ్డుకున్నారని అసత్య ప్రచారాలు చేసి ప్రజల్ని తప్పుద్రోవ పట్టించే విధంగా ప్రవర్తించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది.గతంలో ఇచ్చినట్లే,ఇతర ప్రభుత్వ అధికారులతో, ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇచ్చే విధంగా వెంటనే ఆదేశాలు జారీ చేయాలని ఈ పత్రికా ముఖంగా వైసిపి నాయకులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ నెల 5 వ తేదీ లోపు పింఛన్లు పంపిణీ చేయాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

## : ఆదేశించిన మున్సిపల్ కమిషనర్

పుర ప్రజలకు త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సిబ్బంది ని ఆదేశించారు.ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో బోస్ నగర్ కాలనీ, మిలటరీ కాలనీ, రాజ్ మహల్ మరియు రామన్న దొర వలస ఏరియాలలో పర్యటించారు. అనంతరం మిలటరీ కాలనీలో ఇంటింటి చెత్త సేకరణ మరియు కాలువలను పరిశుభ్రంగా ఉంచాలని తమ్మిని దశానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి ఆదేశించారు. రామన్న దొరవలసలో పైలట్ వాటర్ సప్లై



స్కీము నిర్వహణను పరిశీలించారు మరియు బోర్లను పరిశీలించి రానున్న వేసవి దృష్ట్యా మరమ్మతులు ఏవైనా ఉన్నాయో తెలుసుకుని ముం దస్తుగా మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆదేశించారు. రోడ్లు మరియు కాలువలను పరిశీలించారు.

# ఉచిత నేత్ర వైద్య పరీక్షలు



**చీపురుపల్లి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** కళ్ళు లేని జీవితం సర్వం చీకటి మయం అందుకే సర్వేం ద్రియానం నయనం ప్రధానం అని అంటారని మానవీయత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బి వి గోవింద రాజులు అన్నారు. స్థానిక ఆంజనేయపురంలో గరివిడి లైన్స్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు ఆధ్వర్యం లో ఉచిత నేత్ర వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో 21 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తే వారిలో కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్టు గోవిందరాజులు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, అవసరమైనచో కంటి ఆపరేషన్లు చేసి, తర్వాత కంటి అద్దములు కూడా ఉచితంగా ఇవ్వన్నట్టు గోవిందరాజులు తెలిపారు.

# పింఛను దారులుకు సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి

**బొబ్బిలి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకుల కుట్రలవలన కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు, వాలంటీర్ల ద్వారా సామాజిక పింఛన్లను లబ్దిదారుల ఇంటి వద్ద ఇవ్వలేకపోతున్నందున చింతిస్తున్నామని ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ 3 వి తేదీ బుధవారం నుండి అవ్వాతాతల, వికలాంగుల, ఒంటరి మహిళల పింఛన్లను సంబంధిత గ్రామ/ వార్డు సచివాలయం వద్ద అందజేయడం జరుగుతుందని తెలిపారు.కావున, మీ పరిధిలోని అన్ని సచివాలయాల వద్ద మన పార్టీ స్థానిక నాయకులను, కార్యకర్తలను అందుబాటులో ఉండేలా చూసుకోవడంతో పాటు పింఛన్లను తీసుకోవడానికి వచ్చిన వారికి మంచినీరు, మజ్జిగ ఇతరత్రా లికనీస ఏర్పాట్లను చేసి, వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవలసిందిగా మిమ్ములను కోరుతున్నాము.



# జోరుగా హుషారుగా టిడిపిలో చేరికలు

## గౌతు శిరీష ఆధ్వర్యంలో టిడిపిలో నూతన ఉత్తేజం

**పలాస, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మందస మండలం కోండలోగాం, గోపుటూరు, రామరాయి, కోయ్యధూరు, సాబకొట పంచాయితీ బుడంబో , బిత్రబంద, మాణిక్యపట్టణం గ్రామం నుంచి సుమారు 100 మంది వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. గిరిజన గ్రామాలు అంటే మంత్రి కి చిన్నచూపు. గ్రామాలన్నీ గతంలో ఐటిడిఎ తో పలు అభివృద్ధి పనులు జరిగాయి. ఇప్పుడు కానీస మౌళిక వసతుల కల్పన లో విఫలమైనరని గిరిజన కొండ భూములు పై కన్నేసిన వైసిపి వాళ్ళు కబ్జాలకు తేరలేపరని గౌతు శిరీష ముందు వాపోయారు. గౌతు శిరీష గెలుపే లక్ష్యంగా పని చేసెందుకు టిడిపి పార్టీ లో చేరామని తెలిపారు. గౌతు శిరీష మాట్లాడుతూ గిరిజన ప్రతి సమస్య ను అదికారం చేపట్టిన వెంటనే మూడు నెలల్లో ఐటిడిఎ, మౌళిక వసతులు, పోడు భూముల పై అన్ని హక్కులు కల్పించే బాధ్యత తీసీకుంటానని. ఈ నెలలో చంద్రబాబు తోనే హామీ ఇస్తానని మాట ఇచ్చారు. దుంపల జగన్నాథం, దుర్యోధన, శాంతారావు, పాపారావు, ఆనందరావు, కిరణ్, అభి, గాంధీ, చంటి, కూర్మారావ్, డెంబురు, మోహన్, రాజా, సోమేశ్, సాయి, నీలకంతం, బాబురావు, మోహన్ కుమార్, వెంకట్, ధర్మారావు, జగన్, కాంతారావు, రామారావు, విశ్వనాథం, అనిల్ కుమార్, శివ, రామయ్య, కృష్ణారావు, ఉమాపతి, రవికుమార్.అలాగె బుడంబో నుంచి గౌరీ శంకర్, దివాకర్, జగదీష్, రాజారావు, హరిక్రిష్ణ, కామరాజు, రమేష్, నర్సింహులు, లక్ష్మీ నారాయణ తదితరులు టిడిపి పార్టీ లోకి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. విరందరని సవర లాక్యా, భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, తమిరి భాస్కరరావు, రట్టి లింగరాజు, శేఖర్, ఉమా, ఈశ్వరరావు, పండా, చిరంజీవి, బోగి రాజు నాగేంద్ర పాల్గొన్నారు.



# పురపాలక సిబ్బందితో సమీక్ష సమావేశం

## : మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ వారి అధ్యక్షతన మంగళవారం అన్ని సచివాలయాల వార్డు ఎమినిటీ సెక్రటరీలు మరియు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క సచివాలయ సెక్రటరీ వారివార్డుల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, వీధి దీపముల నిర్వహణ మరియు మంచినీటి కొళాయిల నిర్వహణ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని వారి వార్డులలో ఎన్ని కులాయి కనెక్షన్లు ఉన్నది, ఎన్ని వీధి దీపములుఉన్నది, ఎన్ని బోరువెళ్ళు మరియు మంచినీటి బావులు ఉన్నది మరియు వాటి పనితీరు యొక్క రిపోర్టు తయారు చేసుకుని కమిషనర్ ఉదయం పూట క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు వారి వెంట తప్పక హాజరు కావాలని ఆదేశించారు. వారి వారి వార్డులకు సంబంధించి ప్రొఫైల్ తయారు చేసుకుని ఇంకను వార్డుల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలను తయారు చేసుకోవాలని ఆదేశించారు.

# అభిమాన నేతకు అపూర్వ ఆదరణ

- అడుగడున హారతులు పట్టిన మహిళలు
- సూపర్ సిక్స్ పథకాలకు విశేష స్పందన
- గూడెం గ్రామంలో గొండు శంకర్ ప్రజాగళం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం గూడెం గ్రామం లో మంగళవారం ఉదయం కూటమి అభ్యర్థి గొండు శంకర్ చేపట్టిన ప్రజాగళం ప్రచార కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. పనులకు వెళుతున్న వారు సైతం కార్యక్రమంలో పాల్గొనడం శ్రేణుల్లో ఉత్సాహన్ని నింపింది. గ్రామానికి వచ్చిన శంకర్ కు మహిళలు అడుగడుగునా హారతులు పడుతూ ఘనస్వాగతం పలికి ఆశీర్వదించారు. గ్రామంలో పర్యటించిన శంకర్ ఇంటింటికి వివిధ వర్గాల వారితో మాట్లాడారు. కూటమి ఏర్పాటు అవ్వయకతను వివరిస్తూ, అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే సంక్షేమ పథకాలతో రూపొందించిన క్యాలెండర్లను పంపిణీ చేసారు. కాగా పలువురు మహిళలు ప్రస్తుత వైకాపా పాలనలో అనుభవిసరున్న కష్టాలను శంకర్ వద్ద వెళ్ళబోసుకుని సూపర్ సిక్స్ పథకాలపై హర్షం వ్యక్తం చేయడం విశేషం. రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కూటమి విజయం అవసరమని పేర్కొన్నారు. మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడవల్లనే అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రం గాడిన పడుతుందని చెప్పారు. తనపై అపూర్వ ఆదరణ చూపిన గూడెం వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్దిగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గొండు జగపతి, మూకళ్ళ శ్రీనివాసరావు,రెడ్డి సూర్యనారాయణ, టి. ఎన్. ఎస్. ఎఫ్. శ్రీకాకుళం నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శంకర్, బగ్గు నలమహారాజు, కింజరాపు శ్రీనివాసరావు, కింజరాపు ధర్మారావు, చల్లా రాజు, శీర గోవిందరావు, బగ్గు రాజులు, కింజరాపు వెంకటేష్, జక్క సూరిబాబు, ఎర్రయ్య, బగ్గు గోవిందరావు, రుప్ప సింహాచలం, కింజరాపు లక్ష్మణరావు, చల్లా ప్రసాద్ జనసేన, టీడీపీ బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇంటి వద్దకే పింఛన్లు

# అందించేలా చర్యలు తీసుకోవాలి

## మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు



**బాడంగి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని 25 పంచాయతీలు లో గల సామాజిక భద్రత పింఛన్లు లబ్ధిదారులందరుకు ఇంటి వద్దకే వెళ్లీ పింఛన్లను గ్రామ సచివాలయ కార్యదర్శులు మరియు సిబ్బంది ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని బాడంగి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం ఎంపీడీవో ఆంజనేయులకు వినతి పత్రం అందించారు దీనిని ఉన్నత అధికారులకు నివేదించి నున్నట్లు ఎంపీడీవో ఆయన కు తెలిపారుఈ సందర్భంగా తెంటు రవిబాబు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీకి గ్రామ వాలంటీర్లను దూరంగా ఉంచాలని ఆదేశాలు ఇస్తే వైకాపా పార్టీ వాళ్లు రాజకీయా లబ్ధి కోసం టిడిపి పార్టీ వలనే అవ్వ తాతలకు పింఛన్లు ఇంటి వద్దకు ఇవ్వడం లేదని అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారని ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని టిడిపి పార్టీ సకాలంలో పింఛన్లను ఇంటి వద్దకే పంపిణీ చేయాలని చెబుతుందని ఆయన అన్నారు పండు టాకులతో పింఛన్ ఆట ఆడుతున్నది వైకాపా పార్టీ అని ఆయన విమర్శించారు రాబోయే ఎన్నికల్లో అసత్య ప్రచారాలు చేసేవైకాపా పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆకుల కట్ట గ్రామ సర్పంచ్ ఉయ్యాల సత్యనారాయణ కోటిపల్లి మాజీ సర్పంచ్ వంగపండు శ్రీరాముల నాయుడు వంగపండు త్రినాధ బొత్స వాని వలస టిడిపి నాయకులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.డి.ఏ సారథ్యంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

- 20 అంశాల విజన్ డాక్యుమెంట్‌తో ముందుకు
- కూటమి అభ్యర్థి గొండు శంకర్
- పార్టీ కార్యాలయం ప్రారంభం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని స్థానిక విశాఖ ఏ కాలనీలో మంగళవారం ప్రారంభయించారు. జనసేన, బీజేపీ నేతలతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ నాయకులు, కార్యకర్తల సందోహం నడుమ కార్యాలయానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ఏర్పాటు అయ్యిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి సాధించి ఉద్యోగావకాశాలు కల్పించి నిరుద్యోగంతో శతమతం అవుతున్న యువతకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించి వైకాపా విధ్వంసకర పాలనకు తెర దించుతామని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి వేణుగోపాల్ మాట్లాడుతూ, దేశంలో బీజేపీ స్వంతగా 370 స్థానాలు గెలుచుకుంటుందని, 400 స్థానాలు సాధించాలని పాటమిత్రులను కలుపుకుంటున్నామని తెలిపారు. సుస్థిర, స్థిరమైన పాలనని అందించేందుకు ఎన్ డి ఏ ను బలోపేతం చేసామన్నారు. 5వ స్థానంలో వున్న దేశాన్ని రానున్న 3ఏళ్లలో 3వ స్థానంలో నిలిపే దిశగా మోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇంచార్జి కోరాడ సర్వేశ్వరరావు మాట్లాడుతూ, వైస్సార్ సీపీ విముక్త నియోజకవర్గంగా శ్రీకాకుళంగా నిలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికి అంచెలం చెలుగా రాజకీయంగా ఎదిగిన కూటమి అభ్యర్థి గొండు శంకర్ ను గెలిపించాలని కోరారు. అనంతరం వైకాపా ను వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన మున్సిపల్ మాజీ కౌన్సెలర్ పుట్ట వెంకటేశ్వరరావు, పలువురు మత్స్యకార నాయకులకు పార్టీ కండువా వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.



# కొలతల ప్రకారం పని చేయండి

**రేగిడి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** కొలతల ప్రకారం పని చేసుకుంటే 300రూపాయిలు వేతనం వస్తుందని ఏపిఓ ఎస్ హరినాథ్ తెలిపారు. మంగళవారం లక్ష్మి పురం పంచాయతీ పప్పలవాని చెరువు లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు.చెరువు లో పనిచేస్తున్న 400మంది వేతనదారుల మస్తర్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన వేతనదారులతో మాట్లాడుతూ గతంలో కొలతల ప్రకారం పని చేసినట్లైతే 272 రూపాయలు వేతనం వచ్చేదని ఇప్పుడు దానిని 300రూపాయలకు పెంచారన్నారు. మేట్లు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు రెండు పూటలా పంపించాలని తెలిపారు.ప్రతీ వేతనదారులు తాగునీరు షెడ్ ఏర్పాటు చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఆనందరావు, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి బాబు,మేట్లు పాల్గొన్నారు.

# జగనన్న గెలుపే రాష్ట్రానికి మలుపు

## పట్టణంలో భరత్ ఇంటింటా ఎన్నికల ప్రచారం



అనకాపల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: పట్టణంలోని జీవీఎంసీ 81వ వార్డులో కార్పొరేటర్ పీలా సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఆదినారాయణ మహిళా కళాశాల నుండి సంతోషమాత గుడి వరకు వైఎస్సార్సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ వారి సతీమణి నివేదిత కు ప్రజలు పూల వర్షంతో అఖండ స్వాగతం పలికి అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గెలుపే రాష్ట్రానికి మలుపు అని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. నవరత్నాలతో రాష్ట్రంలో పేదలందరికీ న్యాయం జరిగిందని, అర్హులందరికీ జగనన్న సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని అన్నారు. మే 13 జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎంపీగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యేగా నేను పోటీ చేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేగా నాకు ఒక అవకాశం ఇస్తే అనకాపల్లి నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పీలా శ్యామ్ గణేష్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా శివ, నూకంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, బోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, గౌరీ పిఎస్ చైర్మన్ వీళ్లూరి శివ సూరి, వీళ్లూరి ప్రసాద్, బుద్ధ జగన్, దాడి నారాయణ రావు, భేశెట్టి వార, కాండ్రేగుల సాంబ, సూరిశెట్టి శివాజి, కాండ్రేగుల శ్రీను, విళ్లూరి సంతోష్, మంత్రి మురళీకృష్ణ, కాండ్రేగుల రాము, బొడ్డెడా మోహన్, పేతకంశెట్టి గోపి, దాడి గోపి, వేగి తిన్నాద్, కర్రీ ఉమా, కాండ్రేగుల తులసిరావు, సూరిశెట్టి భాను, పెంటకోట అంజి, పెంటకోట సంతోష్, బొడ్డేడ స్వామి, ముగసాల నరసింగరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలి మృతి

ఆనందపురం,ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:మండలంలో మంగళవారం గుండెపోటుతో యువకుడు మృతి చెందాడు వివరాల్లోకెళ్తే గిడిజాల గ్రామపంచాయతీ వేమ గొట్టిపాలెం గ్రామానికి చెందిన సుంకరి బాలకృష్ణ వయసు 39 సంవత్సరాలు , కూలి పనులు చేసుకుంటూ ఎప్పటిలాగే ఈరోజు కూడా చెరువు పనికి బయలుదేరుతున్న సమయంలో ఉదయం 8:30 సమయంలో చెరువు పనులో ఉంటుండగా కొద్దిగా ఛాతిలో నొప్పి రావడంతో ఆనందపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో టోల్గేట్ వద్దకు వచ్చేసరికి చనిపోయాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు, భార్య లక్ష్మి కూలి పనులు చేసుకుంటూ అలాగే కుమార్తె,ఇంటర్మీడియట్ సెకండియర్ కుమారుడు ఇంటర్మీడియట్,ప్రథమ సంవత్సరము చదువుతున్నట్లు తెలిపారు

# కోరాడ కు నీ భవిష్యత్తుకు నాది గ్యారెంటీ హామీ ఇచ్చిన చంద్రబాబు



భీమునిపట్నం,ఏప్రిల్ 02, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు హైదరాబాద్ వారి నివాసంలో వారిని కలవగా నీ భవిష్యత్తుకు నాది గ్యారెంటీ అని హామీ ఇవ్వడం జరిగింది అయినప్పటికీ భీమిలి నియోజకవర్గం లో ప్రస్తుత స్థితిగతులపై చర్చించి నియోజకవర్గం లో ప్రకటించిన శాసనసభ్య అభ్యర్థి నియామకం వల్ల పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని అభ్యర్థిని మార్చడం కొరకు పునరాలోచిన చేయాలని కోరిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు.

# నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

### -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

### ఒత్తిడికి లోను కాకుండా ఆత్మస్థైర్యంతో విధులు నిర్వర్తించాలి

### నిబంధనలను తు.చ. తప్పక పాటించాలి



అనకాపల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ రానున్న సార్వత్రిక ఎన్నికలలో అధికారులు, సిబ్బంది ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ఆత్మస్థైర్యంతో, నిబద్దతతో పోలింగ్ నిర్వహించాలన్నారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వవహించిన అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రయినీల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టరు మాట్లాడుతూ ఎటువంటి జంకు, భయం లేకుండా ధైర్యంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ప్రిసైడింగ్ అధికారులకు విధులపై శతశాతం నమ్మకం, నిబద్దత కలుగజేయాలన్నారు. చెక్ లిస్ట్ తీసుకోవడం తిరిగి అప్పగించడం, మాక్ వోటింగ్ జరపడంతో పాటు పోలింగ్ ప్రారంభానికి ముందు, ముగిసిన తరువాత ఏమేమి చేయాలో క్షుణ్ణంగా అవగాహన కలిగించాలన్నారు. ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రం తనిఖీ చేసి చూపించడం, పోలింగ్ ఏజెంట్ల బాధ్యతలు తెలియజేయడం పక్కాగా జరిగే విధంగా తర్ఫీదివ్వాలన్నారు. తరచుగా చోటుచేసుకునే తప్పులు, అవి జరుగకుండా చేపట్టవలసిన జాగ్రత్తలను చెప్పాలన్నారు. పోలింగ్ ప్రారంభమైన తరువాత ఎక్కువమంది వుంటే, ఏవిధంగా నియంత్రించవచ్చు, వికలాంగులు ముఖ్యంగా అంధుల వోటింగ్ లో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. వివిధ రకాల ఓట్లను ఏవిధంగా నిర్వహించాలో విపులంగా చెప్పాలన్నారు. అనంతరం అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ.చిన్నికృష్ణ అసెంబ్లీ స్థాయిలో పోలింగ్ శిక్షణ విధి విధానాలను గూర్చి మాస్టర్ ట్రైనీలకు వివరించారు.రు. ఈ శిక్షణా కార్యక్రమానికి 52 మంది మాస్టర్ ట్రైనీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ సి ప్రిన్సిపాల్ నాగలక్ష్మి,పౌర సరఫరాల డి.ఎం. జయంతి, డిఎల్ డివో నాగమణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి తదితరులు హాజరయ్యారు

# వందల కోట్లు దోచుకున్న అయ్యన్నపాత్రుడు మాపై విమర్శలా?



నర్సీపట్నం, ఏప్రిల్ 2 , మేజర్ న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వంలో వందల కోట్లు దోచుకున్న అయ్యన్నపాత్రుడు, అతని కుమారుడు మమ్మల్ని విమర్శించడం, మాపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, లంచాల గురించి, దోపిడీల గురించి, ప్యాకేజీల గురించి, దౌర్జన్యాల గురించి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతున్నాడని, మాపై విమర్శలు చేస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. లంచాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, ప్యాకేజీలకు ఫాంటు షర్టు వేస్తే అది అయ్యన్నపాత్రుడేనని ప్రజలందరికీ తెలుసునన్నారు. అనేకసార్లు మంత్రిగా ఉండి వందల కోట్లు దోచుకున్న అయ్యన్న మమ్మల్ని విమర్శించడం ఏమిటన్నారు. 1983లో అయ్యన్న ఆస్తి ఎంత? ఈరోజు ఎంతని, నీవు దోపిడీలు దౌర్జన్యాల గురించి మాట్లాడేవాడివా అన్నారు. ప్రజలందరూ చీకొడుతున్నారని అయ్యన్న తెలుసుకోవాలన్నారు. రంగురాళ్ల వ్యాపారస్తులను బెదిరించి అయ్యన్నపాత్రుడు ఎంత దోచుకున్నాడో ప్రజలందరికీ తెలుసునని, రంగురాళ్ల విషయంలో మాపై విమర్శలు చేసే అధికారం కూడా అయ్యన్నకు లేదన్నారు. లేటరైట్ వ్యాపారస్తుడిని అయ్యన్న, అయ్యన్న కుమారుడు, ఇంటికి వెళ్లి అతడిని తుపాకీతో బెదిరించి 10 కోట్లు కొల్లగొట్టడం ప్రజలకు తెలుసన్నారు. అయ్యన్న మంత్రిగా ఉన్నప్పుడు ఒక ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఒక పోస్ట్ ఇవ్వలేదని, అతనిని ఇంటికి రప్పించి హింసించిన సంగతి అందరికీ తెలుసన్నారు. బినామీగా వేల ఎకరాలు భూమిని అయ్యన్న సంపాదించాడని, ఒక్క గొలుగొండ మండలంలోనే వందల ఎకరాలు ఉన్నాయన్నారు. విశాఖలో 200 ఎకరాల రిసార్ట్స్, నర్సీపట్నం దగ్గరలో లిక్కర్ ఫ్యాక్టరీ, అందరికీ తెలుసన్నారు. అయ్యన్న కు టిడ్కో గృహాల గురించి మాట్లాడే అర్హత లేదని, తెలుగుదేశం ప్రభుత్వంలో 35 కోట్లు ఖర్చు పెట్టి వదిలేశారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 93 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. అయ్యన్న కుమారుడికి ఎంపీ సీటు ఎందుకు రాలేదని ఒక తెలుగుదేశం నాయకుడిని అడిగితే , రెండు తెలుగు రాష్ట్రాల్లో చెడ్డ పేరు ఉందని చంద్రబాబు నాయుడు దగ్గర రిపోర్టు ఉందని అందుకే ఎంపీ టికెట్ ఇవ్వలేదని అన్నారన్నారు. పొరపాటున అయ్యన్నపాత్రుడు గెలిస్తే మన నర్సీపట్నం నియోజకవర్గాన్ని పక్క జిల్లాకు అమ్మేస్తాడని విమర్శించారు . ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా నర్సీపట్నం నియోజకవర్గంలో మరోసారి వైసీపీ జెండా ఎగరేయడం ఖాయమని ఎమ్మెల్యే తెలిపారు.

# వారాహి విజయభేరి యాత్రను జయప్రదం చేయండి.

### - మాజీ మంత్రి, ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ



అనకాపల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: ఈనెల 5వ తేదీన అనకాపల్లిలో నిర్వహించనున్న పవన్ కళ్యాణ్ వారాహి విజయభేరి బహిరంగ సభ, రోడ్ షోని విజయవంతం చేయాలని ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక రింగ్ రోడ్లో గల జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలిదశ ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ కళ్యాణ్ వారాహి విజయ భేరి పేరున ఉత్తరాంధ్రలో ప్రచారం నిర్వహించనున్నారని అన్నారు. గత నెల 30వ తేదీన పవన్ కళ్యాణ్ మొదలుపెట్టిన వారాహి విజయభేరి యాత్రను ఉత్తరాంధ్రలో అనకాపల్లితో పాటు నెల్లిమర్ల, ఎలమంచిలి, పెందుర్తి ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనకాపల్లిలో ఐదవ తేదీన సాయంత్రం మెయిన్ రోడ్లో బైక్లతో రోడ్ షోతో పాటు నెహ్రూచౌక్ జంక్షన్లో బహిరంగ సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి, టిడిపి, జనసేన పార్టీలని సంయుక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆరోజు నిర్వహించే రోడ్ షోలో పవన్ కళ్యాణ్ స్థానిక సమస్యలపై మాట్లాడుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బిజెపి, జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు అన్ని వర్గాల వారు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపి పట్టణ అధ్యక్షులు నారాయణరావు, మళ్ల సురేంద్ర, టీడీపి, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# చోడవరంలో 6 మద్యం ఫుల్ బాటిల్స్ పట్టివేత



చోడవరం ,ఏప్రిల్ 2 ,మేజర్ న్యూస్- చోడవరం పట్టణంలోని చీడికాడ రోడ్డు జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 6 ఫుల్ బాటిల్స్ మద్యం ను చోడవరం ఎస్ ఐ, డి .శేఖరం పట్టుకున్నారు. మంగళవారం సాయంత్రం మాడుగుల మండలం వీరవిల్లి అగ్రహారం గ్రామానికి చెందిన సుంకరి మహేష్ కుమార్ మద్యం బాటిల్స్ తరలిస్తూ పట్టుబడ్డాడు. మద్యం సీసాలను స్వాధీనం పరుచుకొని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## జికెఆర్ పురం గ్రామస్తుల దాహం కేకలను తీర్చండి

### టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు

**బాడంగి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో గల జీకే ఆర్ పురం గ్రామ ప్రజలు సుమారుగా మూడు నెలల నుండి త్రాగునీరు కోసం కటకటలాడుతున్నారని వారి దాహం కేకలను తీర్చండి అని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు మంగళవారం ఎంపీడీవో ఆంజనేయులు కు తెలియపరిచారు ఈ ఏడాది ఇప్పటికే ఎండలు తీవ్రత అధికంగా ఉందని విద్యుత్తు లేదా టెక్నికల్ ఏ సమస్య అయినా సరే వెంటనే పరిష్కరించి ఆ గ్రామ ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలని రవిబాబు కోరారు రక్షిత మంచినీటి పథకం ద్వారా 25 పంచాయతీల్లో కూడా తాగునీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తుచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు సమస్యా ఏదైనా సరే వెంటనే పరిష్కరించి ఆ గ్రామానికి త్రాగునీరు త్వరగా అందించడం జరుగుతుందని ఎంపీడీవో ఆంజనేయులు హామీ ఇచ్చారు.

## అర్జాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



**రావికమతం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** అర్జాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. కొత్తకోట పిహెచ్సి వైద్యాధికారిణి రజిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి 384 మంది రోగులు తరలివచ్చారు వీరందరికీ వైద్యాధికారి రజిని, వైద్యాధికా రి శ్రీనివాస్ వచ్చి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు సకాలంలో పంపిణీ చేయాలంటూ తెదేపా వినతి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** వాలంటీర్లు పింఛన్లు పంచరాదన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సచివాలయాల సిబ్బంది ద్వారా పింఛన్లను సకాలంలో వారి ఇళ్లకే అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలంటూ మండలానికి చెందిన తెదేప నాయకులు ఎంపీడీవో రాధికాకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. మండల తెదేపా అధ్యక్షుడు గౌరీ శంకర్రావు ఎంపీడీవో రాధికాను కలిసి పింఛన్ల విషయంలో సచివాలయాలు వద్ద నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లను పంపిణీ చేసే విధంగా పింఛన్లను పంపిణీ చేసే విధంగా చొరవ తీసుకోవాలంటూ ఈ సందర్భంగా ఎంపీడీవోకి ఇచ్చిన వినత పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ తెలుగు యువత అధికార ప్రతినిధి చందక ఆనంద్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి సన్యాసినాయుడు, చింతపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తట్టబంద త్రాగినీటి పథకానికి విద్యుత్ సరఫరా నిలిపి వేయలేదు

### మండల విద్యుత్ శాఖ ఏఈ నందన్

**రావికమతం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో తట్టబంద పంచాయతీ త్రాగు నీటి సరఫరాకు విద్యుత్ సరఫరా నిలిపివేయలేదని విద్యుత్ శాఖ మండల అసిస్టెంట్ ఇంజనీర్ నందన్ తెలిపారు. బిల్లు బకాయి చెల్లించనందున తట్టబంద పంచాయతీ త్రాగునీటి పథకం, వీధి దీపాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసరని నేటి దినపత్రిక సూర్య లో మంగళవారం వెలువడిన కథనానికి స్పందించిన ఆయన సూర్య విలేఖరీ తో మాట్లాడుతూ విద్యుత్తు బకాయిలు చెల్లించని సచివాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని తట్టబంద లైన్మెన్ కు ఆదేశాలు జారీ చేశామన్నారు. సమాచార లోపం వలన లైన్మెన్ త్రాగునీటి పథక సరఫరా నిలిపివేశారన్నారు ఈ విషయం తెలిసిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన సరఫరా పునరుద్ధించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. మంగళవారం ఉదయమే విద్యుత్ సరఫరా పునరుద్ధించేమని ఏఇ నందన్ తెలిపారు.

## ఉపాధి కూలీలకు ఏప్రిల్ ఒకటి నుంచి వేతనం పెంపు

### ఏపిడి మణికుమార్

**రావికమతం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు ఏప్రిల్ ఒకటి నుంచి గరిష్టంగా 3వందల రూపాయలు చెల్లించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని డుమ ఏపీ డి మణికుమార్ తెలిపారు. మండలంలో కవ్వగుంట లో మంగళవారం నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ ఏడాది మార్చి 31 వరకు ఉపాధి కూలీలకు గరిష్టంగా 272 రూపాయలు దినసరి కూలి ఉండేదన్నారు. వేసవి దృష్ట్యా దీనిని 3వందల రూపాయలకు ప్రభుత్వం పెంచిదన్నారు. ఉపాధి కూలీలు దీనిని సద్వినేకపరచుకోవాలని కోరారు. ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున వేకువ జామునే పనుల్లోకి వెళ్లి 10 గంటలకు ఇంటికి తిరిగి వెళ్లాలని హితవు



పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో కాశి, వీఆర్పీ వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## సుభిక్ష పాలన జగన్ ప్రభుత్వంలోనే సాధ్యం

### ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ

**పూసపాటిరేగ, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే అది జగన్ ప్రభుత్వంలోనే సాధ్యమని, తాజాగా జరగబోయే ఎన్నికల్లో కూడా జగన్ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని నిర్మల ఎమ్మెల్యే, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పూసపాటిరేగ మండలంలోని గుంపాం, తొత్తడం గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బడ్డుకొండకు మహిళలు హారతులు పట్టి విజయ తిలకాన్ని దిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ గతంలో తాను జడ్పీ చైర్మన్గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా నెల్లిమర్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా ఓటర్లకు వివరించారు. మరలా తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే బొడ్డుకొండ వ్యక్తం చేశారు.. తనపై పోటీ చేస్తున్న



ప్రత్యర్థి ఎన్నికల తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండకుండా అమెరికాకు వలస వెళ్లిపోవడం తప్ప ఓటు వేసిన ఎటువంటి ఫలితం ఉండదని ఈ సందర్భంగా బడ్డుకొండ ఘాటుగా విమర్శించారు.. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, నాయకులు త్రినాథ రావు, లక్ష్మీనారాయణ, ఎర్ల రామకృష్ణ, ఎల్లం నాయుడు,లక్ష్మణరావు, సర్పంచులు కోట్ల రఘు, గణేష్, సీతారాం, శ్రీరామ్మూర్తి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొట్టిపల్లిలో వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

**కొత్తూరు, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం యల్ యన్ పేట మండలం గొట్టిపల్లి పంచాయితీ లో ఆరుగురు వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను పంచాయితీ కార్యదర్శి యల్ వి వి కామేశ్వరరావు అందజేశారు. ఈ రాజీనామా లు యం పిడిఓ ఆమోదించాల్సి ఉంది. గత ఎన్నికల్లో జగనన్న గెలుపు కోసం పని చేసామని ఆ తర్వాత జగనన్న ప్రభుత్వంలో భాగస్వామ్యం గా పనిచేసామని వారు వెల్లడించారు.ప్రజలకు అవినీతి లేకుండా నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలంటే మళ్ళీ జగన్ ప్రభుత్వం రావడానికి ఎన్నికల ప్రచారంలో వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే జగనన్న కోసం ఎమ్మెల్యే మద్దత్తు కావాలని అన్నారు. కొమ్ముపలస పంచాయితీ లో కూడా వాలంటీర్లు రాజీనామా చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు ద్వారా తెలిసింది.



## నాగార్జునకు బాబు ష్యూరిటి.. కళా గెలుపునకు గ్యారంటీ

**చీపురుపల్లి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** టీడీపీ అధినేత పిలుపు మేరకు ఉండవల్లి వెళ్లిన కిమిడి నాగార్జున కు చంద్రబాబు ష్యూరిటీ లభించింది. దీంతో టీడీపీ అభ్యర్థి కళా వెంకటరావు గెలుపునకు గ్యారంటీ లభించినట్టు అయ్యిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఉండవల్లి లో నాగార్జునతో పార్టీ నేతలు చర్చించి తీసుకున్న నిర్ణయం మేరకు ప్రకటించిన అభ్యర్థిని గెలిపించే బాధ్యత తీసుకోవాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే సరైన గుర్తింపు ఇచ్చే బాధ్యత తనదని బాబు భరోసా ఇచ్చినట్టు తెలిసింది. దీంతో రాష్ట్ర పార్టీ కార్యాలయానికి వెళ్లిన నాగార్జున బృందం తిరుగు ప్రయాణమయ్యారు. కాగా చీపురుపల్లి లో కిమిడి కళా వెంకటరావు ప్రచారం కోసం తెలుగు తమ్ముళ్లు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నెల నాలుగు నుంచి కళా వెంకటరావు ప్రచారం చేసేందుకు ముహూర్తం నిర్ణయించినట్టు సమాచారం. ఇందుకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల టీడీపీ ముఖ్య నాయకులతో పాటు జనసేన, బీజేపీ నాయకులు కూడా హాజరు కానున్నారు.

**కూటమి అభ్యర్థి కళా ను కలిసిన జనసేన నాయకులు...**

రానున్న ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు ని స్థానిక జనసేన పార్టీ నాయకులు రాజాంలో మంగళవారం



కలిశారు. చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త విసినిగిరి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. అనంతరం ముఖ్యనేతలు మాట్లాడుతూ కిమిడి కళా వెంకటరావు లాంటి మృదుస్వభావి, మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి చీపురుపల్లి నియోజకవర్గానికి రావడం మంచి జరుగుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికలలో ప్రతీ ఒక్క జనసేన నాయకుడు, కార్యకర్తలు కూటమి పార్టీ నాయకులుతో కలిసి భారీ మెజారిటీ తో గెలిపించుకునేలా పనిచెయ్యాలని తెలిపారు.

# వాలంటీర్ల పై చంద్రబాబుకు ఎందుకు అంత కక్ష్య...

## విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు పెడాడ రమణికుమారి....

మద్రిపాలెం, మేజర్ న్యూస్: వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీని వ్యతిరేకిస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం గమనర్హం అని, విశాఖ వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి అన్నారు. ఈ మేరకు పశ్చిమ నియోజకవర్గం మద్రిపాలెం ఉడా లేఅవుట్ లో గల వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వాలంటీర్ల వ్యవస్థను దెబ్బతీయాలనేదే టిడిపి యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా తెల్లవారక ముందే వాలంటీర్లు వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు ఇచ్చేవారని, అలాంటి వాలంటీర్ల వ్యవస్థ మీద చంద్రబాబుకు ఎందుకు అంత కక్ష్య అని మండిపడ్డారు. కరోనా లాంటి కష్ట కాలంలో కూడా ఈ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి పెన్షన్, రేషన్ నేరుగా వారి ఇంటి వద్దకే చేర్చేవారని, వాలంటీర్లు ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు ఏ విధంగా సేవలు చేశారో ఆమె గుర్తు చేశారు. ఇలాంటి కుట్రపూరితమైన పనులు చేస్తున్నందుకు ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటిని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమి పార్టీలకి ప్రజలు సరైన బుద్ధి చెప్తారని అన్నారు. చంద్రబాబు కోర్టుల్లో కేసులు వేసి, ప్రజలను ఇబ్బంది పెట్టడాన్ని తాము పూర్తిగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 57 వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ, మాజీ కార్పొరేటర్ గల్లా శ్రీనివాస్, 90 వ వార్డు ఇంచార్జ్ చుక్కా ప్రసాద్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పశ్చిమంలో వైసీపీ జెండా ఎగరడం ఖాయం

### ఆనంద్ సోదరి, ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమా కుమారి



విశాఖపట్నం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ కి మద్దతుగా ఆయన సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమా కుమారి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు 40వ వార్డు లో షిప్ యార్డ్ కాలనీ, కాకర లోవలో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావుతో కలిసి గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఆడారి ఆనంద్ కుమార్ ని గెలిపించుకుంటే మీ భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు. ఈసారి తప్పకుండా పశ్చిమంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆనంద్ కుమార్ ని ఎందుకు గెలిపించుకోవాలని విషయాన్ని ప్రజలకు . ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడి పథకాలు అన్ని వస్తున్నాయా లేవా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్ రెడ్డిని మరల మనం ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవోదయలో వైజాగ్ సైనిక్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ




విశాఖపట్నం, ఏప్రిల్ 2 మేజర్న్యూస్ వైజాగ్ సైనిక్ అకాడమీ 2024 ఆల్ ఇండియా సైనిక్ ఎండ్ ఆర్.ఎమ్.ఎస్ ఎంట్రన్స్ పరీక్షలలో వైజాగ్ సైనిక్ ఎకాడమీ సంస్థ అత్యుత్తమ ఫలితాలను సొంతం చేసుకుంది సందర్భంగా ఆదివారం వైజాగ్ సైనిక్ అకాడమీ విద్యార్థులకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా వైజాగ్ సైనిక్ అకాడమీ డైరెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఆరవ తరగతికి జరిగిన ప్రవేశ పరీక్షలో 300 మార్కులకు 283 మార్కులతోఆల్ ఇండియా 43 వ ర్యాంకు సాధించిన మేధర్షి రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి స్థానంలో నిలిచారు.తొమ్మిదవ తరగతికి జరిగిన ప్రవేశ పరీక్షలో 400 మార్కులకు గాను 358 మార్కులతోఆల్ ఇండియా 205 వ ర్యాంకు సాధించిన కంది రేయాన్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ స్థానంలో నిలిచారు . ఆర్.ఎమ్.ఎస్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో సీటు సాధించిన మొట్టమొదటి కవల సోదరీమణులు రౌతు శ్రీనిత మరియు రౌతు శ్రీహిత వైజాగ్ సైనిక్ అకాడమీ నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు రెండు సీట్లు సాధించారు. వీరు ఆర్.ఎమ్.ఎస్ సీట్లతో పాటు సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ లోనూ స్టేట్ టాపర్స్ గా నిలిచారు.వీరితో పాటు సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ లో 300 మార్కులకు 250 మార్కులకు పైగా సాధించిన మా విద్యార్థులు గందబోయిన శ్రీకర్(262/300) మరియు వరుణ్ కృష్ణ(253/300) స్టేట్ టాపర్స్ గా నిలిచారు.వీరిని 31 మార్చి న వైజాగ్ డిసిపి లక్ష్మీ నారాయణ మరియు డాక్టర్ శారదా దేవి శాలువా తో మొమెంటోస్ మరియు ప్రైజు మనీతో సత్కరించారు.కోచింగ్ సెంటర్ స్థాపించి మొదటి సంవత్సరం లోనే ఇంతటి ఘన విజయం సాధించినందుకు వైజాగ్ సైనిక్ అకాడమీ డైరెక్టర్ భాస్కర్ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఆటిజంపై అవగాహన అవసరం

### - అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరరావు.



అనకాపల్లి, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్: ఆటిజంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని కొప్పాక భవిత కేంద్రంలో ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా ఆటిజం అవగాహన దినాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 70 కోట్ల మంది ఆటిజంతో బాధపడుతున్నారన్నారు. పుడుతున్న ప్రతి 100 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం వచ్చే అవకాశం ఉందని, బాలికలతో పోల్చుకున్నట్లయితే బాలురులో 400 రెట్లు ఎక్కువగా వృద్ధి చెందుతుందన్నారు. ఆటిజం రావడానికి జన్యుపరమైన కారణాలతో పాటుగా సామాజిక పర్యావరణ కారణాలు ఉన్నాయి. గర్భస్థ దశలో తల్లి తీవ్ర ఒత్తిడి –ఆందోళనకు లోనైనా, మాదకద్రవ్యాలను సేవించటం వలన, నెలలు నిండకుండా పుట్టటం మూలంగానూ ఆటిజం రావటానికి ముఖ్య కారణాలన్నారు. అదేవిధంగా జనన అనంతరం పిల్లల పోషకాహార లోపం వలన, పిల్లలలో ఉద్వేగపరమైన సమస్యల వలన, తల్లిదండ్రులు గొడవ పడుతూ ఉండటం వలన పిల్లలలో మానసిక ఉద్వేగ భద్రత లోపించి ఒంటరితనం పెరిగి ఆటిజం అభివృద్ధి చెందుతోందన్నారు. వీటికి తోడు జన్యు ఉత్పరివర్తనాలు వలన కూడా ఆటిజం వస్తుందన్నారు. ఆటిజం నివారించడానికి "తల్లిదండ్రులు" ప్రత్యేక ఉపాధ్యాయులు, సైకలాజికల్ కౌన్సిలర్ల సహాయ సహకారంతో సైకలాజికల్ థెరపి, కౌన్సిలింగ్, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థెరపీ ఇప్పించాలన్నారు. విద్యార్థులు తమ పనులు తాము చేసుకునే విధంగా, ఏకాగ్రత పెంచే విధంగా హైపర్ ఆక్టివ్ నెస్ ని తగ్గించి సామాజిక పునరావాసం చేసేందుకు అవకాశం ఉందని ప్రత్యేక ఉపాధ్యాయులు బివి వరప్రసాద్ వివరించారు. తల్లిదండ్రులు మానసిక స్థైర్యాన్ని కోల్పోకుండా పిల్లలకు అండదండగా ఉండాలని, జీవన శైలిని మార్చుకొని పిల్లలకు ఉద్వేగ భద్రత కల్పించాలని, ప్రత్యేక ఉపాధ్యాయుల సలహా, సహకారం తీసుకోవాలని కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరరావు, కొప్పాక హెచ్ఎం సుమమణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి 20 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు పాల్గొన్నారు. భవిత కేంద్రంలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులు యస్.యేసు రత్నం, సిహెచ్.రమాదేవి పాల్గొన్నారు

## జనసేన పార్టీ నుండి వైసీపీలోకి భారీగా చేరికలు



ఆనందపురం ,ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ ఆనందపురం మండలం ఆనందపురం పంచాయతీ నుండి జనసేన ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన కరోతు సూరప్ప నాయుడు తన అనుచరులతో స్థానిక శాసనసభ్యులు ముత్తం శ్రీనివాసరావు గారికి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు మండల పార్టీ యూత్ ప్రెసిడెంట్ చందక స్వామి బంటుబిల్లి సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల రెడ్డికి ధన్యవాదాలు

### పాడేరులో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం



పాడేరు,ఏప్రిల్ 02,మేజర్ న్యూస్ : నాపై, నా నాయకత్వం పైనా నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ పాడేరు అభ్యర్థిగా నన్ను నియమించినందుకు ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి గారికి ధన్యవాదాలు. కాంగ్రెస్ పార్టీలో నాకు ఈ ఉన్నత స్థాయి గౌరవం ఇచ్చినందుకు షర్మిల రెడ్డి గారికి జీవితాంతం రుణపడి ఉంటాను. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా పాడేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి షర్మిల గారికి బహుమతిగా అందిస్తాం. వైయస్సార్ ఆశయాలు సాధించే దిశగా పాడేరులో మళ్ళీ కాంగ్రెస్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా అడుగులు వేస్తామని అన్నారు.

## చోడవరంలో 28 నాటు సారా ప్యాకెట్లు పట్టివేత

చోడవరం, ఏప్రిల్ 2 ,మేజర్ న్యూస్ – చోడవరం పట్టణంలోని చీడికాడ రోడ్ లోని ఐటిఐ కాలనీ దగ్గర ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిషేధించిన నాటు సారాయిని చోడవరం ఎస్ ఐ డి శేఖరం పట్టుకున్నారు. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు మంగళవారం సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించగా 28 నాటు సారా ప్యాకెట్లతో చోడవరం పట్టణానికి చెందిన బంగారి దుర్గ ప్రసాద్ పట్టుబడ్డాడు. సారాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకి తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు.

# మార్పు చేయకుంటే ఓటు వేసేదే లేదు

## - భరత్‌కు తేల్చి చెప్పిన ఐదు మండలాల నాయకులు
## - మరోసారి అధిష్టానంతో చర్చిస్తానన్న శ్రీ భరత్



**శృంగవరపుకోట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** చివరి నిమిషం వరకు ఎస్ కోట టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ను గొంప కృష్ణకే కేటాఇస్తారని ఆయన వర్గం ఆశపడి బంగపడ్డ విషయం తెలిసినదే ఈ విషయమే గొంప కృష్ణకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కేటాయించలేదని ఐదు మండలాలకు చెందిన ఆయన వర్గం తమ పదవులకు రాజీనామాలు కూడా చేశారు. దీంతో మంగళవారం నియోజకవర్గనికి చెందిన ఐదు మండలాలు అధ్యక్ష పదవులకు రాజీనామాలు చేసిన నాయకులు గొంప వెంకటరావు, రాయవరపు చంద్రశేఖర్. లఘుడు రవి. గౌరపల్లి రాము నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి మొదలగు వారితో పట్టణములోని గొంప కృష్ణ నివాసములో విశాఖ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ మంగళవారం సమావేశమై సుమారు నాలుగు గంటల పాటు వారితో చర్చించారు. ఈ సందర్భంగా వారు శ్రీ భరత్ తో మాట్లాడుతూ కృష్ణకు టిక్కెట్టు ఇస్తామని నమ్మించి మోసం చేశారని నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే టికెట్ మార్పు చేయాలని. మార్పులు చేయని యెడల టిడిపి పార్టీ టిక్కెట్టు ఇచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థికి మేము ఓటు వేసేది లేదని. ఎంపీ అభ్యర్థి అయిన మీకు (శ్రీ భరత్ కు) మాత్రం ఓటు వేస్తామని. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మేము కృష్ణ ను నిలబెట్టుకుని అధిక మెజార్టీతో గెలిపించుకుని మీ వద్దకు తీసుకుని వస్తామే తప్ప ఆమెకు ఎట్టి పరిస్థితులను మేము ఓటు వేయలేమని తెలుపమన్నారు. ఈ సందర్భంగా శ్రీ భారత్ మాట్లాడుతూ తప్పు జరగడం వాస్తవమే నని. ఎస్ –కోట నియోజవర్గంలో పార్టీని ఇంత బలోపేతంగా తయారు చేసినందుకు కృష్ణకు మీకు కూడా నేను కూడా రుణపడి ఉంటానని కృష్ణ టికెట్ ఇవ్వకపోవడం వలన మీరు పడుతున్న అవమానాలను అధిష్టానం దృష్టి తీసుకుని వెళ్లి రెండు రోజుల్లో సమస్య పరిష్కా మయ్య విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చామన్నారు. గొంప కృష్ణ మరియు అతని వర్గంతో చర్చిస్తున్న శ్రీ భరత్..

## పింఛన్ల సొమ్ము సొంత కాంట్రాక్టర్లకు
# దోచిపెట్టిన జగన్ రెడ్డి



**శృంగవరపుకోట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** అవ్వ తాతలకు ఇస్తామని చెబుతున్న రూ 13 వేల కోట్లు పెన్షన్ సొమ్ము ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దోచి పెట్టారని.. దీంతో నిధులు కొరత ఏర్పడడంతో పింఛన్లు పంపిణీ చేయలేని వారిగా మారి ఆ కొరతను ఎన్నికల కమిషన్ తెలుగుదేశం పార్టీలపై నెట్టివేయడం సమంజ సం కాదని జగన్ రెడ్డి స్వార్థ రాజకీయాల వలన పెన్షన్ దారులు వాలంటీర్లు నష్టపోతున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జివిస్ నాయుడు అన్నారు. వైసిపి తమపై దుష్ప్రచారం చేస్తుందని దీనిని అరికట్టాలని కోరుతూ ఎంపీడీవో సాంబశివరావుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు వినతిపత్రం అందించాయి అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సేపద్యంలో నగదు పంపిణీ చేసే కార్యక్రమం నుండి వాలంటీర్ లను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని అయితే జగన్ రెడ్డి మాత్రం కేవలం తెలుగుదేశం వలన వాలంటీర్లను పింఛన్ లా పంపిణీ చేయకుండా ఆపి వేయించారని చెప్పడం విడ్డూరమ న్నారు వెంటనే ఆ పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలని వీరు కోరారు కార్యక్రమంలో రెడ్డి వెంకన్న మల్లేశ్వరరావు రామకృష్ణ చిన్నికృష్ణ వాసు చెక్క కిరణ్, బి శెట్టి అరుణ ఇందుకురి శ్రీనివాసరాజు భరత్ తదితరులు ఉన్నారు.

# ఎంపీగా నన్ను.. ఎమ్మెల్యేగా అనురాధను గెలిపించాలి

## ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



**మాడుగుల, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా నన్ను, మాడుగుల నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనురాధను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపముఖ్యమంత్రి, అనకాపల్లి వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు కోరారు. స్థానిక బసవా రామపరమేష్ గొడౌన్ వద్ద మండపంలో గల వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా ముత్యాలనాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో 111 పంచాయతీలు అభివృద్ధి చేయడంతో పాటు 100 పక్కా తారురోడ్లతో పాటు నాణ్యమైన సీసీ రడ్లు, డ్రైనేజీలు దాదాపు పూర్తి చేయడం జరిగింద న్నారు. రూ.178 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. సామాన్యుడినైనా మంచి గుణవంతడని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకంతో అనకాపల్లి ఎంపీ టికెట్ ప్రకటించారన్నారు. ఎమ్మెల్యే కాక ముందు, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, మంత్రి అయినా, డిప్యూటీ సీఎం హోదా వచ్చినా స్వగ్రామం తారువాలో వేపచెట్టు కిందే ప్రజలకు అందుబాటులో ఉండి నమ్మిన సిద్ధాంతం ప్రకారం పదేళ్లుగా సేవలందించడం జరుగుతుం దన్నారు. తాజాగా పార్లమెంట్ అభ్యర్థిగా విజయం సాధించి అదే చిత్తశుద్ధితో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. మాడుగులలో మరలా బడ్డు కళావతి తర్వాత ఇన్నేళ్లకు మహిళా అభ్యర్థికి మాడుగుల టికెట్ సీఎం జగన్ ప్రకటించారంటే ఇక్కడి ప్రజలపై ఆయనకున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. నా బిడ్డ అనురాధను మీ బిడ్డగా చూసుకొని భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాడుగుల అభ్యర్థి ఈర్లె అనురాధ మాట్లాడుతూ కరోనా సైతం లెక్క చేయకుండా మంచం మీద నుడి దిగలేని అవ్వాతాతలకు ఒకటో తేదీనే తలుపు తట్టి పింఛను అందజేసిన వాలంటీర్ల సేవలను చంద్రబాబు అండ్ కో అడ్డుకోవడం దారుణమన్నారు. మళ్లీ జన్మ భూమి కమిటీలను రంగంలోకి దింపి ప్రజలను దోచుకోవడానికి చూస్తున్నా రని, మరలా సీఎంగా జగన్ రాకపోతే ప్రజలు ఏం కోల్పోతారో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీఎం జగన్ ఆశీస్సులతో తన తండ్రి సహకా రంతో మాడుగుల ప్రజలకు సేవలు అందించే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రంలో మండల పరిషత్ అధ్యక్షులు తాళపురెడ్డి వెంకటరాజారామ్, వైసీపీ మండల అధ్యక్షులు పెదబాబు, జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనాథు శ్రీనివాసరావు, వైసీపీ పట్టణ బమ్మిశెట్టి శ్రీనివాసరావు, గొల్లవిల్లి సంజీవరావు, మాడుగుల మండలానికి సంబంధించి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 200 లీటర్లతో నలుగురు వ్యక్తులు అరెస్ట్



**సీతంపేట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** సీతంపేట ఎస్.ఐ ఎం . జగదీశ్ నాయుడు తన సిబ్బందితో మండ గ్రామ సమీపంలో గల జీడితోట వద్ద రెయిడ్ చేయగా 200 లీటర్ల నాటుసారాతో ఐదుగురు వ్యక్తులు తారస పడగా, నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు, వారిపై సీతంపేట ఎస్.ఐ గారు కేసు నమోదు చేసి, రిమాండ్ కి పంపించారు. తప్పించుకున్న వ్యక్తీ ఆచూకి కోసం గాలిస్తున్నట్లు సీతంపేట ఎస్.ఐ నాయుడు మంగళవారం తెలిపారు.

# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికలు – 2024 కోసం ఎచ్చెర్ల మండలం శివాని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక ఇతర ముఖ్య అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈవిఎమ్, ఇతర అనుబంధ యూనిట్లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతతో పాటు, 24 గంటలు కాస్టింగ్ జరిగేలా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ముందుస్తు ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సులువుగా వాహనాలు చేరుకునేలా నిర్మిస్తున్న రహదారి పనులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన తరువాత కట్టుదిట్టమైన భద్రత మధ్య శివాని కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు తీసుకొని వస్తారని, రిసప్షన్ కేంద్రం వద్ద ఈవిఎమ్ లను స్వీకరించి, ఒక నిర్దిష్టమైన రూట్ లో ఆయా నియోజక వర్గాలకి కేటాయించిన స్ట్రాంగ్ రూమ్ లకి తరలించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్ లను రిసెప్షన్ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూం వరకు తీసుకుని వొచ్చే సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కలర్ కోడ్ ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పి జి.ఆర్ రాధిక పోలీసు బందోబస్తు పరంగా అన్ని విధాల భద్రతా చర్యలు తీసుకోవడం, కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ లేకుండా, సులువుగా చేరుకునేలా జిల్లా ఎన్నికల అధికారితో సమన్వయం చేసుకోవడం లాంటి అంశాలపై వివరించారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, శ్రీకాకుళం ఆర్డీవో సిహెచ్ రంగయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, పలువురు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు పరిశీలనకు హాజరయ్యారు.

# మత్స్యకారుని మృతదేహం లభ్యం



**గొలుగొండ, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** తాండవ రిజర్వాయర్‌లో ఓటు బోల్తా పడి గల్లంతైన మత్స్యకారుడు గరగల అప్పారావు మృతదేహం మంగళవారం ఉదయం లభ్యమైంది. మండలం పొగచెట్ల పాలెంకు చెందిన గరగల అప్పారావు, జెన్ని పోతురాజులు ఆదివారం రాత్రి రిజర్వాయర్లో చేపలు వేటకు వెళ్లగా బోటు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పోతురాజు ఒడ్డుకు చేరుకోగా అప్పారావు గల్లంతయ్యాడు. గొలుగొండ ఎస్సై బీ.కళష్ణారావు ఆధ్వర్యంలో మత్స్యకారులు రెండు రోజులుగా అప్పారావు ఆచూకీ కోసం వెతకగా మంగళవారం మృతదేహం లభ్యమైంది.

## ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్స్ అందజేయాలి

### ఎంపీడీఓవినతి పత్రం ద్వారా విన్నవించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల

**లక్కవరపుకోట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామం లో సచివాలయం సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పెన్షన్లు పంపిణీ చేయించక పోవడానికి నిధులు కొరతే కారణం గాని ఎన్నికల కమిషన్ తెలుగుదేశం కాదని వెంటనే పెన్షన్స్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలనీ కోరుతూ ఎల్ కోట ఎంపీడీఓ కి టీడీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొల్ల లలిత కుమారి వినతి పత్రం ద్వారా కోరారు రతారు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా 13000 కోట్ల రూపాయలు డబ్బును గుత్తేదారులకు పేమెంట్ చేస్ని పెన్షన్ల కు డబ్బులు లేకుండా చేసి ఆ నెపాన్ని టీడీపీ పై ఎన్నికల కమిషన్ పై తోసేస్తున్నారని అన్నారు వృద్ధులు,వికలాంగులు ఇతర పెన్షన్ల లబ్ధిదారు లకు ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలి అని .వాలంటీ ర్లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి అని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది కనుక వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరారు శించింది. ఈ నేపథ్యంలో పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆదేశాలిచ్చారు కనుక ఆ పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలి అని రాష్ట్రంలో ఉన్న సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకొని లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 5 మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు ఈ వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం అన్ని మండలాల్లో నిర్వహించి నట్లు లలిత కుమారి తెలిపారు.

## దివ్యాంగులకు ఉచిత శిక్షణ

**మాకవరపాలెం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** దివ్యాంగులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సు శిక్షణ ఇస్తామని మ్యుచువల్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సతీష్ తెలిపారు. ఈ నెల 15 నుంచి మే 15వ తేదీ వరకు దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తెలుగు, ఇంగ్లీషు టైపింగ్, ఎమ్మెస్ ఆఫీసులో ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. దరఖాస్తులను ఆధార్, సదరం ధృవీకరణ పత్రంతో పాటు నాలుగు ఫొటోలతో అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 9951938520 సంప్రదించాలన్నారు.

## బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన



**గొలుగొండ, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని కృష్ణదేవిపేట పిహెచ్‌సి వద్ద మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బేటా బచావో బేటి పడావో అంటూ నినాదాలు చేశారు. బాల్యవివాహాల వల్ల ఎన్నో ఇబ్బందులు ఉంటాయని, కావున బాల్యవివాహాలకు ఎవరూ సహకరించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజరు సావిత్రి, అంగన్వాడీ సూపర్‌వైజర్ శ్రీసత్య, ఆశ, అంగన్వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మెలియాపుట్టిలో చలివేంద్రం ఏర్పాటు



**మెలియాపుట్టి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో రెవిన్యూ అధికారులు చలివేంద్రంను మంగళవారం ఏర్పాటు చేశారు. వేసవిలో మండే ఎండలు దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చిన వారు దాహంతో ఇబ్బందులు పడకూడదని ఏర్పాటు చేశామని తాసిల్దార్ జానకమ్మ తెలిపారు.ఈ సందర్భంగా అందరికి మజ్జిగను పంచిపెట్టారు. కార్యక్రమంలో డి టి.కే నారాయణ రావు, ఏ ఎస్ ఓ మనోహర్, వీఆర్వో అన్నాజీ రావు, కోటేశ్వరరావు, శామ్యూల్, పంచాయతీ కార్యదర్శి అప్పారావు, మాధవరావు రెవెన్యూ పాల్గొన్నారు.

## ఏపీలో ప్రజలు వ్యవస్థలో మార్పు విధానాల్లో మార్పు కోరుకుంటున్నారు

### శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు వ్యవస్థలో మార్పు విధానాల్లో మార్పు కోరుకుంటున్నారు అని శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి అన్నారు ఆ మార్పు కేవలం 'టీడీపీ-జనసేన-బీజేపీ' కూటమి ద్వారానే సాధ్యం అన్నారు మంగళవారం లక్కవరపుకోటలో గల తన స్వగృహం నందు ప్రెస్ మీట్ నిర్వహించిన లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమిగా ఏర్పడ్డాయి అని ఆంధ్రప్రదేశ్ కు రావలసిన నిధులు, జరగాల్సిన అభివృద్ధి కోసమే రాష్ట్రంలో మూడు పార్టీలు జతకట్టాయి అని ప్రజల శ్రేయస్సును, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కూటమి ఏర్పాటు చేయడం జరిగింది. అన్నారు ధార్మికత సంక్షేమ పథకాలు, అభివృద్ధి పట్ల నిబద్ధత కలిగిన పార్టీ తెలుగుదేశం అని రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి సంపద సృష్టించి ప్రతి ఆంధ్రునికి అండగా నిలిస్తుంది.అన్నారు రాష్ట్రంలో దళితులకు సరైన స్వేచ్ఛ లేదు. ప్రభుత్వ అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు, కేసులు పెడుతున్నారు.అని ఈ అరాచకాలపై దళితులు అంతా ఏకం కావాలన్నారు. మే 13న మీ ఓటును కూటమి అభ్యర్థులకి వేయాలి. ఎన్డీఏ కూటమి దళితులకు న్యాయం చేసే బాధ్య తను తీసుకుంటుంది.అన్నారు జగన్ రెడ్డి యువత జీవితాలతో ఆడుకుంటున్నారు అని వారి భవిష్యత్తును నాశనం చేసేలా పరిపాలన చేస్తున్నారని. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని టిడిపికి ప్రజలు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేసారు రాష్ట్రాన్ని జగన్ అప్పులపాలు చేశారు. అని ప్రతి నెల ఒకటో తేదీ నాటికి ఎవరికి జీతాలు అందరం లేదు అని ఎద్దేవా చేసారు ఆర్థికంగా దివాలా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే లక్ష్యంతో మూడు పార్టీలు జతకట్టాయి. అన్నారు తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందుతాయి.అని భరోసా ఇచ్చారు ప్రతినెలా ఒకటవ తారీఖున పెన్షన్ అందుతుంది అన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదు అని అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా 20000/- అందజేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ మరియు తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భానుడి భగ భగలకు అల్లాడిపోతున్న జనం



**వంగర, మార్చి 2, మేజర్ న్యూస్:** భానుడు భగభగలకు జనా లు తట్టుకోలేక పోతున్నా రు. ఎండధాటిని, తీవ్రతను తట్టుకోలేక ప్రజలు అల్లాడి పోతున్నారు. మంగళవారం నాడు జిల్లాలో అత్యధి కంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమో దైంది. ఏప్రియల్ మొదటి వారంలో భగ్గుమన్న ఎండ వల్ల వేసవి తాపానికి ప్రజలు ప్రజలు తట్టుకో లేనంతగా ఉండ టంతో ఆందోళన చెందుతున్నారు. మందుతున్నఎండను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని,వైద్యులు, వాతావరణ శాఖ వారు హెచ్చరి స్తున్నారు.ఏప్రియల్ మొదటి వారం లోనే భానుడిభగభగలాడి సూర్యుడు తన ప్రతాపాన్ని ప్రజల పై చూపిస్తున్నాడు.గత వారం రోజుల నుంచి ఎండ తీవ్రరూపం దాలుస్తూ పగటి పూట ఉష్ణోగ్రతలు భగ్గుమంటున్నాయి.జిల్లాలో గతేడాది ఇదే సమయానికి పగటి పూట అత్యధికంగా 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఈ ఏడాది 39 డిగ్రీలకు చేరుకుంది. అలాగే జిల్లా పరిధిలోని అంతటా పరిస్థితి భానుడి భగ, భగలు ఇదేవిధంగా ఉండటం తో ప్రజలు అల్లాడిపోతున్నారు. మన్యం జిల్లా గిరిజన గ్రామాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతనమోదైందని సమాచారం.అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల ఎండ సెగ తీవ్ర స్థాయిలో కనిపిస్తుంది. మధ్యాహ్నం పూట నిర్మానుష్యంగా కనిపించాయి. ఎక్కువ ప్రమాదం ఎవరికంటే ఎండ సమయం లో బయట ఎక్కువగా తిరగడం వల్ల పిల్లల్లో ఎక్కువగా వడదెబ్బ తగిలే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, క్రీడాకారులు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయం ఉన్నవారు, మద్యం ఎక్కువగా తీసుకునే వారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.జాగ్రత్తలు తప్పవంటున్న నిపుణులు ప్రజలు బయటకు తిరిగే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడదెబ్బ వంటివి తగలకుండా నీటిని ఎక్కువగా తీసుకుంటూ సాధ్యమైనంత వరకు నీడలో ఉండాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలిన తర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదని, చల్లని నీడలో విశ్రాంతి తీసుకోవాలని అంటున్నారు. బయట తిరిగే సమయంలో తలకు టోపీ పెట్టుకోవాలని, గొడుగు వాడాలని, రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలని,సమయానికి ఆహారం తీసుకోవాలని, ఉప్పు కలిపిన ద్రావాలు తాగాలని, శరీరంలో నీటి శాతాన్ని పెంచుకునేందుకు పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలని, వదులు కాటన్ దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు.

## జోరుగా హోరుగా సాగుతున్న రాజాం నియోజవర్గం ఎన్నికల ప్రచారం

**వంగర, మార్చి 2, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా వంగర మండలం పట్టువర్ధనం గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా.తలే.రాజేష్ , నియోజకవర్గం పరిశీలకులు కె.వి. సూర్యనారాయణ రాజు(పులి రాజు) కు ఘన స్వాగతం పలికిన పట్టువర్ధనం గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు. అనంతరం వారు ఇంటింటికి,వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా ఆశీర్వాదం కోరారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ప్రజలకు చేసిన మంచిని వివరించారు.మళ్ళీ సంక్షేమ పాలన రావాలంటే ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి విజయనగరం జిల్లా ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ని, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ అనే నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావిల్లి.సురేష్ ముఖర్జీ , మండల పార్టీ అధ్యక్షులు కరణం.సుదర్శన్ రావు, వైస్ ఎంపీపీ మరియు మండల కన్వీనర్ కిమిడి.ఉమామహేశ్వర రావు, వైస్ ఎంపీపీ పున్నాన. సత్య నారాయణ, పి ఏ సి ఎస్ అధ్యక్షులు మరిచర్ల.విజయలక్ష్మి, గంగారాం, సర్పంచ్ నల్ల.సూర్య కుమారి, ఎంపిటిసి తెంటు.కుమారమ్మ ,డైరెక్టర్ బొంతు.వెంకట రావు, సాసుబిల్లి. బలరాం నాయుడు, గ్రామ నాయకులు,యువకులు, మహిళలు, మండల పరిధిలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ఎమ్మెల్యే
# తనయుడు రెండోరోజు పర్యటన



**కొత్తూరు, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల ప్రధాన కేంద్రంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం(శ్రీకృష్ణ ఇంటింటి ప్రచారం చేపట్టారు. కొత్తూరు మండలం వైసీపీ నేతలుతో పదాల వీధి,రెల్లి వీధి లలో పర్యటిస్తూ జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందాయా లేదా అన్న విషయం అడిగి తెలుసు కొన్నారు. ఈ సంక్షేమ పథకాలు కొనసాగించాడానికి జగన్ అధికారం లోని కి రావడానికి ఎమ్మెల్యే గా తన తల్లి మళ్ళీ శాసన సభకు పంపిం చేందుతల్లి ని గెలిపించాలని ఆయన ఇంటింట ప్రచారం చేశారు. కొత్తూరు లో పట్టు సాధించడానికి ఎమ్మెల్యే తనయులు కొత్తూరులో విస్తృతంగా పర్యటి స్తున్నారు. ప్రచారం లో కొత్తూరు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సారిపల్లి ప్రసాదరావు, గండివలస ఆనందరావు, కుంచా ల రాంబాబు, పెదకోట సాదుబాబు,యల్ తిరుపతిరావు, పంకజ దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేందుకు
# సహరించాలి ఎస్ ఐ గోపాలరావు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండలం త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతముగా నిర్వహించేందుకు ప్రజలు సహకరిం చాలని ఎల్ కోట ఎస్ ఐ గోపాలరావు కోరారు మంగళవారం ఎల్ కోట గ్రామంలో ఎన్నికల అవగాహనా కార్యక్రమము నిర్వహించారు ఈ సంద ర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఎన్నికల సమయము లో ఎటువంటి గొడవల కు పాల్పకూడదు అని గొడవలు ఘర్షణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు ఎన్నికలు ముగిసేవరకు అందరు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నియమాలు వీల్లంగించకూడదు అని ప్రలోబాలకు లొంగి ఓటు వేయరాదని సూచించారు నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందన్నారు ఈ కార్యక్రమం లో ఎచ్ సి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## 6243 పెన్షన్ దారులకు
# 1.89 కోట్ల రూపాయలు పంపిణీ

**బొబ్బిలి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం బొ బ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 6243 పెన్షన్ దారులకు 1.89 కో ట్ల రూపాయలను సచివాలయం సెక్రెటరీల ద్వారా పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడమైనది ని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి తెలిపారు. ఇందుకు గాను ఏప్రిల్ 3 వ తేదీన బ్యాంకు నుండి పెన్షన్ డబ్బులు తీసుకు వచ్చి, 4,5,6 తేదీలలో ప్రతీ రోజు ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 7 గం.ల వరకు సచివాలయం వద్ద సెక్రెటరీల ద్వారా మరియు నడవలేని దివ్యాంగులకు, మంచం మీద నుండి లేవలేని వారికి మాత్రం ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేస్తారు. పంపిణీ సమయంలో సచివాలయం వద్ద పెన్షన్ దారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మంచి నీరు, ప్రథమ చికిత్స, నీడ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నాము. కావున పెన్షన్ దారులందరూ ఎటువంటి సందేహాలు లేకుండా నిశ్చింతగా మీ పెన్షన్లు తీసుకోవాలని అందుకు అందరూ సహకరించాలని కోరడమైనది. సచివాలయం సెక్రెటరీ లందరూ ఎన్నికల నియమావళి పాటిస్తూ ఎటువంటి అవాంతరాలు లేకుండా సక్రమంగా సకాలంలో పెన్షన్ల పంపిణీ పూర్తి చేసి ప్రతీ రోజు సాయంత్రం పంపిణీ నివేదికలను సమర్పించవలసిందిగా సెక్రెటరీ లను అదేశించడమైనది.

# ఇంటింటికి ప్రచారంలో దూసుకుపోతున్న ఉమ్మడి అభ్యర్థి బేబినాయన

**బొబ్బిలి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలి పట్టణంలో గల 13వ వార్డుకి సంబంధించి గొల్లవీధి జంక్షన్ మరియు కొత్త ఎరుకల వీధి నందు తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన గారు గడప గడపకి వెళ్లి ప్రచారం చేస్తూ, ప్రజలతో మమేకం అయ్యి వారి మద్దతు కోరడం జరిగింది. ఈ సందర్భంగా బేబీ నాయనా మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో బేబినాయన తో పాటుగా,13వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బొట్ట. తిరుపతమ్మ,మాజీ కౌన్సిలర్ గొర్లి.అంకుల్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు రాంబార్కి.శరత్ బాబు , రౌతు.రామమూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల.శ్రీనివాసరావు, పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి. శ్రీనివాసరావు,



బొబ్బిలి పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బర్లి.శ్రీదేవి, జనసేన పార్టీ నాయకులు లంక.రమేష్, పెద్దింటి మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోండ్రు వంగరలో ఎన్నికల ప్రచారం

**వంగర, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** నేడు రాజాం నియోజకవర్గ తెలుగు దేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ వంగర మండలంలో పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్ట నున్నారు. నేటి బుధవారం నాడు ఉదయం మండలంలో ఉదయం 7గంటలకు నీళయ్యవలస,08:00గంటలకు పటువర్ధనం, 9గంటలకు భాగే మ్మపేట, 10 గంటలకు శ్రీహరిపురం, 10:30 గంటలకు శ్రీహరిపు రం ఆర్. ఆర్ కాలనీ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం చేపట్టను న్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంనకు రాజాం నియోజక వర్గం పరిధిలో గల వంగర, రేగిడి, రాజాం, సంతకవిటి, మండలాలకు సంబంధించిన, రాజాం టౌన్‌కి చెందిన తెలుగుదేశం ముఖ్యనాయకులు, కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జిలు,వార్డు మెంబర్లు, మహిళలు, కుటుంబ సాధికారక





సారదులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోండ్రు మురళీమోహన్ కోరారు.

# పెన్షన్ దారులపై రాజకీయం తగదు

- పంచాయతీ సిబ్బందితో పెన్షన్ ఇప్పించండి
- ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన తెదేపా నాయకులు

**కోటబొమ్మాళి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** పెన్షన్ దారులను అడ్డం పెట్టుకొని వైసిపి రాజకీయం చేయడం తగదని మండల తెదేపా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజకి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వృద్ధులు, వికలాంగులు,ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని, వాలంటర్ బదులుగా సచివాలయ సిబ్బంది, పంచాయతి కార్యదర్శుల సేవలను వినియోగించుకొని లబ్ధిదారులకు ఇళ్ళ వద్దనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ



ఎంపీపీ తర్ర రామకృష్ణ, వెలమల కామేశ్వరరావు ,పట్ట సింహాచలం, చల్ల రాము, సంబాల శ్రీనివాస్ ,పల్లి రాంబాబు, దేవాది సింహాద్రమ్మ, వాన లక్ష్మీ, ముత్తు రాజు, అచ్చెయ్య ,కింజరాపు యువసేన తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో రెడ్డి శాంతి



**పాతపట్నం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** గుడ్ మార్నింగ్ పాతపట్నం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాతపట్నంలోని దిగువ కంద్ర వీధి,ఎస్సీ వీధి, గణేష్ నగర్ తదితర వీధుల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి వారికి వివరించారు.ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి మేలు చేయాలనేది జగనన్న సంకల్పమని అన్నారు.రానున్న ఎన్నిక ల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను,ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తు న్న పేరాడ తిలక్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్, జెడ్పీటీసీ లింగాల ఉషారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండాల అర్జున్ రావు,జేసీఎస్ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గురాడి అప్పన్న, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు బి. నారాయణ మూర్తి, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు,పనుకు మోహన్ రావు,టంకాల సుధాకర్, అందవరపు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వంగర మండలంలో టీడిపి పార్టీ నుంచి
# వైఎస్సార్సీపీ పార్టీలోకి వలసల వెల్లువ



**వంగర, మార్చి 2, మేజర్‌న్యూస్:** వంగర మండలం పట్టువర్ధనం గ్రామం నుంచి 25 కుటుంబాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు నచ్చి టీడిపి పార్టీ నీ వీడి వైఎస్సార్సీపీ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. వైఎస్సార్సీపీ పార్టీలో జాయిన్ అయిన వాళ్ళు అందరికీ రాజాం నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా. తలే. రాజేష్ , నియోజవర్గ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణ రాజు(పులి రాజు) కండువాలు వేసి వైఎస్సార్సీపీ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావిల్లి.సురేష్ ముఖర్జీ, మండల పార్టీ అధ్యక్షులు కరణం. సుదర్శన రావు, మండల వైస్ ఎంపీపీ, కన్వీనర్ కిమిడి. ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ నూకాలమ్మవారి జాతర మహోత్సవాలు



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ఈ నెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు శ్రీ నూకాలమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, యడ్ల రాజేష్ తెలియజేశారు. మంగళవారం నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో జాతరకు సంబంధించిన కరపత్రాలను, ఆహ్వాన పత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు, యడ్ల రాజేష్ మాట్లాడుతూ విజయనగరం మంగళవీధి, పాత పశువుల మార్కెట్ ఆవరణలో శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారి 66వ వార్షికోత్సవ మహోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 2వ తేదీ మంగళవారం సాయంత్రం నూకాలమ్మ వారికి పాలాభిషేకం నిర్వహించి జాతర మహోత్సవాలను ప్రారంభిస్తామన్నారు. జాతర సందర్భంగా ప్రతీ రోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాంస్కరితిక కార్యక్రమాలను వీక్షించడానికి వచ్చేవారికి అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించామన్నారు. అలాగే 8వ తేదీన శ్రీ అమ్మవారి చల్లదనం మహోత్సవం, అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. ఘటాలతో, శక్తి, గరడి, పులివేషాలతో జరిగే ఊరేగింపులో భక్తులందరూ పాల్గొవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ సంవత్సరంలాగే అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వజ్రపు నవీన్ కుమార్, యడ్ల భాస్కరరావు, రొంగలి శరత్ బాబు రాజేంద్రప్రసాద్, వెంపడాపు వెంకటరావు, పిన్నింటి సునీల్, యడ్ల రాంబాబు, యడ్ల శ్రీనివాస్, తణుకు హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించిన ప్రజా రవాణా అధికారి



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మంగళవారం స్థానిక విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో హెవీ వెహికల్ డ్రైవింగ్ 16 ట్రైనింగ్ బ్యాచ్ ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ ప్రారంభించారు. విజయనగరం, మన్యం మరియు విశాఖ జిల్లాలకు చెందిన 16 మంది అభ్యర్థులతో ఈ బ్యాచ్ ప్రారంభించారు. 42 రోజులపాటు సాగే ఈ ట్రైనింగ్ నందు చక్కగా డ్రైవింగ్ మెళకువలు నేర్చుకుని ఆ రంగంలో చక్కగా రాణించాలని అభ్యర్థుల ను ఉద్దేశించి అప్పల నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్. జె శ్రీనివాసరావు ట్రైనర్ డి ఎం రాజు రాజు పాల్గొన్నారు.

# టిడిపిని విడిచి వైఎస్సార్ పార్టీలో చేరికలు

## - వైసీపీ లో చేరికలు జోరు.. తెలుగుదేశం పార్టీ బేజారు



**మందస, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** వలస వచ్చి మాపై అధికారం చేయాలనే తెలుగుదేశం పార్టీ గౌతు కుటుంబానికి మేము వ్యతిరేకమని,60 సంవత్సరాలు గౌతు కుటుంబం ఈ నియోజకవర్గానికి ఏమి చేసిందని?మాకు ఒకే జెండా.. ఒకే అజెండా ఉన్న పార్టీ అంటే ఇష్టం.. ఎవరికో ఊడికం చేయడం మాకు ఇష్టం లేదని, ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తోనే మా ప్రయాణమని భావించి మంత్రి డాక్టర్ సీదిరి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన మందస మండలం సాబకోట పంచాయతీ నుండి 30 మంది యువకులు , నాయకులు,కార్యకర్తలు తెలుగుదేశం పార్టీని వీడి సాబకోట మాజీ సర్పంచే మద్దిలి రామారావు ఆద్వర్యంలో నాగ క్రిష్ణ, నాగ నవీన్, నాగ మహేష్, బుద్ద బైరి, బుద్ద కేదారి, నాగ హేమంత్, నాగ నీలంబార్, క్రియాన, వెంకట్, వెంకటేష్, రమేష్, గిరిధర్, మియా,క్రియన్న,దీనబందు, బీము, బృందవన్,నేత్ర,సంతోష్ మరియు మొదలగు వారికి గౌరవ రాష్ట్ర మంత్రి డా సీదిరి అప్పలరాజు సమక్షంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది అదే రీతిలో. మందస మండలం, సిద్ధిగాం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఖాళీ.. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గౌతు వారి కుటుంబ పాలనకు చెక్ పెట్టి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారి వెంటే ప్రయాణం అంటున్న నియోజకవర్గం ప్రజలు.. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ వ్యాపార, వ్యక్తిగత అవసరాలు కోసం రాజకీయం చేసే వారికి అవకాశం ఇచ్చి బంగపడొద్దని తెలుగుదేశం మరియు జనసేన పార్టీలు నుండి యువకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకోవడం జరిగింది. మందస మండలం, సిద్దిగాం పంచాయతీ శ్రీరాంపురం గ్రామం నుండి పి మాధవరావు,పి క్రిష్ణారావు, యస్ మోహనరావు, మాధవరావు,పి ఈశ్వర్ , కె బాలరాజు, పి మహేష్, వై ప్రదీప్ కుమార్, పి సుజాత,పి కున్నమ్మ, పి కృష్ణారావు,పి ప్రకాష్ రావు మరియు 30 కుటుంబాలకు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మంత్రి డా సీదిరి .ఈ కార్యక్రమంలో సిద్దిగాం సర్పంచ్ గున్న రమణ, పందిరి విశ్వనాదం, శోభన్ తమరియా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బృందావన్ క్లస్టర్ ఇంచార్జి, యస్ డొంబురు, క్లస్టర్ ఇంచార్జ్, నీలకంఠం గిరిజన విభాగం నాయకులు, త్రినాధ్, శివాజి, తిరుపతి, కోదండరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దే పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలి

## మండల పరిషత్ అభివృద్ధి అధికారికి టిడిపి నాయకులు వినతి



**మందస, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి నాయకులు పలాస మండల పరిషత్ అధికరికు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆయా నాయకులు మాట్లాడుతూ వాలంటీర్లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయా లని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పెన్షన్ల ను సచివాలయ సిబ్బంది ద్వారా చేయనున్నట్లు ఆదేశాలిచ్చారని, ఆ పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకుని లబ్దిదారులకు ఇళ్ల వద్దనే పింఛన్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిరికట్ల విఠల్, కుత్తుం లక్ష్మణరావు, దువ్వాడ సంతోష్, కుత్తుం మాధవరావు, మురిపింటి కుమార్ రాజు, వంకల కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫింఛను దార్ల వేదనలు.. రోదనలు

## -చంద్రబాబుకు శాపనార్థాలు పెడుతున్న పింఛను లబ్దిదారులు

## -కూటమికి ఓటుతో బుద్ది చెప్పండి

## -డిప్యూటీ సీఎం రాజన్న దొర పిలుపు



**పాచిపెంట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** పాచిపెంట మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకెళ్లిపోతుంది. వైసిపి నాయుకులకు ప్రజల నుంచి వారికి కన్నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. ఫించన్లు దార్ల వేదనలు..రోదనలు స్వాగతం ఇస్తున్నాయి. పాచిపెంట మండలం పాంచాలి గ్రామంలో మంగళవారం పింఛను దారులు కష్టాలు వర్ణణా తీతం. డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర గడప గడపకు వెళ్లి ప్రచారం చేస్తుంటే., ఒకటవ తేదీ తెల్లవారుజాము ఆరు గంటలయ్యేసరికి వలంటీర్లు వచ్చి మా ఇంటి తలుపు తట్టి పెన్షన్లు తీసుకొచ్చి ఇచ్చేవారని ఇప్పటికీ మాకు పెన్షన్ అందకపోవడంతో ఎవరికి చెప్పాలో దిక్కుతోచని స్థితిలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని పాంచాలి గ్రామానికి చెందిన కొంతమంది ఫించను దారులు ఆయన ముందు ఆవేదన వ్యక్తం చేశారు. పతేడ చిన రాములమ్మ, బేపుల పోలమ్మ, చింతల సూర్యనారాయణలు డిప్యూటీ సీఎం ఎదురుగా వేదనతో రోదన చెందారు. మరొక మహిళ చింతల పోలమ్మ కూడా తన ఆవేదన వైసిపి నాయకులు ముందు వెల్లగక్కారు. తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ చేసిన కుట్ర వలన నేడు ముసలివారంతా నరకం అనుభవిస్తున్నారని సచివాలయంకు వెళ్ళి పెన్షన్ తీసుకోవాలంటే ఇంకెన్ని కష్టాలు పడాలో ఊహించుకుంటేనే భయం వేస్తుందని చింతల పోలమ్మ డిప్యూటీ సీఎం ముందు ఆవేదన చెందారు. తెలుగుదేశం నాయకులుకు శాపణార్ధాలు పెడుతున్నారు. గ్రామంలో ఇంతవరకు పెన్షన్లు అందకపోవడంతో ఖర్చులకి డబ్బులు లేక ముసలి దంపతులు, కుటుంబం పిల్లలు లేని పెద్దలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. వైయస్సార్ పార్టీ ప్రచార కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాలు నాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శులు చిన్న బాబు, పెద్ది బాబు, వైస్ ఎంపీపీ రవీంద్ర నాథ్, కొటికి పెంట సర్పంచ్ అప్పలనాయుడు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.

# 15 మంది వలంటీర్ల రాజీనామా

**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇప్పటివరకు 15 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేకాధికారి నిర్మలాదేవి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దగ్గరనుంచి ఏప్రెల్ 1 వరకు, జిల్లాలో వలంటీర్లకు సంబంధించి మొత్తం 29 ఫిర్యాదులు అందాయని, వీరిలో 14 మందిని ఇప్పటివరకు తొలగించగా, మిగిలిన 15 మంది రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

# దేశం పార్టీ వైపు మగ్గు చూపిస్తున్న గిరిజనులు

## మందస మండలంలో పసుపు రంగు రెపరెపలు



**మందస, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పరిధి పరిధిలో ఉన్న మందస మండలం గిరిజన ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకీ ఆదరణ పెరిగిపోతోంది కోండలోగాం గోపుటూరు, రామరాయి, కోయ్యధూరు , సాబకోట పంచాయితీ బుడంబో , బిత్రబంద , మాణిక్యపట్టణం గ్రామం నుంచి సుమారు 100 మంది వైసిపి కార్యకర్తలు టిడిపి లో చేరారు. గిరిజన గ్రామాలు అంటే మంత్రి కి చిన్నచూపని గ్రామాలన్నీ గతంలో ఐటిడిఎ తో పలు అభివృద్ధి పనులు జరిగాయి . ఇప్పుడు కానీస మౌళిక వసతుల కల్పన లో విఫలమైనరని గిరిజన కొండ భూములు పై కన్నేసిన వైసిపి వాళ్ళు కబ్జాలకు తేరలేపరని గౌతు శిరీష ముందు వాపోయారు. గౌతు శిరీష గెలుపే లక్ష్యంగా పని చేసెందుకు టిడిపి పార్టీ లో చేరామని తెలిపారు. గౌతు శిరీష మాట్లాడుతూ గిరిజన ప్రతి సమస్య ను అదికారం చేపట్టిన వెంటనే మూడు నెలల్లో ఐటిడిఎ, మౌళిక వసతులు, పోండి భూముల పై అన్ని హక్కులు కల్పించే బాధ్యత తీసీకుంటానని. ఈ నెల లో చంద్రబాబు తోనే హామీ ఇస్తానని మాట ఇచ్చారు. దుంపల జగన్నాథం , దుర్యోధన, శాంతారావు, పాపారావు, ఆనందరావు, కిరణ్, అభి, గాంధీ, చంటి, కూర్మారావ్, డెంబురు, మోహన్, రాజా, సోమేశ్, సాయి, నీలకంఠం, బాబురావు, మోహన్ కుమార్, వెంకట్, ధర్మారావు, జగన్, కాంతారావు, రామారావు, విశ్వనాథం, అనిల్ కుమార్, శివ, రామయ్య, కృష్ణారావు, ఉమాపతి, రవికుమార్.అలాగె బుడంబో నుంచి గౌరీ శంకర్, దివాకర్, జగదీష్, రాజారావు, హరిక్రిష్ణ, కామరాజు, రమేష్, నర్సింహులు, లక్ష్మీ నారాయణ తదితరులు టిడిపి పార్టీ లోకి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. విరందరని సవర లాక్యా, భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, తమిరి భాస్కరరావు, రట్టి లింగరాజు, శేఖర్, ఉమా, ఈశ్వరరావు, పండా, చిరంజీవి, బోగి రాజు నాగేందర తదితరులు ముందుండి నడిపించారు.

## తెలుగుదేశం పార్టీ వినతిపత్రం



**మందస, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** వజ్రపుకొత్తూరు ఎంపీడీఓ కి మండల తెలుగుదేశం పార్టీ తరపున ఇంటింటికీ వెల్లి పెన్షన్ లు పంపిణీ చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరాడ మోహనరావు, ఉపాధ్యక్షులు అరసవెల్లి ఉమామహేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ పోతనపల్లి సాంబమూర్తి, యూనిట్ ఇంచార్జు అంబటి రామకృష్ణ, సైన బాలాజీ, మారడ దుర్యోదనరెడ్డి రాష్ట్రతెలుగుయువత ఉపాధ్యక్షులు బి శశిభూషణరావు,స్థానిక పెద్దలు దువ్వాడ జయరాం చవుదరి, కోనారి మల్లేశ్వరరావు, కోనారి కిరాణ్ కుమార్,సీనియర్ నాయకులు కోనేరు ఆదినారాయణ మురిపింటి నారాయణ, రాపాక శాంతమూర్తి సనపల చక్రవర్తి, దువ్వాడ అప్పారావు, పసుపురెడ్డి శ్రీనివాస్, సాతుపల్లి శాంతమూర్తి, కుంది దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# అటిజం పట్ల అవగాహన చాలా అవసరం

## ఏ.కిడ్స్ కేర్ ఎండి ఎన్. పవన్ కుమార్



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** పిల్లల్లో అటిజం సమస్యలను తల్లిదండ్రులు ఎంత వేగంగా గుర్తిస్తే అంత మంచిది అని, అటిజం పట్ల తల్లిదండ్రులు కి అవగాహన చాలా అవసరం అని విజయనగరం ఏ.కిడ్స్ కేర్ సంస్థ ఎండి ఎన్.పవన్ కుమార్ తెలిపారు. ప్రపంచ అటిజం దినోత్సవం సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం ఉన్న గణాంకాలు ప్రకారం ప్రస్తుతం పుడుతున్న ప్రతి పది మంది పిల్లల్లో ఆరుగురు అటిజం సమస్యలు తో బాధపడుతున్నారు అని తెలిపారు. అటిజంకి ఎటువంటి వైద్యం లేదు అని తెలిపారు. వారికి ఉన్న సమస్యలను వేగంగా గుర్తించి థెరపీ సెంటర్స్ ద్వారా వారికి అవసరమైన థెరపీలు ఇప్పించడం ద్వారా మార్పు వచ్చే అవకాశం ఉంది అని తెలిపారు. కానీ తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేస్తుపోతే అవి వారి జీవితాంతం ఉంటూనే ఉంటాయి అని తెలిపారు. కాబట్టి తల్లిదండ్రులు లక్షణాలుని గుర్తించి తగిన థెరపీ సెంటర్స్ ద్వారా థెరపీలు ఇప్పించేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అటిజం గుర్తించేందుకు కొన్ని లక్షణాలు ఉన్నాయి అని వాటిలో పుట్టి మూడు ఏళ్ళ దాటినా మాటలు రాకపోవడం, కలర్స్ ని గుర్తించకపోవడం, వారిలో వారే మాట్లాడుకుంటూ ఉండడం, ఒంటరి ఉండేందుకు ఇష్టపడడం, ఆడుకోవడం, అదే పనిగా చేతులు కొట్టుకోవడం, వారిని వారే గాయపర్చుకుంటు ఉండడం, మాట్లాడుతున్న వ్యక్తి వైపు చూడకుండా , వినకుండా వేరేవైపు చూడడం, ఎక్కువగా భయపడుతూ ఉండడం లాంటి లక్షణాలు గుర్తిస్తే వెంటనే తమ ఏ.కిడ్స్ కేర్ కి గాని, దగ్గర లో ఉన్న మరో థెరపీ కేంద్రం కి గాని వెళ్లి కౌన్సెలింగ్ తీసుకోవడం చేయాలి అని తెలిపారు. ఈ స్పెషల్ చిల్డ్రన్ మీద దృష్టి, శ్రద్ధ,ప్రేమ తల్లిదండ్రులు ఎక్కువగా చూపించాలి అని అప్పుడే వారిలో మార్పు తీసుకురావడం సులువు అవుతుంది అని తెలిపారు.

## పోలీసుశాఖకు స్టాపర్లను వితరణగా అందజేసిన

# యూనియన్ బ్యాంకు అధికారులు

## విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావు



**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** యూనియన్ బ్యాంకు అధికారులు విజయనగరం పోలీసులకు ఏడు స్టాపర్లను వితరణ చేసి, విజయనగరండిఎస్పీ కార్యాలయంలకు అప్పగించినట్లుగా విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావు ఏప్రిల్ 2న తెలిపారు. ఈ సందర్భంగా విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ – విజయనగరం పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,వాహనాల మళ్ళింపు, వాహన తనిఖీలు సమయాల్లోను వినియోగించే స్టాపర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పోలీసుల అవసరాలను గుర్తించి, విధి నిర్వహణలో ఉపయోగపడే ఏడు స్టాపర్లను యూనియన్ బ్యాంకు అధికారులు వితరణగా ఇచ్చారన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల వద్దఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద స్టాపర్ల అవసరం ఉందన్నారు. వీటిని సబ్ డివిజన్లో అవసరమైన పోలీసు స్టేషన్లకు అందజేసి, వాటిని వినియోగించనున్నట్లుగా డిఎస్పీ ఆర్. గోవిందరావు తెలిపారు. ఏడు స్టాపర్లను అందజేసిన యూనియన్ బ్యాంకు అధికారులకు విజయనగరం డిఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పీడి. విశ్వనాథ్, యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్ ఎ. శ్రీనివాసరావు, డిజి పట్నాయక్, విశ్వనాథ్, విజయనగరం2వ పట్టణ సిఐ కే. రామారావు, రూరల్ సిఐ ఎం. శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఎస్ఐ లోవరాజు, ఎ.ఎం. రాజు, ఆర్. వాసుదేవ్మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 3 నుండి శ్రీ నూకాలమ్మవారి జాతర మహోత్సవాలు



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ఈ నెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు శ్రీ నూకాలమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, యడ్ల రాజేష్ తెలియజేశారు. మంగళవారం నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో జాతరకు సంబంధించిన కరపత్రాలను, ఆహ్వాన పత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు, యడ్ల రాజేష్ మాట్లాడుతూ విజయనగరం మంగళవీధి, పాత పశువుల మార్కెట్ ఆవరణలో శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారి 66వ వార్షికోత్సవ మహోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 2వ తేదీ మంగళవారం సాయంత్రం నూకాలమ్మవారికి పాలాభిషేకం నిర్వహించి జాతర మహోత్సవాలను ప్రారంభిస్తామన్నారు. జాతర సందర్భంగా ప్రతీ రోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాంస్కరితిక కార్యక్రమాలను వీక్షించడానికి వచ్చేవారికి అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించామన్నారు. అలాగే 8వ తేదీన శ్రీ అమ్మవారి చల్లదనం మహోత్సవం, అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. ఘటాలతో, శక్తి, గరడి, పులివేషాలతో జరిగే ఊరేగింపులో భక్తులందరూ పాల్గొవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ సంవత్సరంలాగే అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వజ్రపు నవీన్ కుమార్, యడ్ల భాస్కరరావు, రొంగలి శరత్ బాబు రాజేంద్రప్రసాద్, వెంపడాపు వెంకటరావు, పిన్నింటి సునీల్, యడ్ల రాంబాబు, యడ్ల శ్రీనివాస్, తణుకు హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగులుకు ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలి



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ లబ్దిదారులకు ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినందున వాలంటీర్లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతూ విజయనగరం మండలం ఎంపిడివో గారికి ఈరోజు సాయంత్రం వినతిపత్రం సమర్పించిన తెలుగుదేశం – జనసేన – బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, నియోజకవర్గ పార్టీ నాయకులు.

# ఎం.వి.జి.ఆర్ విద్యార్థిని అనూష నీల యువ సంగం ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నుండి అనూష నీలా త్రిపురలో జరిగిన యువ సంగం ఫేజ్-4లో సగర్వంగా ఆంధ్రప్రదేశ్‌కి ప్రాతినిధ్యం వహించింది. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ యువ సంగం ఫేజ్-4 ప్రధానంగా ఉన్నత విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు మరియు దేశం అంతటా ఉన్న కొన్ని క్యాంపస్ యువకులతో కూడిన యువకుల ఎక్స్‌పోజర్ టూర్‌లను నిర్వహించడంపై దృష్టి సారిస్తుంది. ఇది జీవితంలోని అనేక కోణాలు, అభివృద్ధి ల్యాండ్‌మార్క్‌లు, ఇటీవలి విజయాలు మరియు హోస్ట్ స్టేట్‌లో కనెక్ట్ అయ్యే యువత యొక్క లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుంది. ఆమె సందర్శన సమయంలో, ఆమె పర్యాటన్ (పర్యాటకం), పరంపర (సంప్రదాయాలు), ప్రగతి (అభివృద్ధి) మరియు పరస్పర సంపర్క్ (ప్రజలు-ప్రజల మధ్య అనుసంధానం), ప్రౌద్యోగిక్ (సాంకేతికత) వంటి ఐదు విస్తృత రంగాలకు సంబంధించిన బహుళ డైమెన్షనల్ ఎక్స్పోజర్ కలిగిందని ఆమె పేర్కొన్నారు. త్రిపుర రాజ్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందానికి ఘన స్వాగతం లభించింది అనూష నీల , త్రిపుర గవర్నర్ శ్రీ ఇంద్ర సేనా రెడ్డి నల్లూ జీతో సంభాషించారు. డా. ఆర్.రమేష్, ప్రిన్సిపాల్, డా. వై.ఎం.సి శేఖర్, వైస్ ప్రిన్సిపాల్, డా. ఎం.అనిల్ ప్రకాష్, ఎన్.ఎస్.ఎస్ ఎన్.సీ.సీ-యాంటీ ర్యాగింగ్ కోఆర్డినేటర్, శ్రీ. ఎస్ మోహన్ కుమార్ డీన్ (ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్ ఎక్స్టర్నల్ ఇంటర్‌ఫేస్), ఎన్.షణ్ముఖ రావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు ఇతర ఫ్యాకల్టీ సభ్యులు ఆమె గుర్తింపు మరియు విజయాలను అభినందించారు.

# ఇంటి వద్దే ఫించన్‌లు అందించేలా చర్యలు చేపట్టాలని వినతి

## ఎంపీడీఓ కార్యాలయ ఏ ఓ అర్జునరావుకు టిడిపి కన్వీనర్ మధు వినతి అందజేత



**గరుగుబిల్లి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులకు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు, మండల టిడిపి కార్యదర్శి యడ్ల శ్రీనివాసరావులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఏ ఓ నాలి అర్జునరావుకు వినతి పత్రమును అందజే శారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మధుసూదనరావు మాట్లాడుతూ వాలంటీర్లకు బదులు గా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయా లని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల లనుంచి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని, వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిందని తెలిపారు. ఈనేపథ్యంలో ఫించన్‌లను సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈమేరకు పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే పంపిణీ చేయా లని విజ్ఞప్తి చేశారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకుని లబ్ధి దారులకు ఇళ్ల వద్దనే పింఛన్లు అందించాలని కోరారు.

# గరుగుబిల్లి, పెద్దూరు గ్రామాల్లో పోలీసుల కవాతు

**- ఎస్ ఐ వై అమ్మనరావు ఆధ్వర్యంలో పోలీసుల కవాతు**

**- ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పోలీసుల కవాతు**



**గరుగుబిల్లి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో ఎన్నికల జరిగేందుకు వీలుగా పలు గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ మేరకు మంగళ వారం మండల కేంద్రంతో పాటు , పెద్దూరు గ్రామాల్లో మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మన రావు ఆధ్వర్యంలో సి ఆర్ పి ఎఫ్ పోలీసులతో కవాతు నిర్వహించా రు. ఈసందర్భంగా ఎస్సై అమ్మన రావు మాట్లాడుతూ ఎన్నికల్లో శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కు ను వినియోగించుకోవాలని కోరారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజల భద్రతకు భరోసా కల్పించే దుకు కవాతు నిర్వహించామన్నా రు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించేందుకు ప్రజలు సహక రించాలని కోరారు. అదేవిధంగా సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగింద న్నారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పలు విభాగాలకు చెందిన పోలీసులు పాల్గొన్నారు.

# క్రీడా కారులకు అభినందనలు తెలిపిన సిరి సహస్ర



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మార్చి 29, 30 తేదీలలో జైపూర్ (రాజస్థాన్) లో జరుగు 12వ పారా వాలీబాల్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్న శ్రీ విజయదుర్గా దివ్యాంగుల సంక్షేమ సంఘం మహిళలకు ఐదవ స్థానం, పురుషులకు నాలుగో స్థానం ర్యాంక్ ను సాధించిన క్రీడా కారులందరికి సిరిసహస్ర (సిరమ్మ) అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో ఇటువంటి మరెన్నో బహుమతులు అందుకోవాలని ఆమె తెలియజేసారు . ఇకముందు క్రీడా కారులకు ఏ అవసరం వచ్చిన తమ సంస్థ వారికి తగు సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా ఆమె భరోసా ఇచ్చారు . కృషి , పట్టుదలతో క్రీడలలో నైపుణ్యం సాధించి, విజయనగరం జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో మరింత మంచి పేరు తీసుకు రావాలని కోరుతూ వారిని అభినందించారు.

## 7వ డివిజన్ లో ఎన్నికల ప్రచారంలో

# పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** నగరంలోని 7వ డివిజన్ అల్లూరి సీతారామరాజు జంక్షన్ నుండి ప్రారంభమైన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఇరు నేతల రాకను పురస్కరించుకొని స్థానికులు, వైసీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. బాణాసంచాలను కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. డబ్బు వాయిద్యాలతో హోరెత్తించారు. మహిళలు హారతులు ఇచ్చి విజయ తిలకాలను దిద్దారు. సందడి వాతావ రణం లో సాగిన ఎన్నికల ప్రచారం ఆద్యంతం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజా స్పందన చూస్తుంటే అత్యధిక మెజార్టీతో వైసీపీ అభ్యర్థులు గెలుస్తారన్న ధీమాను వ్యక్తం చేశారు. ప్రజాశీర్వాదంతో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికార పీఠాన్ని చేజిక్కించుకుంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. వైసిపి పట్ల ప్రజాదరణ పెరగడం చూసి తెలుగుదేశం పార్టీ నాయకులు లేనిపోని కుయుక్తులకు పాల్పడుతున్నారని అన్నారు. చివరకు వృద్ధులకు అందిస్తున్న పింఛన్లను కూడా సకాలంలో అందనివ్వకుండా చేశారని ఆరోపించారు. అయినా అధైర్య పడకుండా మరో రెండు నెలలు ఓపిక పడితే రానున్నది వైసిపి ప్రభుత్వం అని మరలా ఒకటో తేదీ ఉదయం కల్లా పింఛన్లు అందజేసే బాధ్యత తాము తీసుకుంటామని చెప్పారు. నగరంలో అభివృద్ధి ఏంటో చూపించిన ఘనత కోలగట్ల వీరభద్ర స్వామికే దక్కుతుందన్నారు. రహదారుల విస్తరణ చేసి, ప్రధాన జంక్షన్ ను అభివృద్ధి చేసి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యానికి గురైన నగరం నేడు అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. గతంలో వేసవికాలం వస్తే నగర ప్రజలు తాగునీటి కోసం భయపడే వారని అన్నారు. అయితే ప్రస్తుతం రోజు విడిచి రోజు నీటి పంపిణీ జరిగే విధంగా బృహత్తర ప్రణాళికను రచించి అందరికీ నీటి సౌకర్యాన్ని కల్పించిన కోలగట్ల వీరభద్రస్వామి అభినందనీయులని అన్నారు. మరోసారి శాసనసభ్యులుగా కోలగట్లను, పార్లమెంట్ సభ్యునిగా తనను గెలిపించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ పొంతపల్లి మాలతి మాట్లాడుతూ తమ డివిజన్లో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందన్నారు. వాటర్ ట్యాంకు నిర్మించి ఎన్నో ఏళ్ల నాటి తాగునీటి కలను సాకారం చేశారని గుర్తు చేశారు. ప్రజాసేవకు పునీతమైన కోలగట్లలాంటి వారిని ఎన్నుకున్నట్లయితే ప్రజలకు మరింత సౌకర్యవంతమైన పాలన అందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, కార్పొరేటర్ గాదం మురళి, జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, వైసీపీ నాయకులు కేవీపీ రాజు, చిట్టి రాజు, పొంతపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రకటన



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు పార్టీ అధిష్టానం మంగళవారం ప్రకటించారు. విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా సుంకరి సతీష్ కుమార్, గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా గడపు కూర్మినాయుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా తుమ్మగంటి సూరినాయుడు లను ప్రకటించారు. మిగతా అభ్యర్థులను ఇంకా మరి కొద్ది రోజుల్లో ప్రకటించాల్సి ఉంది.

# పోడు వ్యవసాయ దిగుబడికి విత్తన గుళికలు

## ఏవో కొల్లి తిరుపతిరావు

**పాచిపెంట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** విత్తన గుళికలను తయారు చేసుకుని పోడు వ్యవసాయ భూమిలో చల్లుకున్నట్లయితే దిగుబడులు పెరుగుతాయని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో చాపరాయి వలస గిరిజన గ్రామంలో మంగళవారం పోడు వ్యవసాయంపై అధిక దిగుబడులు సాధించడానికి తీసుకోవలసిన పద్ధతులను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఏవో కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ పోడు లో సాగు చేసే చిరుధాన్యాల దిగుబడి సాధారణ దిగబడులకంటే సగం మాత్రమే ఉంటుందని, దీనికి కారణం పంటకు సరియైన పోషకాలు అందకపోవడమే అని అన్నారు. ముందుగా ఎకరానికి 200 కిలోల ఘన జీవామృతాన్ని తయారు చేసుకుని పోడు లో చల్లుకుని పిదప విత్తన గుళికలను తయారు చేసుకుని చల్లుకోవాలని అన్నారు. అలాగే పంట కాలంలో కనీసం రెండుసార్లు ద్రవ జీవామృతాన్ని చల్లుకున్నట్లయితే పోడులో సాధారణం కంటే 20 శాతం అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. విత్తన గుళికల తయారీ: ముందుగా కావలసిన విత్తనాన్ని ఒక గోనెసంచె మీద వేసి సిద్ధం చేసుకోవాలని తదుపరి బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఆ విత్తనానికి మెత్తటి ఘన జీవ అమృత పొడిని చల్లుతూ గోనెసంచా ఇరువైపులా పట్టుకుని బాగా కలపాలని తెలిపారు. తదుపరి పుట్ట మట్టి



అనంతరం కట్టెల బూడిద లేదా పిడకలు కాల్చిన బూడిద వేస్తూ బీజామృతాన్ని చల్లుతూ బాగా గోను సంచలో ఊపుతూ కలపాలని, అరగంటలో విత్తన గుళికలు తయారవుతాయని అన్నారు. వాటిని నీడలో అరవేసుకుని పోడు వ్యవసాయంలో చల్లుకుంటే వర్షం పడిన వెంటనే విత్తనానికి అనుకూల పరిస్థితులు ఏర్పడి మొలకెత్తి దిగుబడులు బాగా పెరుగుతాయని తెలిపారు. అనంతరం ప్రకృతి సిబ్బంది తిరుపతి నాయుడు మరియు సురేష్ కుమార్ ఘనజీవామృతం తయారీని మరియు విత్తన గురుకుల తయారీని రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ వ్యవసాయ సహాయకులు భారతి నానో యూరియా మరియు నానో డిఏపి ల ఉపయోగాలను వివరించారు.

# ప్రజలకు అందుబాటులో వుండాలి



**వీరఘట్టం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన ఆశా డే కార్యక్రమానికి (డి.ఐఓ) ఎం. నారాయణ పాల్గొన్నారు. ముందుగా వీరఘట్టం పిహెచ్సీ ని సందర్శించి అనంతరం బిటివాడ పిహెచ్సీలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఎఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అదే విధంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్త హీనతనీ గుర్తించిన వారికి హీమోగ్లోబిన్ పెరిగే విధంగా కృషి చేసే వరకు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. అవసరం అయితే డాక్టర్ సలహ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఐదేళ్ళ లోపు పిల్లల్లో పోషకాహార ఎదుగుదల లోపం గుర్తిస్తే వాటిని అధిగమించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో , వైద్యాధికారులు పి. నితీషా, పి. ఉమా మహేశ్వరి, సూపర్ వైజర్లు జయగౌడ్, శ్రీనివాస్, లలిత ఎఎన్ఎంలు, సిహెచ్ఓ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపండి

**అరకులోయ, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ఆదివాసుల సమస్యలపై ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కిల్లో.సురేంద్ర, అనంతగిరి జెడ్పిటిసి దీసరి.గంగరాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం నాయకుడు పొద్దు.బాలదేవ్ కోరారు. అరకులోయ మండలం, చినలబుడు పంచాయతీ, తురాయిగుడ, కరాయిగుడ గ్రామాల నడుమ ఉన్న దేవస్థానం (ఓలేక్ మహిమ గుడి) ప్రాంగణంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి సురేంద్ర, గంగరాజు, బాలదేవ్ మాట్లాడుతూ గిరిజనాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న సిపిఎం బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీగా,ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పాచిపెంట. అప్పలనర్స, దీసరి.గంగరాజులను ఆదరించి గెలిపించి చట్టసభలకు పంపాలని ఓటర్లకు వారు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆదివాసీ ప్రజానీకం సిపిఎం అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించి చట్టసభలకు పంపించినట్టయితే గిరిజనాభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. అభివృద్ధితోపాటు గిరిజన హక్కులు, చట్టాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటారని వారు చెప్పారు. చట్టసభల్లో ప్రస్తుత గిరిజన ప్రజాప్రతినిధులు



గళం విప్పకపోవడం పట్ల అనేక గిరిజన చట్టాలు మరుగున పడిపోయాయని వారు గుర్తు చేశారు. ఆదివాసులకు ప్రయోజనకరంగా ఉన్న మరికొన్ని చట్టాలను ప్రభుత్వాలు, న్యాయస్థానాలు రద్దు చేసిన సంఘటనలు లేకపోలేదన్నారు. రాజ్యాంగం చట్టబద్ధంగా గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాల పరిరక్షణకు సిపిఎం అభ్యర్థులు చట్టసభలకు అడుగు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న సత్యాన్ని గుర్తించి ఓట్లు వేసి గెలిపించాలని కె.సురేంద్ర,డి.గంగరాజు,పి. బాలదేవ్ కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కె.మొద్దు, లొకోయి.సహదేవ్, గాసి, రత్నకుమారి, ముకుంద్, దేవస్థానం గిరిజన పెద్దలు పాల్గొన్నారు.

## పాలకొండ కాంగ్రెస్ పార్టీ

# అభ్యర్థిగా చంటిబాబు



**పాలకొండ, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** పాలకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సవర చంటిబాబును నియమిస్తూ ఏఐసీసీ నుండి ప్రకటన విడుదలైంది చంటిబాబు సీతంపేట మండలం కుసిమీ పంచాయతీ బంగారగూడ గ్రామానికి చెందిన చెందినవాడు .ఈయన నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికలకు మేము 'సిద్ధం' అంటున్న

# మండల వైసిపి నాయకులు



**పాచిపెంట, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలకు మేము సిద్ధం అంటున్న పాచిపెంట మండల వైఎస్సార్సీపీ నాయకులు. పాచిపెంట మండలం వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ నాయకులు డోల బాబ్జి, వైసిపి పార్టీ మండల అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, వైసిపి సీనియర్ నాయకులు పాచిపెంట వీరం నాయుడులు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని గిరిజన మరియు గిరిజనేతర గ్రామాలలో వైసిపి నాయకులు ఇంటింటికి వెళ్లి గడప గడపకు వెళ్లి ఐదు సంవత్సరములు లో వైసిపి పార్టీ నాయకుడు మరియు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు సాలూరు నియోజకవర్గం వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్న దొర ఇద్దరు రాష్ట్రంలో మరియు సాలూరు నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలు గూర్చి ప్రజలకు వివరించి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐదు సంవత్సరంలో ప్రజలు అందుకున్న సంక్షేమ పథకాలు గూర్చి క్షుణ్ణంగా వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరియు సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పీడికి రాజన్న దొరను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

# జయహో బీసీ సభలో పార్లమెంట్ అసెంబ్లీ అభ్యర్థులు

## కొరటాం గ్రామములో జయహో బీసీ గర్జన సభ



**తెర్లాం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొరటం గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగి నజయహో బీసీ గర్జన సభ తెలుగుదేశం పార్టీ విజయ వంతంగా నిర్వహిం చింది .ఈ సందర్భంగా విజయనగరం పార్లమెంటరీ ఉమ్మడి అభ్యర్థిగా పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న కలిసెట్టి అప్పలనాయుడు అలాగే ఉమ్మడి అభ్యర్థిగా బొబ్బిలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయనున్న ఆర్ వి ఎస్ రంగారావు బేబీ నాయన లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కలిసెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అరాచక పాలన చవిచూసారో మీ అందరికీ తెలుసు అన్నారు .మరి ఈనాడు రాక్షస పాలన నుంచి శ్రీరామ పాలనకు శ్రీకారం చుట్టాలంటే తెలుగుదేశం జాతీయ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పాటుకు మీరందరూ సహకరించి విజయనగరం జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అలాగే బొబ్బిలి పార్లమెంట్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేయనున్న బేబీ నాయనాలకు మీ అమూల్యమైన ఓటు ముద్ర సైకిల్ గుర్తుపై వేసి అఖండ విజయంతో మమ్మల్ని గెలిపించాలని ఆయన కోరారు .ఈ ప్రాంతంలో బీసీలకు ఎంత అన్యాయం జరిగిందో మీరు కల్లారా చూశారని చూస్తున్నారని ఆయన అన్నారు. అలాగే బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ నుంచి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బేబీ ఆయన మాట్లాడుతూ గతంలో నారా చంద్రబా బు నా యుడు పరిపాలన చూశారని మరి మొన్నటి వరకు పరిపాలించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చూశారని ఈ రెండింటిని బేరీజు వేసుకొని న్యాయమైన తీర్పు చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందని ఆయన ప్రజలను కోరారు .మరి రాక్షస పాలన నుంచి విముక్తి కలగాలంటే మరల మన ఆశాజ్యోతి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నుకునేం దుకు ప్రజలందరూ సన్నద్ధం కావాలని మంచి పరిపాలన కోసం ముందుకు రావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా తాను బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గము నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీ మూల్యమైన ఓటు ముద్రను సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నర్సుపల్లి వెంకట నాయుడు నర్సుపల్లి వెంకటేశ్వరరావు మర్రాపు శంకర్రావు మర్రపు యుగంధర్ అమర పు సురేష్ సర్పంచ్ తిరుపతి పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అంగ రంగ వైభవంగా పైడి తల్లి పండగ



**తెర్లాం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాగాం గ్రామంలో మంగళ వారం జరిగిన పైడి తల్లి పండగ అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారి ఘట మహోత్సవం తిరువీధుల్లో ఊరేగుతూ డప్పులు డ మరికా లు మందుగుండు సామగ్రి నడుమ అనుపు మహోత్సవం వీనుల విందుగా నిర్వహించారు. కోరినకోర్కెలు తీర్చే కొంగు బంగారం పైడి తల్లి నీ ఆబాల గోపాల సైతం ఆరాధించారు. భక్తులు సుధీర ప్రాంతాల నుంచి వచ్చి త మ ముడుపులు మ్రొక్కులు అమ్మవారికి చీర లు కోళ్ళు పొట్టేలు సాధించు కొని తమతమ భక్తి ప్రవృత్తులు చాటుకున్నారు. అంజలి రథాన్ని అధిరోహించి న పూజారులు భక్తులు సాధించే చీరలు అందుకొని వాటిని ఆ తల్లి పాదాల చెంతకు చేర్చి భక్తుల ముడుపులు ఆ తల్లికి చేరవేశారు. అమ్మవారి పండగ ను ఘనంగా నిర్వహించేందుకు స్థానిక ఎస్. ఐ. ఆర్. రమేష్ కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి సఫలకృతు లయ్యారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ మైన సంఘటనలు జరగకుండా విజయ వంతంగా నిర్వహించారు.

# ఓటే వజ్రాయుధం.. శత శాతం పోలింగే లక్ష్యం




**మెలియాపుట్టి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ఓటే వజ్రాయుధం.. శత శాతం పోలింగే లక్ష్యం అని ఈఆర్వో ఎం .అప్పారావు, తాసిల్దార్ జానకమ్మ అన్నారు. మంగళవారం మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ మానవహారం నిర్వహించారు. ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. ఓటు వినియోగించుకొని హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని సమర్థుడు అయిన నాయకుడును ఎన్నుకోవాలని కోరారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి .కె .నారాయణ రావు, ఏ ఎస్ ఓ మనోహర్, ఆర్ఐ వైకుంఠ రావు, వీఆర్వోలు కోటేశ్వరరావు, సామ్యూల్ ,అన్నాజీ రావు, బి ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవ వేడుకలు



**తెర్లాం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో మంగళవా రం జరిగిన అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి బాలల నిర్దేశించి మాట్లాడుతూ పుస్తకం పిల్లలతో పాటు అందరికీ స్నేహ భావాన్ని కలిగిస్తుందని మనసులో ఉన్న రుగ్మతలను పోగొడుతుందని ఆయ న అన్నారు. అందుకు పుస్తకం మనిషికి తోడుగా నీడగా స్నేహితునిగా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ మనిషికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తన అభిప్రాయాన్ని తెలియజేశారు ముఖ్యంగా బాలలకు పుస్తక పఠనం అవసరమని తద్వారా మానసిక ప్రశాంతత తో పాటు ఉజ్వల భవిష్యత్తును ఆపాదిస్తుందన్నారు అందుకు బాలలు విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దేందుకు పుస్తకాలు చదవాలని మనోవిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని ఆయన తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బాలలతోపాటు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ సొమ్ము దోచేసిన జగన్ రెడ్డి

## - ఫించన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13వేల కోట్లు
## - ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేసిన గొండు శంకర్



**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ఫించన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13వేల కోట్లు మార్చి 16 %--% 30 మధ్య 15 రోజుల్లోనే ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు జగన్ రెడ్డి దోచిపెట్టారని బీజేపీ, టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి గొండు శంకర్ తెలిపారు. నగరంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పెన్షన్ దారుల పింఛను సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దకే పంపిణీ చేయాలని కోరుతూ బీజేపీ, టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి గొండు శంకర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడు తూ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించ కపోవడానికి నిధులు కొరతే కారణమని, ఎన్నికల కమీషన్, తెలుగుదేశం కాదని వివరించారు. ఏప్రిల్ 1 నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని? ఖజానాలో నిధులు లేకనే కదా అని ప్రశ్నించారు. 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యమని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి స్వార్థ రాజకీయం వల్లే ఫించన్ దారులు, వాలంటీర్లు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పింఛన్ల సొమ్ములు ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా నిధులు లేవని అన్నారు. అందుకే తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్రెడ్డి ఎన్నికల కమిషన్ పైనా, నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన, టీడీపీపైన దుష్ప్రచారం చేయిస్తు న్నారని దుయ్యబట్టారు. వాలంటీర్లు ప్రజా సేవా కార్యక్రమాలకు కాకుండా జగన్ రెడ్డి వారిని వై సీ పీ కార్యక్రమాలకు వాడుకుంటూ దుర్వినియోగం చేశాడన్నారు. వాలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా

చేసి వందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్ రెడ్డి కారకుడయ్యాడని విమర్శించారు. వాలంటీర్లను ప్రజా సేవకులుగా కాక జగన్ రెడ్డి తన పార్టీ కార్యకర్తల్లా దుర్వినియోగం పరిచినందునే ఎన్నికల కమీషన్ వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టిందని వివరించారు. పింఛన్ దారుల పట్ల వైసీపీకి ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ఖజానాలో ఉన్న డబ్బు కాంట్రాక్టర్లకు దోచిపెట్టేవాడు కాదని, పింఛన్లకు నిధుల కొరత పెట్టేవాడు కాదని పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి కారణం నిధులు కొరతే గాని ఎన్నికల కమీషన్ కాదని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసెన ఇంఛార్జి కోరాడ సర్వేశ్వర రావు, మాజీ కౌన్సిలర్ పొంద్రాంకి శంకర్ , జిల్లా తెలుగు దేశం పార్టీ కోశాధికారి మరియు వార్డ్ ఇంఛార్జి ఇప్పిలి తిరుముల మాజీ డైరెక్టర్ బోల్ల నాగేంద్ర యాదవ్, ఉత్తరాంధ్ర కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుర్రి మధు, నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్ ,దేవల్ల విస్సు, రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి కంచు దశరథ, తెలుగు యువత నగర కార్యదర్శి తాలురు నవీన్ కుమార్, జనసెన యువ నాయకులు శంకర్ , పాత్రునివలస మాజీ సర్పంచ్ పంచిరెడ్డి అప్పలనాయుడు, ఎండి రఫీ , పొన్నాడ రవి, అందవరపు శ్రీను, ఎంపిటిసి చల్ల వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా విశాఖను తీర్చిదిద్దుతాం

## రెవెన్యూ శాఖా మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర మేలుకోరి పనిచేశాంఅ రోజు వైఎస్సార్ ఇవాళ జగన్ ఈ ప్రాంతంపై ప్రేమ చాటుకున్నారు. రాజధాని పేరిట రియల్ మాఫియా నడిచింది ఉదయం ఏపీకి వచ్చి,రాత్రికి హైద్రాబాద్ కు వెళ్లిపోయే నాయకుడు చంద్రబాబు. ప్రాంతానికి ఏం చేశారో ఈ రాష్ట్రానికి ఏం చేశారో చంద్రబాబు చెప్పాలి.. టీడీపి నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఎక్జిక్యూటివ్ రాజధాని విశాఖే అని చంద్రబాబుది రియల్ ఎస్టేట్ డ్రామా అని ధర్మాన ప్రసాదరావు అన్నారు. రెవెన్యూ శాఖా మంత్రివర్యులు దండి వీధిలో ప్రచారం నిర్వహించారు. 75 ఏళ్లలో అనేక మంది పారదర్శకం అయిన రీతిలో సంక్షేమ పథకాలను అమలు చేయాలి అని అనుకున్నారు. చేయలేక పోయారు. కానీ మనందరి ప్రభుత్వం చేసింది. అని మంత్రి ధర్మాన అన్నారు.దండి వీధిలో రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.."మేం ఈ ఐదేళ్లూ అధికారంలో ఉన్నాం..చంద్రబాబు 14 ఏళ్లు సీఎం గా చేశారు. సంబంధిత సమయంలో వారు ఏం చేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలి..మారుతున్న పరిసథితులకు అనుగుణంగా సంస్కరణలు రూపకల్పన చేసి,అమలు చేశాం. అందులో భాగంగా పరిపాలన వికేంద్రీకరణ చేశాం. 75 ఏళ్లలో అనేక మంది అనుకున్నారు కానీ చేయలేక పోయారు. ఈ ప్రభుత్వం చేసింది. పరిపాలన వికేంద్రీకరణకు కావల్సిన 2.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. ఉద్యోగాల కల్పనకు సంబంధించి ఒక్క ఆరోపణ కూడా రాలేదు. వారికి అవసరమైన కార్యాలయాలు నిర్మించాం. వీటి మీద ఒక్క ఆరోపణ అయినా ఎవ్వరైనా..చేయగలరా ? ఉన్న చోటనే పరిపాలన అందుకుంటున్నారు. కొందరు నేతలు మాయ మాటలు చెబుతారు. ప్రజలు గమనించాలి ఎవరు మాయ ? ఎవరు నిజమో..? అన్నది..దేశంలో అందరూ ఏపీలో అమలు అవుతున్న విద్యావిధానం అందుకోవాలి అని చూస్తున్నారు. అలానే పాఠశాలలను ఆధునికీక రించి,నాడు నేడులో భాగంగా తీర్చిదిద్దాం. సంపన్నమైన రాష్ట్రం కూడా.. కానీ విద్య లో కాదు. 75 ఏళ్లలో అనేక మంది పరిపాలిం చారు.



కానీ విద్య విషయమై అనుకున్నవి సాధించలేకపోయారు. 20 శాతం మందికి విద్యకు దూరంగా ఉండిపోయారు. మన రాష్ట్రంలో.. 2019 వరకూ ఉన్న విద్యావ్యవస్థ గాడిలో లేదు అని అనేక సంస్కరణలు తీసుకు వచ్చి విజయం సాధించాం. స్కూల్స్ నిర్మించాం...మంచి ఫర్నిచర్ ఉంచాం.. ప్రపంచంతో పోటీ పడాలి అని పాఠ్యాంశాలలో మార్పులు తీసుకు వచ్చాం. సీబీఎస్‌ఈ, ఐబీ సిలబస్ లను ప్రవేశపెట్టాం. ఒకప్పుడు ఇవన్నీ పెద్ద,పెద్ద స్కూల్స్ లో చూసేవాళ్ళం..కానీ ఇప్పుడు మన ప్రభుత్వం బడుల్లో కూడా వీటిని తీసుకువచ్చాం. అలానే పిల్లలకు బడులకు పంపే తల్లులకు ఆర్థిక భారం లేకుండా అమ్మ ఒడిని అమలు చేసి ఏడాదికి పదిహేను వేల రూపాయలు అందిస్తున్నాం.

పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు అనేక విధాలుగా వారికి ఆర్థికంగా తోడున్నాం. సమాజంలో ఉండే అంతరాలు,హెచ్చుతగ్గులూ తగ్గించేది విద్య ఒక్కటే అని భావించాం. ఇదే మా నినాదం. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు అంధవరపు సూరిబాబు, డిపి దేవ్, పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులు సాధు వైకుంఠ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మెంటడ పద్మావతి, కర్రి రంగాదేవ్, బొడ్డేపల్లి పద్మజ, నక్క రామరాజు, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, పొన్నాడ రిషి, చౌదరి సతీష్, ఎం. ఎ బెగ్, రఫీ, ఎండ రమేష్, వానపల్లి రమేష్, సిజ్జు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా కారులకు అండగా నిలుస్తున్న ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి

: కె. కె.రాజు

**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** క్రీడా కారులకు అండగా నిలుస్తున్న ఏకైక నాయకుడు శ్రీ వైస్ జగన్ మోహన్ రెడ్డి నని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు.ఈ మేరకు వైసిపి సీనియర్ నాయకులు జి.వి.రవిరాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో క్రీడాకారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో క్రీడాకారులకు ఏ విధమైన సహాయ సహకారాలు కల్పించలేదు కానీ వైస్ జగన్ మోహన్ రెడ్డి "ఆడుదాం ఆంధ్రా" పేరుతో మట్టిలో మాణిక్యం లును వెలికి తీసి పేద ప్రజలు కూడా క్రీడలు లో ఉన్నత శిఖరాలు ను అధిరోహించాలని ఆలోచన చేసిన ఏకైక నాయకుడు వైస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. నేను ఓడిపోయిన ఏరోజు కూడా అధైర్య పడలేదు అన్ని వ్యాపారాలు కూడా పక్కనపెట్టి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో ప్రజా సేవ చేస్తున్నానని అలాగే మా కార్పొరేటర్స్ అందరు కూడా 15 మంది కూడా ప్రజలకు అందుబాటులో ఉండి 435 కోట్లతో ఈ నియోజక వర్గంలో ఏడు హాస్పిటల్స్ ,50 కమ్యూనిటీ భవనలు నిర్మాణం చేశామని అన్నారు. కాబట్టి మీరందరూ కూడా ఆలోచన చేయండి ఎవరు నీతి నిజాయితీతో మీకు



అందుబాటులో ఉన్నారని ఈరోజు మీకు మాటిస్తాన్ననని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ,డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ళ శివ గణేష్, కార్పొరేటర్లు సాడి పద్మ రెడ్డి,మరియు బులుసు జగదీష్, గుజ్జు వెంకటరెడ్డి, పైడి శ్రీను, కె మురళీ కృష్ణారెడ్డి,వసంతల అప్పారావు, ఏం.లక్ష్మి, భద్రి,రామకృష్ణ రెడ్డి, అశోక్ రెడ్డి, మరియు బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు అరకులోయ ఆర్.ఐ.ట.ఐలో జాబ్ మేళా

**అరకులోయ, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఆర్ ఐ టి ఐ) లో ఈనెల 4వ తేదీ గురువారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన ఎల్ అండ్ టి లిమిటెడ్ యాజమాన్యం జాబ్ మేళాను నిర్వహిస్తుందన్నారు. ఎలక్ట్రిషియన్, పిట్టర్,మెన్ సివిల్, వెల్డర్, డ్రాప్స్ ట్రేడ్లలో ఉత్తీర్ణులైన అభ్యర్థులతో పాటు ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ చదువుకున్న అభ్యర్థులకు మాత్రమే జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఆయన వివరించారు. వివిధ ట్రేడ్లలో 500 పోస్టులు, ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ విద్యనభ్యసించిన అభ్యర్థుల కోసం 100 పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయని, ఈ ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు గాను క్యాంపస్ ఇంటర్వ్యూ పేరిట జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు అర్హులైన అభ్యర్థులు అన్ని విద్యార్హత ధ్రువపత్రాలు, పాస్ ఫోటోలు, ఆధార్ కార్డులతోపాటు ఇతర ధ్రువీకరణ పత్రాలతో జాబ్ మేళాకు హాజరు కావచ్చని ఆయన చెప్పారు. వివరాల కోసం తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని స్థానిక ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు.

# పార్వతీపురం జగనన్న అడ్డా..

## - గత మెజారిటీ కంటే రెట్టింపుతో గెలుపు ఖాయం
## - అవ్వ తాతల ఉసురు పోసుకుంటున్న విపక్షాలు
## - వైయస్సార్సీపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి

**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని గత ఎన్నికల కంటే అత్యధిక స్థానాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అన్న సంకేతాలు బలంగా వీస్తున్నాయని వైఎస్ఆర్సిపి జయకేతనానికి ఉత్తరాంధ్ర నాంది పలకాలని అందునా పార్వతీపురం నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో అలజంగి జోగారావును ఎంపీ అభ్యర్థిగా శెట్టి తనుజరానిని గెలిపించుకొని ముఖ్యమంత్రి కి బహుమతిగా అందించాలని ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల అర్షద్వనాలు మేల తాళాల నడుమ మంగళవారం సాయంత్రం మండలంలోని వెంకంపేట పంచాయతీ పరిధిలో నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన భారీ బహిరంగ సభ జరిగింది. సభలో ముఖ్యఅతిథిగా హాజరైన వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రము అమలు చేయని విధంగా సంక్షేమ పథకాల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2.75 లక్షల కోట్ల రూపాయలను గత ఐదేళ్లలో వెచ్చించడం జరిగిందని ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పదాన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లి కరోనా కష్టకాలంలో సైతం రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉండి వాళ్ళ అవసరాలను తీర్చుతూ ఆర్థిక లోటును సైతం లెక్కచేయకుండా



ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమాన్ని అమలు చేసిన ఘనత సీఎం దక్కించుకున్నారని అన్నారు. మరో మారు రాష్ట్రంలో అధికారంలోకి రావడంతోనే మరిన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు జగన్మోహన్ రెడ్డి చేపడుతారని కార్యకర్తలు నిబ్బరంగా ఉండి గెలుపు సంకల్పంతో రానున్న ఎన్నికలకు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పించన్ల పంపిణీ పై తెలుగుదేశం నాయకుల దుశ్చర్యలను గ్రామ గ్రామంలో ఇంటింటా తీసుకువెళ్లి కూటమి అభ్యర్థులకు బుద్ధి చెప్పే విధంగా కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులు పరీక్షిత్ రాజు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలు అభివృద్ధి ద్వారా ప్రజల్లో బలంగా నాటుకుపోయిందని ఎన్నికల విపక్షాలు చేసిన కుట్రలు, కార్యక్రమంలో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్, నియోజకవర్గ పరిశీలకులు తూముల భాస్కరరావు, అరుకు పార్లమెంటు పార్టీ అభ్యర్థిని శెట్టి తనుజారని, మాజీ జడ్పీ చైర్మన్ వకాడనాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమని నియోజకవర్గ నల్లమూలల నుండి ఎంపీటీసీలు సర్పంచులు ఎంపీపీలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీ భవిష్యత్తు నాది..



**చీపురుపల్లి, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ టికెట్ విజయనగరం జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జునకు కేటాయించక పోవడం తో తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన, నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల పార్టీ నాయకులు మంగళవారం మధ్యాహ్నం విజయవాడలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిశారు. చీపురుపల్లి అసెంబ్లీ స్థానం కళా వెంకట్రావుకు కేటాయించడంతో నాగార్జున తీవ్ర భావోద్వేగానికి గురవడంతో విజయవాడకు రావాలని నాగార్జునకు లోకేష్ పిలుపు రావడంతో నాలుగు మండలాల నాయకులతో కలిసి ఆయన విజయవాడ బయలుదేరి వెళ్లారు. 2019లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయాక, చీపురుపల్లిలో ఓటమిపాలయ్యాక ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల సమస్యలపై జిల్లాలో మొట్టమొదట రోడ్డెక్కింది నాగార్జునేని... ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారని నాలుగు మండ లాలు నాయకులు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పార్లమెంట్ అధ్యక్షులు పదవి రాజీనామా వెనక్కి తీసుకోని, జిల్లాలో ఎన్నికలు ప్రచారంలో పాల్గొనాలి అన్నారు. నియోజకవర్గంలో 5సంవత్సరాలనుండి అతి చిన్న వయస్సులో పార్టీ కోసం బాగా పని చేశావు అన్నారు. నాగార్జున రాజకీయ భవిష్యత్తు చూసుకొనే బాధ్యత నాది అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు నాయకులు రౌతు కామునాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు, తాడ్దే సన్యాసి నాయుడు,సారేపాక సురేష్ బాబు, చనమాల మహేశ్వర రావు,ముల్లు రమణ,పిళ్ళా అప్పలనాయుడు, మహంతి రమణ మూర్తి, మహంతి అప్పలనాయుడు, సర్పంచులు, ఎంపీటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకులను కలుస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల

**పరవాడ, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు టిడిపి నాయకుల మద్దతు కోరడానికి మంగళవారం పరవాడ మండలంలో పర్యటించారు. తెలుగుదేశం, బిజెపి ,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పంచకర్ల రమేష్ బాబు పెందుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనుండడంతో ఇప్పటికే జనసేన క్యాడర్ పూర్తిస్థాయిలో పంచకర్ల ఆధ్వర్యంలో ఉండగా సీనియర్ తెలుగుదేశం నాయకులు సహాయ సహకారాలు కూడా కావాలంటూ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ముందుగా తానాం గ్రామానికి చేరుకుని మాజీ ఎంపీపీ జడ్పిటిసి సీనియర్ టిడిపి నాయకులు పైల జగన్నాథరావు ఇంటికి చేరుకుని ఈ ఎన్నికల్లో తనకు మద్దతు తెలియజేయవలసిందిగా కోరారు. తానం కు చెందిన అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజి వైస్ చైర్మన్ కన్నురు వెంకటరమణ ,సర్పంచ్ కన్నూరు దేవి ,మాజీ సర్పంచ్ పైలా రామారావు తదితరులు పంచకర్లకు పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేస్తామని అంటూ ఆయనకు హామీ ఇచ్చారు. జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల సీనియర్ టిడిపి నాయకులు నీ ల బాబు ,అప్పలనాయుడు తో పాటు ముఖ్య మండల స్థాయి పార్టీ నాయకులను కూడా కలుసుకొని వారి మద్దతు కూడా తనకు తెలపాలని కోరారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే బండారు మాత్రం



పంచకర్లతో సమావేశం అవడానికి వెనకడుగు వేస్తున్నారు. పంచకర్ల బండారు ఇంటికి వెళ్లిన తనకు ఆరోగ్యం బాగోలేదని తర్వాత మాట్లాడదామని అంటూ వెనుకకు పంపారని జనసేన శ్రేణులు అంటున్నాయి. కూటమి పొత్తు కారణంగా జనసేన పార్టీ అభ్యర్థికి తెలుగుదేశం బిజెపి నాయకులు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని జనసేన పార్టీ నాయకులు కోరుతున్నారు. దీనిపై కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు ,బిజెపి నాయకులు ఏ విధంగా వ్యవహరిస్తారనేది వేచి చూడాల్సిన విషయం.

## ఘనంగా పైడిమాంబ
# అమ్మవారి మారువారం పండగ



**పరవాడ, ఏప్రిల్ 2, మేజర్‌న్యూస్:** గ్రామం ఆరాధ్య దేవత పైడిమాంబ అమ్మవారి మారువారం పండగ సందర్భంగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకొని ,ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభింబిచారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఆర్ఇ సి ఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వై.సి.పి నాయకులు వర్రీ హరి, చీపురుపల్లి సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.